




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 05 శనివారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 201

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur








## కంచ గచ్చిబౌలి భూములపై సంప్రదింపులకు
# మంత్రుల కమిటీ


- కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ కీలక నిర్ణయం
- మంత్రుల కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులు
- హెచ్‌సియు విద్యార్థులు,ప్రజాసంఘాలతో సంప్రదింపులు
- సుప్రీం కోర్టు ఆదేశాలను పాటిస్తామన్న డిప్యూటీ సీఎం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ప్రజా సంఘాలతో ఈ కమిటీ సంప్రదింపులు జరపనుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి కంచ గచ్చిబౌలి భూము ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. న్యాయ స్థానాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్న భట్టి విక్రమార్క.. న్యాయం తప్ప కుండా గెలుస్తుందన్నారు. సుప్రీంకోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామని తెలిపారు. విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించవద్దని సైబరాబాద్ కమిషనర్, ఇంటెలిజెన్స్ అదనపు డీజీని ఆదేశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి

## కుప్పకూలిన
# స్టాక్ మార్కెట్



- రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ప్రపంచ మార్కెట్లను ట్రేడ్ వార్ భయాలు ముంచెత్తడంతో భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు
- ఏకంగా 2721 షేర్లు నష్టాల బాట..లాభపడ్డ 1081 షేర్లు


2

ముంబై-నవభూమిబ్యూరో
ప్రపంచ మార్కెట్లను ట్రేడ్ వార్ భయాలు ముంచెత్తడంతో, భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర సుంకాల భయాల నేపథ్యంలో రిస్క్-ఆఫ్ సెంటిమెంట్ నెలకొనడంతో, సెన్సెక్స్ , నిఫ్టీ 50 సూచికలు నష్టాలను మిగిల్చాయి.. సెన్సెక్స్ 930.67 పాయింట్లు ( 1.22 శాతం ) పతనమై 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు ( 1.49 శాతం ) నష్టపోయి 22,904.45 వద్ద స్థిరపడింది. మార్కెట్లో కేవలం 1081 షేర్లు మాత్రమే లాభపడగా, ఏకంగా 2721 షేర్లు నష్టాల బాట పట్టాయి. 131 షేర్లలో మాత్రం ఎటువంటి మార్పు లేదు. మదుపర్లు తమ ఈక్విటీ హోల్డింగ్‌లను విక్రయించడంతో, ఒక్కసారిగా

# మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం

- హైదరాబాద్‌లో 17 వేల కోళ్లు పూడ్చివేత
- బాటసింగారంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ
- ఇప్పటికే వేలాది కోళ్లు మృతి..మిగతా కోళ్ల పూడ్చివేత
- అప్రమత్తమైన వైద్యశాఖ అధికారులు
- అబ్దుల్లాపూర్ మెట్‌లో ఇంటింటా సర్వే..
- బర్డ్‌ఫ్లూ లక్షణాలతో ఉంటే వారి వివరాలు నమోదు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణలో మరోసారి బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని బాటసింగారంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకినట్లుగా అధికారులు నిర్ధారించారు. ఆ పౌల్ట్రీ సామర్థ్యం 36 వేల కోళ్లు కాగా, ఇప్పటికే వేలాది కోళ్లు మృతి చెందాయి. తాజాగా మరో 17 వేల కోళ్లను పూడ్చేసినట్లు రంగారెడ్డి జిల్లా పశువైద్య, పశు సంవర్థక శాఖ అధికారి డా.బాబు బేరి తెలిపారు. కోళ్ల ఫామ్ వద్ద సిబ్బందితో కలిసి మరికొన్ని కోళ్లను చంపి మట్టిలో పూడ్చేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మరోవైపు అబ్దుల్లాపూర్ మెట్‌లో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి, ఎవరైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలతో ఉంటే వారి వివరాలను సేకరిస్తున్నారు. జిల్లా వైద్యశాఖ సర్వేలెన్స్ అధికారి డా.అంబిక, అబ్దుల్లాపూర్‌మెట్ పీహెచ్‌సీ మెడికల్‌ఆఫీసర్‌డా.ప్రసన్న లక్ష్మి, వైద్య బృందంతో గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నారు.

## కార్యకర్తను బతికించిన
# ఎమ్మెల్యే వెంకట్రావు

- గుండెపోటుతో పడిపోయిన కార్యకర్తను
- సీపీఆర్ చేసి బతికించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే
- తెల్లం వెంకట్రావు వృత్తిరిత్యా వైద్యుడే
- ఆ తర్వాత రాజకీయాల్లోకి..

2



భద్రాచలం-నవభూమిబ్యూరో
తెలంగాణలోని భద్రాచలంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలోనే ఓ కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనం

## గ్రూప్-1 నియామకాలకు తొలగిన అడ్డంకి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ -1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివే




# ఆ భూములు వెనక్కి

- రామానాయుడు స్టూడియోస్‌కు ఏపీ సర్కార్ భారీషాక్...!
- స్టూడియో నిర్మాణానికి గత సర్కార్ ప్రభుత్వ భూమి కేటాయింపు
- ఇందులో 15.17 ఎకరాలను నివాస స్థలాల కోసం మార్పు చేయాలని కోరుతూ యాజమాన్యం దరఖాస్తు
- అప్పట్లో వ్యతిరేకించి సుప్రీంకు టీడీపీ,జనసేన నేతలు
- ఇప్పుడు కూటమి సర్కార్ ఈ భూముల కేటాయింపు రద్దు

2



అమరావతి-నవభూమిబ్యూరో
టాలీవుడ్‌లో ప్రముఖ రామానాయుడు స్టూడియోస్‌కు ఏపీ సర్కార్ భారీ షాకిచ్చింది. వైజాగ్ వేదికగా సినీ పరిశ్రమ అభివృద్ధి పేరుతో గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రామానాయుడు స్టూడియోస్‌కు కేటాయించిన భూముల్లో వివాదాస్పద భూముల్ని రద్దు చేసేసింది. దీంతో పాటు యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీంతో రామానాయుడు స్టూడియోస్ తదుపరి నిర్ణయం ఏంటన్నది ఆసక్తి రేపుతోంది. విశాఖలో గతంలో రామానాయుడు స్టూడియోస్‌కు ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించింది. దీన్ని సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించారు. అయితే ఇందులో 15.17 ఎకరాలను నివాస స్థలాల కోసం మార్పు చేయాలని కోరుతూ రామానాయుడు

# వైసీపీకి బిగ్ షాక్!



- వైసీపీని వీడబోతున్న జగన్ ఆత్మీయుడి సోదరుడు?
- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జగన్‌కు సన్నిహితుడు
- జక్కంపూడి కుటుంబానికి వైఎస్‌తో ఆత్మీయ సంబంధాలు
- జక్కంపూడి రాజా సోదరుడు జక్కంపూడి గణేష్ పార్టీపై అసంతృప్తి
- గణేష్ పార్టీ వీడితే వైసీపీకి కష్టాలు తప్పవంటున్న నేతలు


2

అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీలో గత ఎన్నికల్లో అధికారం కోల్పోయాక విపక్ష వైసీపీకి ఏదీ కలిసి రావడం లేదు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు పార్టీని వీడి అధికార కూటమిలోకి వెళ్లిపోతుండగా.. ఇప్పుడు అదే బాటలో పార్టీలో ఎప్పటి నుంచో పనిచేస్తున్న నేతలు సైతం చేరిపోతున్నారు. ఇదే క్రమంలో వైఎస్ జగన్‌కు, వైఎస్ కుటుంబానికి ఆత్మీయంగా మెలిగే ఓ కుటుంబానికి చెందిన నేత ఇప్పుడు పార్టీని వీడబోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు అధినేత వైఎస్ జగన్ కు సన్నిహితుడిగా పేరుంది. గతంలో జక్కంపూడి కుటుంబానికి సైతం వైఎస్ కుటుంబంతో ఆత్మీయ సంబంధాలు ఉండేవి. అయితే జక్కంపూడి రాజా సోదరుడు జక్కంపూడి గణేష్ పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

# నామినేటెడ్ పోస్టుల పందేరం

- 38 ఏఎంసీ ఛైర్మన్ల ప్రకటన..!
- త్వరలోనే మిగితా మార్కెట్ కమిటీల ఛైర్మన్ల నియామకం
- కూటమిలో అసంతృప్తిలేకుండా పోస్టుల భర్తీ

2



అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీలో కూటమి ప్రభుత్వం ఇవాళ మరో విడత నామినేటెడ్ పోస్టుల్ని ప్రకటించింది. ఇందులో 38 వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ల పదవులు ఉన్నాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. వీటిలో టీడీపీ 31 ఏఎంసీ ఛైర్మన్ పోస్టుల్ని తమ నాయకులకు కేటాయించుకుంది. మరో 6 పోస్టుల్ని జనసేనకు, మరో పోస్టు బీజేపీకి ఇచ్చింది. తద్వారా కూటమి పార్టీల్లో అసంతృప్తి లేకుండా చూసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. టీడీపీ నుంచి తుని ఏఎంసీ ఛైర్మన్‌గా అంకంరెడ్డి రమేశ్, రాప్తాడులో సుధాకర్ చౌదరి, ప్రత్తిపాడులో బడ్డి మణి, గుడివాడలో ఛాత్రగడ్డ రవి కుమార్, పుత్తూరులో డీఎస్ గణేష్, దర్శిలో దారం నాగవేణి, పాయకరావుపేటలో దేవర సత్యనారాయణ, గన్నవరంలో గరికపాటి శివశంకర్, వేమూరులో గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, పర్చూరులో గుంజి వెంకట్రావు, ఈపూరులో జరపల రాములు బాయి, విజయనగరంలో కర్రోతు వెంకట నర్సింగరావు, పాలకొల్లులో కోడి విజయ భాస్కర్, చీరాలలో కౌతారపు జనార్ధన్ రావు, మద్దిపాడులో మన్నం రాజేశ్వరి, రేపల్లెలో మత్తి అనురాధకు అవకాశం ఇచ్చారు. అలాగే వినుకొండలో మీసాల మురళీకృష్ణ, రొంపిచర్లలో మొండితోక రాణి, పెద్దాపురంలో నూనే మంగలక్ష్మి, కూచినపూడిలో ఓగిబోయిన వెంకటేశ్వరరావు, గజపతినగరంలో పీవీవీ గోపాల రాజు, నరసన్నపేటలో పగోటి ఉమా మహేశ్వరి, కంభంలో పూనూరు భూపాల్ రెడ్డి, తిరువూరులో రేగళ్ల లక్ష్మి అనిత,

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని
# వారికి ఉపాధి కల్పన

- ఉద్యోగాలు వస్తాయనే యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 53 వేల మందికి నియామక పత్రాలు అందించాం
- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి:డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు.
ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి

## వామనరావు దంపతుల హత్య కేసులో
# సుప్రీం కీలక ఆదేశాలు



- న్యాయవాద దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని మృతుడు వామనరావు తండ్రి సుప్రీంకోర్టులో పిటిషన్
- సీబీఐకి అప్పగింతపై అభిప్రాయం తెలియజేయాలని తెలంగాణ సర్కార్‌కు సుప్రీం నోటీసులు

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
తెలంగాణలో సంచలనం సృష్టించిన హైకోర్టు న్యాయవాదుల దారుణ హత్య ఘటనపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ విచారణ జరపాలన్న పిటిషన్‌పై వాదనలు జరిగాయి. ఈ కేసుకు సంబంధించిన వీడియోలు సహా అన్ని పత్రాలు తమ ముందుంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రికార్డులను పరిశీలించి సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని

## బీజేపీ అధ్యక్ష పదవికి
# అన్నామలై గుడ్‌బై

**ఎన్డీఏ కూటమిలో చేరేందుకు అన్నాడీఎంకే పెట్టిన కండీషన్ కారణంగానే అన్నామలై రాజీనామా** 2

చెన్నై-నవభూమిబ్యూరో
తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి అన్నామలై రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను శుక్రవారం



## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను సవాల్ చేస్తూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ఆమోదం పొందిన విషయం విదితమే.
ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ బిల్లు (సవరణ) బిల్లులోని నిబంధనలు ముస్లిం సమాజం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన






విికారాబాద్-నవభూమి:ఓ బట్టల షాపు యజమాన్యం చేసిన ఓ మార్కెటింగ్ స్టంట్ బాంబులా బెడిసికొట్టింది. మహిళల దెబ్బకు వారికి దేవుడు కనిపించాడు. ఇంతకీ ఏం జరిగిందంటే..

## బంపర్ ఆఫర్.. రూ.9కే చీర.. షాపు వాళ్ల దిమ్మతిరిగిపోయింది..

వికారాబాద్‌లో కొత్తగా ఓ బట్టల షాపు ప్రారంభమైంది. షాపును ప్రమోట్ చేసుకోవటానికి.. మార్కెటింగ్ స్టంట్‌లో భాగంగా ఓ పెద్ద ఆఫర్ పెట్టారు. కేవలం 9 రూపాయలకే చీర అని ప్రకటించారు. 9 రూపాయలకే చీర అని తెలియగానే మహిళలు పెద్ద సంఖ్యలో ఆ షాపు దగ్గరకు వచ్చారు. కొన్ని వందల మంది చీరల కోసం ఎగబడ్డారు. బ్యారికేడ్లు తోసుకుని మరి షాపులోకి వెళ్లడానికి ప్రయత్నించారు. అక్కడికి వచ్చిన వందల మంది మహిళల్ని అదుపు చేయటం షాపు వాళ్లకు సాధ్యం కాలేదు. దీంతో పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చినా వారిని అదుపు చేయలేకపోయారు. బ్యారికేడ్ల అవతల ఉన్న మహిళలు ఒకర్ని ఒకరు తోసుకుంటూ..కొట్టుకుంటూ నానా గలబ చేశారు. వచ్చిన వందలాది మందికి చీరలు అందజేయటం బట్టల షాపు వాళ్లకు వీలు కాలేదు. దీంతో మహిళలు వారిపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ కోపంలో షాపు వాళ్లతో పాటు పోలీసులతో కూడా వాగ్వివాదానికి దిగారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీడియోపై మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది మహిళల్ని తిడుతుంటే.. మరికొంతమంది ఆఫర్ పెట్టి మహిళల్ని ఇబ్బంది పెట్టిన షాపు యజమాన్యంపై ఫైర అవుతున్నారు.



## గురుకులాల్లో ప్రవేశానికి 38,278 మంది అర్హత



హైదరాబాద్ -నవభూమి:రాష్ట్ర గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహించిన పరీక్షా ఫలితాలను టీజీసెట్- 2025 చీఫ్ కన్వీనర్ డా విఎస్ అలుగు వర్షిణి గురువారం విడుదల చేశారు.గురుకుల సెట్ -2025 ఫలితాల వెల్లడిహైదరాబాద్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహించిన పరీక్షా ఫలితాలను టీజీసెట్- 2025 చీఫ్ కన్వీనర్ డా విఎస్ అలుగు వర్షిణి గురువారం విడుదల చేశారు. గత ఫిబ్రవరి 23న జరిగిన ప్రవేశ పరీక్షకు మొత్తం 84,672 మంది విద్యార్థులు హాజరు కాగా 36,334 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరీల విద్యార్థులు అర్హత సాధించారు. రాష్ట్ర గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి 51,408 సీట్లు ఉన్నాయి. ఇప్పటికే 1,944 ప్రత్యేక కేటగిరీ సీట్ల ఫలితాలు ప్రకటించినట్లు వర్షిణి తెలిపారు. మిగతా 13,130 సీట్ల ఫలితాలు దశలవారీగా ప్రకటిస్తామన్నారు.

## ఇతర వర్గాలను కించపరిచే పాటలు, ప్రసంగాలు వద్దు



హైదరాబాద్-నవభూమి: నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్(%జూ జ౦ ాాఖుఅ౦%) సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు.యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ధి అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై బిగ్ అప్డేట్.. శ్రీరామనవమి కానుకగా.. మంత్రి కీలక ప్రకటన

హైదరాబాద్-నవభూమి:తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న శ్రీరామనవమి తరువాత రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలోని ముఖ్యమైన "ఇందిరమ్మ ఇళ్లు" పథకం అమలుపై స్పష్టత ఇచ్చారు. శ్రీరామనవమి తరువాత లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని తెలియజేశారు.
తెలంగాణలోని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించింది. లబ్దిదారులకు సంబంధించి జాబితాలు కూడా ప్రకటించింది. ఈ మేరకు.. ఫిబ్రవరి 21, 2025న నారాయణపేట జిల్లా అప్పక్కపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడత కింద 72,045 గృహాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శ్రీరామనవమి కానుక అందజేయనున్నట్టు తెలిపారు. శ్రీరామనవమి తరువాత నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు నిజమైన బహుమతి అని చెప్పారు. గత పాలకులు పేదల కోసం ఎటువంటి గృహ నిర్మాణం చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. దిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు సొంత గృహాలు అందించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకత కోసం ఆధునిక టెక్నాలజీని వినియోగించి, నిజమైన పేదలకు గృహ సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల గృహాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనట్లు వెల్లడించారు. మొత్తం 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ.20,609 కోట్లు రైతుల రుణమాఫీ కింద విడుదల చేసినట్లు తెలిపారు.

## అఘోరీ లవ్ స్టోరీలో ఊహించని మలుపు..



హైదరాబాద్-నవభూమి:అఘోరీ - శ్రీవర్షిణి లవ్ స్టోరీ.. ఈ అంశం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ కథలో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. శ్రీవర్షిణి, అఘోరీతో కలిసి జీవించాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం శ్రీవర్షిణి కుటుంబ సభ్యులకు నచ్చలేదు. దీంతో, శ్రీవర్షిణి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల సహాయంతో శ్రీవర్షిణిని ఆమె తల్లిదండ్రులు గుజరాత్ లో పట్టుకున్నారు. శ్రీవర్షిణిని తమ నుంచి బలవంతంగా ఎడదీస్తున్నారని అఘోరీ ఆరోపించారు. వర్మకు షాక్ శ్రీవర్షిణికి ఏమైనా జరిగినా ఇకపై తనకు సంబంధం లేదని అఘోరీ స్పష్టం చేశాడు. శ్రీవర్షిణి, తమను బలవంతంగా విడదీస్తున్నారని చెబుతోంది. అఘోరీ తో తనది తల్లి కూతురు సంబంధమని శ్రీవర్షిణి తెలిపింది. శ్రీవర్షిణి తల్లిదండ్రులు తమ కూతురి భవిష్యత్తు కోసమే ఇలా చేస్తున్నామని చెబుతున్నారు. అఘోరీ వశీకరణకు గురిచేసాడని ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ప్రేమకథలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే. కొన్ని నివేదికల ప్రకారం, శ్రీవర్షిణి తల్లిదండ్రులు తమ కూతురిని అఘోరీ వశీకరణకు గురిచేసాడని ఆరోపిస్తున్నారు. అఘోరీ, శ్రీవర్షిణి తో తనకున్న సంబంధం గురించి సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేశాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ప్రేమకథలో అనేక అనుమానాలు, ప్రశ్నలు ఉన్నాయి. పోలీసులు ఈ కేసును ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి. సోషల్ మీడియాలో ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అఘోరీకి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు శ్రీవర్షిణి కుటుంబ సభ్యులకు మద్దతు తెలుపుతున్నారు. ఈ అంశంపై వివిధ మీడియా సంస్థలు కథనాలు ప్రచురిస్తున్నాయి.

## సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో 'అలేఖ్య చిట్టి పికిల్స్' పంచాయితీ!



హైదరాబాద్-నవభూమి:ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా వినిపిస్తున్న పేరు అలేఖ్య చిట్టి పికిల్స్. ముఖ్యంగా నాన్-వెజ్ పచ్చళ్లకు వీరు చాలా ఫేమస్. రాజమండ్రి కేంద్రంగా చిట్టి, అలేఖ్య, రమ్య అనే ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఎంతో కష్టపడి ఈ వ్యాపారాన్ని ప్రారంభించారు. కేవలం తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి విదేశాల నుంచి కూడా వీరి పచ్చళ్లకు ఆర్డర్లు వస్తుండటం విశేషం. వీరి పచ్చళ్ల రుచి అంతగా ఉండటంతో డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే డిమాండ్‌కు తగ్గట్టుగా ధరలు కూడా భారీగా పెంచారని వినియోగదారులు అంటున్నారు. ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లు సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉండటంతో వారికున్న ఫాలోయింగ్ పచ్చళ్ల వ్యాపారానికి మరింత ఊపునిచ్చింది. ప్రస్తుతం ఖ్యాతి గాంచిన "అలేఖ్య చిట్టి పికిల్స్" వ్యాపారం వివాదాల కారణంగా మూతపడే దుస్థితికి చేరుకుంది. రాజమండ్రి కేంద్రంగా వెజ్, నాన్-వెజ్ పచ్చళ్లను తయారు చేసి దేశవిదేశాలకు సరఫరా చేస్తున్న ఈ వ్యాపారం సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని వివాదాస్పద వీడియోల కారణంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. అలేఖ్య, చిట్టి, రమ్య అనే ముగ్గురు అక్కాచెల్లెళ్లు కలిసి ఈ వ్యాపారాన్ని ఎంతో శ్రద్ధతో అభివృద్ధి చేశారు. తమ ఉత్పత్తులను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంతో మంచి గుర్తింపు పొందారు. వాట్సాప్ ద్వారా ఆర్డర్లు స్వీకరించి, పచ్చళ్ల వివరాలు, ధరలను వినియోగదారులకు తెలియజేసేవారు. ఇటీవల ఒక కస్టమర్ నాన్-వెజ్ పచ్చళ్ల ధరలు ఎక్కువగా ఉన్నాయని (అరకిలో రూ. 1200) వాట్సాప్‌లో అభిప్రాయం వ్యక్తం చేయగా.. అలేఖ్య పికిల్స్ నుండి దుర్భాషలతో కూడిన వాయిస్ మెసేజ్ వచ్చింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. ఆ వాయిస్ మెసేజ్‌లో ఒక మహిళ వినియోగదారుడిని ఘాటుగా దూషించడమే కాకుండా అసభ్య పదజాలం కూడా ఉపయోగించింది. ఈ వివాదం కారణంగా అలేఖ్య చిట్టి పికిల్స్ యొక్క ప్రతిష్ట పూర్తిగా దిగజారింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో వ్యాపారాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. వారు తమ ఫోన్ నెంబర్లను స్విచ్ఛాఫ్ చేయడమే కాకుండా వాట్సాప్ ఖాతాను, వెబ్‌సైట్‌ను కూడా తొలగించారు. కొత్త ఆర్డర్లను కూడా స్వీకరించడం లేదు. ఇదిలా ఉండగా తాజాగా మరో వీడియో వెలుగులోకి వచ్చింది. ఇందులో కూడా అలేఖ్య సిస్టర్స్‌లో ఒకరు ధరల విషయంలో అసభ్యంగా మాట్లాడినట్లు ఉంది. ఒక వినియోగదారుడు ఊరగాయల ధరలపై ఆశ్చర్యం వ్యక్తం చేయగా, ఆమె అతడిని తీవ్రంగా దూషించింది. ఈ వీడియో కూడా వైరల్ కావడంతో నెటిజన్లు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరి ఉత్పత్తులను ఎవరూ కొనవద్దంటూ పిలుపునిస్తున్నారు. ఈ వివాదంపై ఇద్దరు సిస్టర్స్ స్పందించారు. అయితే వారి వివరణలు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. రమ్య అనే అమ్మాయి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా క్షమాపణ వీడియోను విడుదల చేసింది. గతంలో తమకు మద్దతు తెలిపిన నెటిజన్లు ఇప్పుడు తప్పు చేసినందుకు శిక్షిస్తున్నారని ఆమె పేర్కొంది. ఒక చిన్న వివాదం కారణంగా ఒక విజయవంతమైన వ్యాపారం మూతపడే పరిస్థితికి రావడం గమనార్హం. వినియోగదారులతో వ్యవహరించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ఈ సంఘటన తెలియజేస్తోంది.

## ఆ భూములు వెనక్కి

(1వపేజీ తరువాయి)స్టూడియోస్ దరఖాస్తు చేసుకుంది. దీన్ని వ్యతిరేకిస్తూ కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన కోర్టుల్ని, ప్రభుత్వాన్ని ఆశ్రయించాయి.( వైజాగ్ లో రామానాయుడు స్టూడియోస్ భూముల వివాదంపై టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.., జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై అప్పట్లో ప్రభుత్వం స్పందించలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పుడు ఆయా భూముల్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఇవాళ నిర్ణయం తీసుకుంది. అయితే భూముల రద్దును నిబంధనల ప్రకారమే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ముందుగా రామానాయుడు స్టూడియోస్ కు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ఇచ్చిన భూముల్ని నివాస యోగ్యంగా మార్పు కోసం ప్రయత్నించడంపై వివరణ తీసుకుని, ఆ తర్వాత భూకేటాయింపులు రద్దు చేయబోతున్నారు. దీంతో రామానాయుడు స్టూడియోస్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

## వైసీపీకి బిగ్ షాక్!

(1వపేజీ తరువాయి)ఇప్పటికే నియోజకవర్గంలో ఓ నేత పెత్తనం ఎక్కువైపోయందనే అసంతృప్తిని ఆయన పార్టీ అధిష్టానానికి కూడా చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి తగిన స్పందన రాకపోవడంతో జక్కంపూడి గణేష్ వైసీపీని వీడేందుకు సిద్దమవుతున్నారు. నియోజకవర్గం లో ఓ నాయకుడి వల్ల వైసీపీ నష్టపోతోందని జక్కంపూడి గణేష్ తెలిపారు. ఎందుకు పార్టీ వీడుతున్నానో అధిష్ఠానానికి చెప్పానని, రెండు రోజుల్లో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని విషయాలు బయటపెడతానని జక్కంపూడి గణేష్ వెల్లడించారు. దీంతో జక్కంపూడి గణేష్ ప్రెస్ మీట్‌లో ఏం చెప్పబోతున్నారనేది స్థానికంగా ఉత్కంఠ రేపుతోంది. అసలే జక్కంపూడి రాజా ఓసారి గెలిచి మరోసారి ఓడిపోయారు. ఆయన సోదరుడు ఇప్పుడు పార్టీని వీడితే రాజా కష్టాలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది..

## ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ఏపీ తీరుతో సాగునీరు, తాగునీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన

హైదరాబాద్-నవభూమి:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.
రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం**

సన్నబియ్యం పంపిణీ ఒక చరిత్రాత్మక నిర్ణయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఈ పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని ఆయన సూచించారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సన్నబియ్యం పంపిణీలో అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు.

## నామినేటెడ్ పోస్టుల పందేరం

(1వపేజీ తరువాయి)కమలాపురంలో సింగిరెడ్డి రాఘవరెడ్డి, జలుమూరులో తర్రా బలరాం, సంతమాగూలూరులో తేలప్రోలు రమేశ్, రాయదుర్గంలో ఉండాల హనుమంతరెడ్డి, దుగ్గిరాలలో ఉన్నం ఝాన్సీరాణి, నందికొట్కూరులో వీరం ప్రసాదరెడ్డి, గోపాలపురంలో యద్దనపూడి బ్రహ్మారాజు, కనిగిరిలో యరవ రమాదేవికి ఛాన్స్ దక్కింది. జనసేన తరఫున రాజాంలో పొగిరి కృష్ణవేణి, భీమిలిలో కురిమిని రామస్వామి నాయుడు, అలమూరులో కొత్తపల్లి వెంకటలక్ష్మి, పెడనలో భీముని అనంతలక్ష్మి, ఉండిలో జుత్తుగ నాగరాజుకు అవకాశం ఇచ్చారు. అలాగే బీజేపీ తరఫున యర్రగుంట్లలో రామిరెడ్డిపల్లి నాగరాజుకు ఏఎంసీ ఛైర్మన్ గా ఛాన్స్ ఇచ్చారు.

## బీజేపీ అధ్యక్ష పదవికి అన్నామలై గుడ్‌బై

(1వపేజీ తరువాయి)జాతీయ అధ్యక్షుడు నడ్డాకు పంపించారు. తాను చీఫ్ రేసులో లేనని ప్రకటించారు. త్వరలోనే తమిళనాడు బీజేపీకి కొత్త అధ్యక్షుడు వస్తారని తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవికి అన్నామలై రాజీనామా చేయడంపై తమిళనాట రాజకీయాలు ఉత్కంఠంగా మారాయి. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమిలో చేరేందుకు అన్నాడీఎంకే పెట్టిన కండీషన్ కారణంగానే అన్నామలై.. బీజేపీ చీఫ్ పదవికి దూరంగా ఉంటున్నారనే వాదనలు వెల్లువెత్తుతున్నాయి. ఇక 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని అధికార డీఎంకే పార్టీ భావిస్తోంది. మరోవైపు ఎలాగైనా ఈసారి తమిళనాడులో అడుగుపెట్టాలని బీజేపీ పావులు కదుపుతోంది. ఇక తొలిసారే విజయం సాధించి చరిత్ర సృష్టించాలని ప్రముఖ నటుడు విజయ్ టీవీకే పార్టీని స్థాపించారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

(1వపేజీ తరువాయి)మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పిటిషన్‌లో ఆరోపించారు.ఇదిలా ఉండగా, వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలు ప్రాంతాల్లో ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనలు నిర్వహించారు.

### రక్సెల్ ఎక్స్‌ప్రెస్‌లో బాలికపై లైంగిక వేధింపులు

హైదరాబాద్-నవభూమి:రక్సెల్ ఎక్స్‌ప్రెస్‌లో బాలికపై లైంగిక వేధింపుల కేసులో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై సంప్రదింపులకు మంత్రుల కమిటీ

(1వపేజీ తరువాయి)విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై విజయశాంతి ఫైర్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీరావుకు చెందిన ఐఎంజి సంస్థకు 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు కేటాయించడం తెలంగాణ బీజేపీ దృష్టిలో న్యాయం. సహేతుకం అని అన్నారు. ఐఎంజి సంస్థ ఈ 400 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం కట్టకుండా.. ఈ భూమిని కొట్టేయాలని ప్రయత్నం చేసినప్పుడు తెలంగాణ బీజేపీ నేతలకు అది అన్యాయం అనిపించలేదు. ఎందుకంటే 2004 లో బీజేపీ కూటమిలో టీడీపీ ఉన్నప్పుడే ఐఎంజి సంస్థకు చంద్రబాబు 400 ఎకరాల స్థలాన్ని బదలాయించారు కాబట్టి , ఇప్పుడు బీజేపీ నేతలు ప్రస్తావించే తప్పులన్నీ అప్పుడు వాళ్లకు గుర్తు రాలేదన్నారు విజయశాంతి.

## కార్యకర్తను బతికించిన ఎమ్మెల్యే వెంకట్రావు

(1వపేజీ తరువాయి)తరం ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సరైన సమయానికి స్పందించి కార్యకర్త ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును అందరూ అభినందిస్తున్నారు. గుండెపోటుతో పడిపోయిన కార్యకర్తను దుమ్ముగూడెం మండల కేంద్రానికి చెందిన మోత్కూరు సుధాకర్‌గా గుర్తించారు. డాక్టర్ వృత్తిలో నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారిలో తెల్లం వెంకట్రావు కూడా ఒకరు. అలానే మంత్రి తుమ్మల సైతం కార్యకర్తకు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఆయన ఆరోగ్యం గురించి అప్డేట్స్ ఇస్తూ ఉండాలని తెలిపారు.

## గ్రూప్-1 నియామకాలకు.. తొలగిన అడ్డంకి

(1వపేజీ తరువాయి)సింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా, పిటిషన్ కొట్టివేతతో గ్రూప్1 నియామకాలకు అడ్డంకి తొలగినట్లయింది. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది. గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 23న నిర్వహించిన ప్రవేశపరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు టీజీసెట్-2025 చీఫ్ కన్వీనర్ అలుగు వర్షిణి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓసీ క్యాటగిరీలకు చెందిన 36,334 మందికి సీట్లు లభించాయని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలకు 89,246 మంది దరఖాస్తు చేసుకోగా.. 84,672 మంది పరీక్షకు హాజరైనట్టు చెప్పారు. 5వ తరగతిలో మొత్తం 51,408 సీట్లు ఉండగా, ఇదివరకే ప్రత్యేక కేటగిరీ కింద 1944 సీట్లను భర్తీ చేశామని, మిగిలిన 13,130 సీట్లను వివిధ క్యాటగిరీల నుంచి దశలవారీగా భర్తీ చేస్తామని చీఫ్ కన్వీనర్ వర్షిణి తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని

(1వపేజీ తరువాయి)ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.
ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వామనరావు దంపతుల హత్య

(1వపేజీ తరువాయి)సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో రికార్డులను అందజేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ తర్వాత విచారణను సుప్రీంకోర్టు 4 వారాలకు వాయిదా వేసింది. న్యాయవాద దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని మృతుడు వామనరావు తండ్రి ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించాలన్న అంశంపై అభిప్రాయం తెలియజేయాలని తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో గట్టు వామనరావు దంపతుల హత్యకేసు దర్యాప్తును సీబీఐ లేదా సీఐడీకి అప్పగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కొద్దిరోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. దీనిపై న్యాయస్థానమే నిర్ణయం తీసుకోవాలని గతంలో ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ కేసుకు సంబంధించిన వీడియోలు సహా అన్ని వివరాలు తమ ముందుంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.కాగా, 2021 ఫిబ్రవరి 17వ తేదీన కారులో కోర్టుకు వెళుతున్న న్యాయవాద దంపతులు వామనరావు, నాగమణిలను పెద్దపల్లి జిల్లా కల్వచర్ల వద్ద నడిరోడ్డుపై కొంతమంది దుండుగులు కిరాతకంగా మారణాయుధాలతో దాడి చేసి చంపేశారు. ఈ దారుణ ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. ఈ హత్య కేసులో పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్

(1వపేజీ తరువాయి)11 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. నిఫ్టీ 50 సూచికలో, హిందాల్కో, సిప్లా వంటి దిగ్గజ కంపెనీలు వరుసగా ఆరు శాతానికి పైగా కుప్పకూలాయి. సుంకాల భయాలతో అమ్మకాలు ఊపందుకోవడంతో మార్కెట్ మరింత క్షీణించింది. ఆటో, ఫార్మా, ఐటీ, మెటల్ రంగాల సూచీలు భారీగా పడిపోవడంతో, అన్ని రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 , నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 మధ్యాహ్నం సెషన్‌లో మూడు శాతం వరకు పడిపోవడంతో చిన్న , మధ్య తరహా మార్కెట్లు కూడా తీవ్రంగా నష్టపోయాయి.

## టికెట్ సేల్స్ ద్వారా ఆదాయం.. టాప్‌లో తాజ్‌మహల్



**న్యూఢిల్లీ-నవభూమి:** మొఘల్ కాలం నాటి తాజ్‌మహల్‌కు విశేష ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. ఆ పాలరాతి కట్టడాన్ని తిలకించేందుకు రోజూ వేల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. యూపీలోని ఆగ్రాలో ఉన్న ఆ కట్టడాన్ని చూసేందుకు విదేశీ పర్యాటకులు కూడా భారీ సంఖ్యలో వస్తుంటారు. ప్రస్తుతం ఆ సుందర కట్టడం .. పురావాస్తు శాఖ ఆధీనంలో ఉన్నది. అయితే గత అయిదేళ్లలో పర్యాటకులు ఆ అద్భుత కట్టడాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో వచ్చారు.పురావాస్తు శాఖ ఆధీనంలో ఉన్న నిర్మాణాల్లో.. అత్యధికంగా టికెట్ సేల్స్ జరుగుతున్న వాటిల్లో తాజ్‌మహల్ అగ్రస్థానంలో ఉన్నది. పర్యాటకులకు టికెట్లు అమ్మి, ఆదాయం ఆర్జిస్తున్న ఏఎస్ఐ ఆధీనంలోని కట్టడాల్లో తాజ్‌మహల్ మొదటి స్థానంలో ఉన్నట్లు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గత అయిదేళ్లలో వివిధ ఏఎస్ఐ నిర్మాణాల నుంచి టికెట్ల అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం ఎంతో చెప్పాలని మంత్రిని ఓ సభ్యుడు కోరారు.అయితే పురావాస్తు శాఖ ఆధీనంలో ఉన్న సైట్లకు చెందిన డేటాను మంత్రి సభలో ప్రజెంట్ చేశారు. 2019 నుంచి 2024 వరకు పురావాస్తు కట్టడాల నుంచి వచ్చిన ఆదాయాన్ని మంత్రి సభకు సమర్పించారు. ఆ జాబితా ప్రకారం టాప్‌లో తాజ్‌మహల్ ఉన్నది. ఇక ఆదాయం ఎక్కువ వస్తున్న ఏఎస్ఐ కేంద్రాల్లో.. ఆగ్రాలోని ఆగ్రా ఫోర్ట్, ఢిల్లీలోని కుతుబ్ మినార్, తమిళనాడులోని మామల్లపురం, కోణార్క్‌లోని సన్ టెంపుల్ ఉన్నాయి.

## పది లక్షలు చెల్లించకపోవడంతో చికిత్స నిరాకరణ.. గర్భిణీ మృతి



**ముంబై- నవభూమి:** చికిత్సకు ముందే పది లక్షలు చెల్లించాలని ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆ డబ్బు చెల్లించకపో వడంతో చికిత్స అందించేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం విషమించడంతో గర్భిణీ మరణించింది. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ ఎమ్మెల్సీ అమిత్ గోరే?కు ప్రైవేట్ సెక్రటరీగా పనిచేస్తున్న సుశాంత్ భార్య తనిషా ఏడు నెలల గర్భిణి. గర్భంలో కవలున్న ఆమె సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడింది. దీంతో పూణెలోని దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్‌కు ఆమెను తరలించారు.కాగా, తనిషాకు చికిత్స అందించేందుకు పది లక్షలను హాస్పిటల్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆ డబ్బు చెల్లిస్తేనే చికిత్స ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా రూ. 2.5 లక్షలు చెల్లిస్తానని ఆమె భర్త సుశాంత్ చెప్పినప్పటికీ చికిత్సకు నిరాకరించారు. ఒకేసారి పది లక్షలు చెల్లించలేక తనిషాను మరో హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్సలో జాప్యం వల్ల డెలివరీ కాంప్లికేషన్స్‌తో ఆమె మరణించింది.మరోవైపు భార్య తనిషా మరణానికి దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్ నిర్లక్ష్యం కారణమని ఆమె భర్త సుశాంత్ ఆరోపించాడు. 'వారు జీవితం కంటే డబ్బుకు ప్రాధాన్యత ఇచ్చారు. సకాలంలో చేర్చుకున్నట్లయితే ఆమె బతికి ఉండేది' అని వాపోయాడు. ఆ హాస్పిటల్ నిర్లక్ష్యంపై ఆమె కుటుంబం ఫిర్యాదు చేసింది. దీంతో దర్యాప్తు కోసం మెడికల్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.కాగా, ఎమ్మెల్సీ అమిత్ గోరే? ఈ సంఘటనపై స్పందించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతానని అన్నారు. అయితే మీడియాలో ప్రసారమవుతున్న సమాచారం అసంపూర్తిగా ఉందని, తమ ప్రతిష్టను దెబ్బతీస్తున్నదని దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్ పీఆర్వో ఆరోపించారు. అంతర్గతంగా విచారణ జరిపి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులకు అన్ని వివరాలు సమర్పిస్తామని పేర్కొన్నారు.

## ఇంట్లోని కిచెన్ గోడపై సింహం ప్రత్యక్షం.. షాకైన కుటుంబం..



**న్యూఢిల్లీ-నవభూమి:**అడవిలో ఉండాల్సిన వన్య ప్రాణులు, క్రూర జంతువులు ఇటీవలే కాలంలో జనావాసాల్లోకి ప్రవేశిస్తున్నాయి. అటవీ సమీప ప్రాంతాల్లోని గ్రామాల్లోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా గుజరాత్ ) రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబానికి షాకింగ్ అనుభవం ఎదురైంది. వారి ఇంట్లోని కిచెన్‌లో సింహం ప్రత్యక్షమైంది. దాన్ని చూసి కుటుంబసభ్యులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ములుభాయ్ రాంభాయ్ లఖన్నోత్రా కుటుంబం బుధవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తోంది. అయితే, అర్ధరాత్రి తర్వాత ఇంట్లో చప్పుడు వినిపించడంతో వారు లేచి చూడగా.. వంట గదిలోని గోడపై సింహం కనిపించింది. దీంతో వారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గట్టిగా కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. వారి కేకలకు ఇరుగుపొరుగు వారు లేచి అక్కడికి వచ్చారు. ఇంట్లోని సింహాన్ని చూసి షాక్ అయ్యారు. రెండు గంటల పాటూ ఆ సింహం వంట గదిలోనే దిష్ట వేసింది. స్థానికులు గట్టిగట్టిగా శబ్దాలు చేస్తూ దాన్ని అక్కడి నుంచి తరిమి కొట్టారు. ఆ సింహం ఇంటిపైకప్పుపై ఉన్న రంధ్రం నుంచి ఇంట్లోకి ప్రవేశించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## మధ్యప్రదేశ్‌లో విషాదం.. బావిలో విషవాయువు పీల్చి ఎనిమిది మంది మృతి

**న్యూఢిల్లీ-నవభూమి:**మధ్యప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. బావి లో విషవాయువు పీల్చి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఖాండ్వా జిల్లాలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది.ఛైగావ్ మఖాన్ ప్రాంతంలో గంగౌర్ పండుగ వేడుకల్లో భాగంగా విగ్రహాల నిమజ్జనం కోసం గ్రామస్థులు గురువారం బావిని సిద్ధం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఖాండ్వా కలెక్టర్ రిషవ్ గుప్తా తెలిపారు. బావిలో పేరుకుపోయిన బురదను తొలగించడానికి ముందుగా ఐదుగురు వ్యక్తులు బావిలోకి దిగారు. వారు అందులోని విష వాయువుల కార ణంగా స్పృహ కోల్పోయి.. బురదలో మునిగిపోయారు. వారిని రక్షించేం దుకు మరో ముగ్గురు బావిలోకి వెళ్లారు. కానీ విషవాయువు ప్రభావంతో వారు కూడా అందులోనే చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోయినట్లు కలెక్టర్ వివరించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు నాలుగు గంటల పాటు శ్రమించి ఎనిమిది మృతదేహాలను ఒక్కొక్కటిగా బావి నుంచి వెలికి తీశారు. మృతులు రాకేశ్ పటేల్ (23), అనిల్ పటేల్ (25), అజయ్ పటేల్ (24), శరణ్ పటేల్ (35), వసుదేవ్ పటేల్ (40), గజనన్ పటేల్ (35), అర్జున్ పటేల్ (35), మోహన్ పటేల్ (53) గా గుర్తించారు.

## 40 గంటలుగా తుర్కియే ఎయిర్‌పోర్ట్‌లోనే.. వసతుల లేమితో భారతీయ ప్రయాణికుల అవస్థలు

**న్యూఢిల్లీ-నవభూమి:**200 మందికిపైగా భారతీయ ప్రయాణికుల తో లండన్ నుంచి ముంబైకి బయల్దేరిన విమానం తుర్కియే లో అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. గురువారం వర్జిన్ అట్లాంటిక్ విమానం వైద్య అత్యవసర పరిస్థితి కారణంగా తుర్కియేలోని మారుమూల 'దియార్ బకిర్' విమానాశ్రయంలో ల్యాండింగ్ జరపాల్సి వచ్చింది. అయితే, విమానం ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యి కొన్ని గంటలు గడుస్తున్నా తిరుగు ప్రయాణంపై స్పష్టత రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.దాదాపు 40 గంటలుగా విమానాశ్రయంలోనే పడిగాపులు కాస్తున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. అక్కడ వసతి సహా ఇతర ఏర్పాట్లేవీ లేవని, తమ ప్రయాణం ఎప్పుడన్నది అధికారులు చెప్పటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహారం కూడా లేదని, 250 మందికి ఒకే ఒక్క టాయిలెట్ ఉందని చెప్పారు. చలిని తట్టుకోవడానికి కనీసం దుప్పట్లు కూడా ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ పోస్టులు పెడుతున్నారు.

# రైలులో ఫోన్ పోయిందా.. ఇక నో టెన్షన్, ఈజీగా కనిపెట్టొచ్చు!



**న్యూఢిల్లీ-నవభూమి:**రైలులో మీ ఫోన్ పోయిందా లేక ఎవరైనా దొంగిలించారా. ఫోన్ పోగొట్టుకున్నామని బాధపడుతున్నారా. ఇవన్నీ ఇప్పటివరకు. కానీ ఇప్పటినుంచి పరిస్థితి మారిపోతుంది. మీరు రైలులో ఫోన్ పోగొట్టుకున్నా లేదా ఎవరైనా చోరీ చేసినా.. వారిని పట్టుకుని వారి నుంచి మన ఫోన్ తీసుకునేందుకు ఆర్పీఎఫ్ ముందడుగు వేసింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ఒక సంస్థతో జత కట్టింది. ఈ రెండు కలిసి.. ప్రయాణికులు పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేయనున్నాయి. ఇంతకీ ఇది ఎలా నడుస్తుందంటే?
మనలో చాలా మంది తరచూ రైలు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. అయితే ప్రయాణంలో ఉండే హడావుడి కారణంగా ఏదో ఒక వస్తువును అందులోనే మర్చిపోతూ ఉంటాం. కొన్నిసార్లు రైళ్లలో ఉండే దొంగలు మన వస్తువులు దొంగిలిస్తూ ఉంటారు. వాటి గురించి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఉంటాం. ఇందులో మరీ ముఖ్యంగా సెల్‌ఫోన్ మర్చిపోయినా, ఎవరైనా దొంగిలించినా.. మనం ఎటూ కాని పరిస్థితిలో పడిపోతూ ఉంటాం. అయితే ఇలాంటి వాటికి చెక్ పెట్టేలా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్-ఆర్పీఎఫ్ కీలక నిర్ణయం తీసుకుంది. రైళ్లలో ఫోన్లు పోయినా.. ఎవరైనా దొంగిలించినా కనిపెట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం కేంద్ర టెలికాం శాఖకు చెందిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్-సీఈఐఆర్‌తో కలిసి పనిచేయనుంది.రైలులో పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడానికి సీఈఐఆర్‌తో ఆర్పీఎఫ్ కలిసి పనిచేస్తోంది. నార్త్ ఈస్ట్ ఫ్రంటీయర్ రైల్వేలో ఆర్పీఎఫ్ నిర్వహించిన పైలట్ ప్రోగ్రాం సక్సెస్ కావడంతో దాన్ని క్రమంగా విస్తరించనున్నారు. పోయిన, దొంగలించిన మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ ద్వారా బ్లాక్ చేసి.. వాటిని ట్రాక్ చేయవచ్చని ఆర్పీఎఫ్ అధికారులు వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దొంగలించిన లేదా కనిపించని మొబైల్ ఫోన్లను ట్రాక్ చేయడం, వాటి ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేయడం ద్వారా వాటిని తిరిగి పనిచేయకుండా చేయవచ్చు.
అంతేకాకుండా మొబైల్ ఫోన్లు అక్రమంగా విక్రయించబడటాన్ని లేదా దొంగిలించబడటాన్ని నిరోధించవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా కోల్పోయిన ఫోన్లను త్వరగా పట్టుకోవడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. నార్త్ ఈస్ట్ ఫ్రంటీయర్ రైల్వేలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేస్తుండటంతో లక్షలాది రైల్వే ప్రయాణికులకు ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ మనోజ్ యాదవా డిజిటల్ టెక్నాలజీ ద్వారా ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. ఇది పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. రైలు ప్రయాణికులు పోగొట్టుకున్న ఫోన్లు.. తిరిగి వారి వద్దకు చేరనున్నాయి.

# అసలేంటీ బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్



**న్యూఢిల్లీ-నవభూమి:**సుప్రీంకోర్టు తీర్పుతో పశ్చిమ బెంగాల్‌లోని 25 వేల మంది టీచర్ల ఉద్యోగాలు ఒకేసారి పోయాయి. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో తాజాగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ పశ్చిమ బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో ఏం జరిగింది. ఎలా అనర్హులు ఉద్యోగాలు సాధించారు. ఈ కుంభకోణం ఎలా బయటికి వచ్చింది. ఈ స్కామ్‌లో సీబీఐ, ఈడీ అధికారులు ఎలాంటి విచారణ జరిపారు అనే సమగ్ర విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.పశ్చిమ బెంగాల్‌లో వెలుగు చూసిన టీచర్ రిక్రూట్?మెంట్ స్కామ్.. ఆ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ గుర్తించిన సుప్రీంకోర్టు.. మొత్తం 25 వేల మంది టీచర్లను ఉద్యోగాల నుంచి తొలగించాలని సంచలన తీర్పు వెలువరించింది. ఈ రిక్రూట్‌మెంట్‌లో భారీ ఎత్తున అవినీతి జరిగిందని పేర్కొంది. అయితే ఇన్నేళ్లుగా ఉద్యోగాల్లో కొనసాగిన టీచర్లు.. వారు అందుకున్న జీతాలను వడ్డీతో సహా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సవరించింది. వేతనాలు చెల్లించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం చెప్పడంతో ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లకు భారీ ఊరట లభించినట్లయింది.పశ్చిమ బెంగాల్‌లో 2016లో పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీసెస్ కమిషన్-డబ్ల్యూబీఎస్ఎస్సీ.. స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది. మొత్తం 24,650 టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సీ, గ్రూప్ డీ సిబ్బందిని నియమించేందుకు ఈ పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత పరీక్షలో ఉత్తీర్ణులైన 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందించారు. అయితే అప్పుడే ఈ నియామక పరీక్షపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. భారీ ఎత్తున అవకతవకలు, అక్రమాలు జరిగాయని.. అర్హులకు కాకుండా అనర్హులను ఎంపిక చేశారని అభ్యర్థులు గగ్గోలు పెట్టారు.
ఈ బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలని కోర్టుల్లో భారీగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అర్హత లేని వారు, తక్కువ మార్కులు వచ్చిన వేలాది మంది అభ్యర్థులను టీచర్లుగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అభ్యర్థుల నుంచి భారీగా లంచాలు తీసుకుని.. అర్హులైన, మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టారని అభ్యర్థులు ఆరోపించారు. కలకత్తా హైకోర్టులో దాఖలైన పిటిషన్ల తర్వాత ఈ కుంభకోణం 2021లో వెలుగులోకి వచ్చింది. ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు మెరిట్ జాబితాలో పైన ఉండటం.. మెరిట్ జాబితాలో లేని వ్యక్తులకు ఆఫర్ లెటర్లు రావడం, ఖాళీ ఓఎంఆర్ షీట్లు ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయని అభ్యర్థులు ఆరోపించారు. ఓఎంఆర్ షీట్లు తారుమారు, మోసపూరిత ర్యాంక్ జంప్‌లు, అక్రమ నియామకాల కోసం అదనపు పోస్టులు సృష్టించడం వంటివి జరిగాయని అధికారుల దర్యాప్తులో తేలాయి.ఇక ఈ బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్-సీబీఐ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి. ఈ కేసులోని క్రిమినల్ కోణాన్ని సీబీఐ అధికారులు పరిశీలించగా.. ఆర్థిక లావాదేవీలను ఈడీ అధికారులు ఆరా తీశారు. ఈ కుంభకోణంలో వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు లభించాయి. ఇప్పటివరకు ఈడీ అధికారులు రూ.365 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. మరోవైపు.. టీఎంసీ నేత, పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మాజీ మంత్రి పార్థా ఛటర్జీని అధికారులు 2022 జులైలో అరెస్ట్ చేశారు. అంతేకాకుండా పలువురు టీఎంసీ నాయకులు, డబ్ల్యూబీఎస్ఎస్సీ అధికారులు, మధ్యవర్తులైన ప్రసన్న కుమార్ రాయ్, శాంతి ప్రసాద్ సిన్హా వంటి కీలక వ్యక్తులు ఈ కేసులో చిక్కుకున్నారు.టీచర్ రిక్రూట్‌మెంట్ ప్యానెల్ 2016 మొత్తాన్ని 2024 ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు రద్దు చేసింది. దాదాపు 24 వేల ఉద్యోగాలను రద్దు చేస్తూ.. ఈ కుంభకోణంలో భారీగా అక్రమాలు జరిగాయని తేల్చి చెప్పింది. సరైన రికార్డులు లేకపోవడం వల్ల అనర్హుల నుంచి అర్హులను వేరు చేయలేమని సంచలన తీర్పు వెలువరించింది. ఈ పరీక్షలో అక్రమంగా నియమితులైన వారు తమ జీతాలను తిరిగి చెల్లించాలని.. అదే సమయంలో కొత్త రిక్రూట్‌మెంట్ ప్రారంభించాలని ఆదేశించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఎక్కగా.. 2024 మేలో కలకత్తా హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చింది. అర్హులను అనర్హుల నుంచి వేరు చేయాలని సూచించింది.ఇక తాజాగా ఈ పశ్చిమ బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో గురువారం సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. 2016లో చేపట్టిన ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవని తేల్చిచెప్పింది. గతంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన నియామకాల రద్దు తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం సమర్థించింది. అయితే ఉద్యోగాలు సాధించిన టీచర్లు అప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

## కేరళ సీఎం విజయన్ కుమార్తెపై ఆర్థిక నేరం కేసులో విచారణకు కేంద్రం అనుమతి



**ఎర్నాకుళం-నవభూమి:**కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె టీ వీణా విజయన్ చిక్కుల్లో పడ్డారు. ఆర్థిక నేరం కేసులో ఆమెను విచారించేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. న్యాయ విచారణ చేపట్టేందుకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఆ ఆదేశాలు జారీ చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కంపెనీ నుంచి వీణా విజయన్‌కు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి అక్రమ రీతిలో డబ్బులు బదిలీ అయినట్లు తేలింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ ఆధారంగా కేసు విచారణకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. కొచ్చిలోని ఆర్థిక నేరాలను పరిశీలించే ప్రత్యేక కోర్టులో ఈ కేసు ఫైల్ అయ్యింది.సీఎంఆర్ఎల్, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ మధ్య అక్రమ రీతిలో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అనుమానించారు. 2017 నుంచి 2020 మధ్య కాలంలో సీఎంఆర్ఎల్ కంపెనీ నుంచి వీణా విజయన్‌కు చెందిన కంపెనీ సుమారు 1.72 కోట్లు బదిలీ అయ్యాయి. దీంతో ఈకేసులో విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐఓ ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఎఫ్ఐఓ తన ఛార్జ్‌షీట్‌లో వీణా విజయన్‌తో పాటు సీఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ కార్తా, మరో 25 మంది నిందితుల పేర్లను చేర్చింది.ఒకవేళ ఈ కేసులో వీణ దోషిగా తేలితే, ఆర్నెళ్ల నుంచి పదేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. కంపెనీస్ యాక్టు ప్రకారం ఆ శిక్ష ఉంటుంది. దీంతో పాటు పెనాల్టీ విధిస్తారు. అక్రమంగా వసూల్ చేసిన మొత్తంపై మూడు రెట్ల జరిమానా వసూల్ చేయనున్నారు. కంపెనీస్ యాక్టులోని సెక్షన్ 447 ప్రకారం ఆరోపణలు చేశారు. 160 పేజీల ఛార్జ్‌షీట్ రూపొందించారు.

## 13 ఏళ్ల బాలికపై అత్యాచారం.. నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష, 20వేల ఫైన్

**థానే- నవభూమి:** మహారాష్ట్రలోని థానే జిల్లాకు చెందిన ప్రత్యేక కోర్టు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది. 2021లో పక్కింటికి చెందిన 13 ఏళ్ల బాలికను ఓ వ్యక్తి రేప్ చేశాడు. కల్వా ప్రాంతానికి చెందిన అతనికి ఐపీసీ చట్టంతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఆ కేసులో స్పెషల్ జడ్జి డీఎస్ దేశ్‌ముక్ తీర్పు ఇచ్చారు. నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 20 వేల జరిమానా కూడా విధించారు.2021, ఆగస్టు 17వ తేదీన ఓ బాలిక ఇంటి బయట ఆడుకుంటోందని, ఆ పాపను నిందితుడు తన ఇంట్లోకి తీసుకెళ్లి, బెదిరించి, రేప్‌కు పాల్పడినట్లు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేఖా హివ్రాలే తెలిపారు. దర్యాప్తు సమయంలో 8 మంది సాక్ష్యులను విచారించారు. బాధితురాలు 13 ఏళ్ల బాలికతో పాటు ఆమె తల్లిని కూడా విచారించారు.ఒకవేళ జరిమానా డబ్బు అందితే, అప్పుడు ఆ సొమ్మును బాధితురాలికి నష్టపరిహారంగా ఇవ్వాలని కోర్టును న్యాయవాది కోరారు.

## 25వ వివాహ వార్షికోత్సవం.. స్టేజ్‌పై భార్యతో డ్యాన్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన భర్త



**ముంబై- నవభూమి:**ఉత్తరప్రదేశ్ లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి తన 25వ వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో భార్య ముందే అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన బరేలీ లో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. షూ వ్యాపారి అయిన 50 ఏళ్ల వసీం సర్వత్ తన 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతిథులతో ఎంతో సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో స్టేజ్‌పై తన భార్య ఫరాతో కలిసి డ్యాన్స్ చేశాడు. అయితే, ఆ సమయంలో వసీం స్టేజ్‌పైనే కుప్పకూలి కిందపడిపోయాడు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అతడిని హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. దీంతో సిల్వర్ జూబ్లీ వేడుకలు కాస్తా విషాదాంతమయ్యాయి. కళ్లెదుటే భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. వసీం స్టేజ్‌పై కుప్పకూలి పడిపోయిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## బీజేపీ అధ్యక్షుడి రేసులో లేను.. అన్నామలై కీలక వ్యాఖ్యలు

**చెన్నై-నవభూమి:**బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం వివిధ రాష్ట్రాల్లో నూతన అధ్యక్షుల నియామకాలు చురుకుగా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడి గురించి ఈనెల 9న ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకుంటుందని, తాను నాయకత్వ రేసులో లేనని చెప్పారు."తమిళనాడు బీజేపీలో ఎలాంటి పోటీ లేదు. మేము ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకుంటాం. నాయకత్వ రేసులో నేను పోటీ పడను" అని చెప్పారు. 2011 కర్ణాటక బ్యాచ్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై 2020 ఆగస్టులో బీజేపీ చేరారు. కేవలం పది నెలల్లోనే ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## వాహనదారులకు బిగ్ షాక్.. రూ.2 పెరిగిన డీజిల్ ధర, కొత్త రేట్లు ఇవే!



**న్యూఢిల్లీ-నవభూమి:**కర్ణాటకలో అధికారంలో ఉన్న సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. ఇటీవల రాష్ట్రంలో వరుసగా ఛార్జీల పెంపు నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో కన్నడవాసుల జేబులకు చిల్లు పడుతోంది. ఇప్పటికే ఆస్తి పన్ను పెంపు, విద్యుత్ సుంకాల పెంపు, పాల ధరల పెంపు.. బెంగళూరు నగరంలో చెత్త పన్ను విధింపు సహా అనేక నిర్ణయాలతో రోజురోజుకూ కర్ణాటక వాసులకు ఆర్థిక భారం పడుతోంది. తాజాగా డీజిల్ ధరలు పెంచుతూ సిద్ధరామయ్య సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. డీజిల్‌పై విధించే అమ్మకం పన్నును పెంచడంతో డీజిల్ ధర పెరిగింది. మరోవైపు.. పెట్రోల్ ధర స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఏప్రిల్ 1వ తేదీ నుంచి డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచుతున్నట్లు కర్ణాటక ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు డీజిల్‌పై అమ్మకం పన్ను 18.44 శాతం ఉండగా.. దాన్ని 21.17 శాతానికి పెంచుతున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఈ పెంపుతో లీటర్ డీజిల్ ధర రూ.2 పెరగనుంది. పెరిగిన ధరల ఆధారంగా కర్ణాటకలో లీటర్ డీజిల్ ధర రూ.91.02కు ఎగబాకింది.
అయితే 2021 నవంబర్ 4వ తేదీకి ముందు కర్ణాటకలో డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ 24 శాతం ఉండగా.. ఆ సమయంలో లీటర్ డీజిల్ ధర రూ.92.03 గా ఉండేది. కానీ సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జూన్‌లో సేల్స్ ట్యాక్స్‌ను 24 శాతం నుంచి.. 18.44 శాతానికి తగ్గించింది. దీంతో డీజిల్ ధర లీటర్‌కు రూ.92.03 నుంచి రూ.89.02కి తగ్గింది.తాజాగా డీజిల్ ధర రూ.2 పెరిగినా.. కర్ణాటకకు పొరుగున ఉన్న రాష్ట్రాల కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. మార్చి 31వ తేదీ నాటి వివరాల ప్రకారం తమిళనాడులోని హొసూరులో లీటర్ డీజిల్ ధర రూ.94.42 ఉండగా.. కేరళలోని కాసర్‌గోడ్‌లో రూ.95.66 ఉంది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో రూ.97.35 గా ఉండగా.. తెలంగాణలోని హైదరాబాద్‌లో రూ.95.70 ఉంది. మహారాష్ట్రలోని కాగల్‌లో లీటర్ డీజిల్ రూ.91.07 ఉంది.


## మహిళా కానిస్టేబుల్ వాహనంలో డ్రగ్స్.. అరెస్ట్ చేసి సర్వీస్ నుంచి డిస్మిస్



**చండీగఢ్-నవభూమి:**మహిళా పోలీస్ కానిస్టేబుల్ వ్యక్తిగత వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. డ్రగ్స్‌తో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో ఆమెను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో సర్వీస్ నుంచి డిస్మిస్ చేశారు. ఆమె కూడ బెట్టిన ఆస్తులపై కూడా దర్యాప్తు చేస్తున్నారు. పంజా బ్‌లోని బటిండాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరే కంగా స్పెషల్ డ్రైవ్ చేపడు తున్నారు. ఇందులో భాగం గా మహిళా పోలీస్ కాని స్టేబుల్ అమన్‌దీప్ కౌర్ తన వాహనంలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్లు సమాచారం అందింది.కాగా, పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి కౌర్ డ్రైవ్ చేస్తున్న వాహనాన్ని భటిండాలోని బాదల్ ఫ్లైఓవర్ సమీపంలో అడ్డగించారు. తనిఖీ చేయగా గేర్ బాక్స్ వద్ద దాచిన 17.71 గ్రాముల హెరాయిన్ లభించింది. ఈ నేపథ్యంలో ఆ మహిళా కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేశారు. అలాగే నిబంధనల ప్రకారం పోలీస్ ఉద్యోగం నుంచి ఆమెను తొలగించారు.మరోవైపు అమన్‌దీప్ కౌర్‌కు మహేంద్ర థార్‌తోపాటు ఆడి, రెండు ఇన్నోవా కార్లు, బుల్లెట్ బైక్, రెండు కోట్ల విలువైన లగ్జరీ ఇల్లు, ఖరీదైన వస్తువులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో డ్రగ్స్ స్మగ్లింగ్ ద్వారా వాటిని కొనుగోలు చేసిందా అన్నది దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ఆమెకు ఎవరైనా అధికారులు సహకరించారా? అన్న దానిపై కూడా దృష్టిసారించినట్లు పోలీస్ అధికారి తెలిపారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శనివారం
05 । ఏప్రిల్ । 2025





## బేబీ నన్నెందుకు వదిలేసి వెళ్లావ్..

మనం ఒకటి అనుకొంటాం. వాళ్లు ఒకటి అనుకొంటారు. కానీ పైవాడు అంటే.. దేవుడు ఏం అనుకొంటాడో అదే జరిగి తీరుతోంది. సోనియా విషయంలో అదే జరిగింది. సిద్ధార్థతో ఆమెకు వివాహం నిశ్చయమైంది. ఈ ఏడాది అంటే.. 2025, నవంబర్ 2వ తేదీన సిద్ధార్థ యాదవ్‌తో సోనియాకు వివాహం జరపాలని పెద్దలు నిర్ణయించారు. ఆ క్రమంలో గత నెల మార్చి 23వ తేదీన వీరిద్దరికి తాంబులాలు (ఎంగేజ్‌మెంట్) జరిగింది. ఈ కార్యక్రమం చాలా గ్రాండ్‌గా నిర్వహించారు. అనంతరం గుజరాత్‌లోని జామ్ నగర్‌లో జాగ్వర్ ఫైటర్‌గా విధుల్లో చేరారు. అయితే సిద్ధార్థ విధుల్లో భాగంగా జాగ్వర్ ఫైటర్ ప్రమాదానికి గురై మరణించాడు. దీంతో అతడి మృతదేహం శుక్రవారం హర్యానా రేవారీలోని భల్కి మజ్రా గ్రామానికి తీసుకు వచ్చారు. దీంతో అతడి మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఆ క్రమంలో సోనియా సైతం ఆ గ్రామానికి చేరుకొంది. వివాహం అనంతరం సిద్ధార్థ..తనను తీసుకు వెళ్తాడని ఆమె భావించింది. కానీ మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలిచినట్లుగా అంతా తారుమారైపోయింది.కన్నీటి పర్యంతమైన సోనియా..సిద్ధార్థ మృతదేహం చూసి సోనియా కన్నీటి పర్యంతమైంది. బేబీ..నువ్వు నన్ను తీసుకెళ్లడానికి రాలేదు...నన్ను తీసుకెళ్లడానికి వస్తానని చెప్పావు అంటూ మృతదేహం చూసి ఆమె కన్నీటి పర్యంతం కావడం అక్కడున్న వారిని తీవ్రంగా కలచి వేసింది. ఆమెను సముదాయించడం అక్కడున్న బంధవుల వల్ల కాలేదు. నిశ్చితార్థం జరిగితే సగం పెళ్లి అయిపోయిందంటారు. ఈ కార్యక్రమం జరిగి పట్టుమని 10 రోజులు అయిందో లేదో.. సిద్ధార్థ ఇలా విగత జీవిగా మారడాన్ని సోనియా తట్టుకో లేక పోయింది.



## మన విద్యార్థులను 'ఏఐ'కు సిద్ధం చేయాలి!

కృత్రిమ మేధస్సును (ఏఐ) ప్రాథమిక, మాధ్యమిక విద్యలో ప్రవేశపెట్టడం నేటి ఆధునిక బోధనా విధానాలలో కీలక అవసరం. దేశాలు తమ విద్యార్థులను ఏఐ ఆధారిత భవిష్యత్తుకై సిద్ధం చేయడానికి పోటీపడుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రత్యేకమైన విధానాలను, అమలు వ్యూహాలను అభివృద్ధి చేశాయి.చైనా ఏఐ విద్యలో ముందంజలో ఉంది. మూడవ తరగతి నుంచే తప్పనిసరి ఏఐ పాఠ్య ప్రణాళికను ప్రవేశపెట్టడం చైనా ప్రత్యేకత. విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, స్పీచ్ రికగ్నిషన్ వంటి అంశాలను పరిచయం చేస్తూ ప్రత్యేక పాఠ్య పుస్తకాలను రూపొందించారు. టెక్నాలజీ కంపెనీల సహకారంతో ఏఐ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేశారు. వీటి ద్వారా చిన్న పిల్లలకు క్లిష్టమైన ఏఐ అంశాలను అర్థమయ్యేలా బోధిస్తున్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ తరగతి గదులను కూడా అభివృద్ధి చేశారు. దక్షిణ కొరియా ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటేషనల్ థింకింగ్‌పై ఎక్కువ శ్రద్ధతో సాధారణ విషయాలలోకి ఏఐ అక్షరాస్యతను ప్రవేశపెట్టడం ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని రూపొందించింది. సింగపూర్ మాధ్యమిక స్థాయిలో ఏఐ విద్యను నిర్మాణాత్మకంగా అమలు చేసింది. ఏఐ అక్షరాస్యత, ప్రోగ్రామ్, కోడ్ ఫర్ ఫన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రయోగిక అనుభవాన్ని అందిస్తున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ, పరిశ్రమ భాగస్వామ్యం ద్వారా ఏఐ విద్యను సమర్థంగా బోధించేలా చర్యలు తీసుకున్నారు. అమెరికా రాష్ట్రాల వారీగా ఏఐ విద్యను అమలు చేస్తోంది. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఏఐ విద్యా కార్యక్రమాలను రూపొందించింది. స్టెమ్ విధానం, నైతిక ఏఐ వినియోగంపై అమెరికా శ్రద్ధచూపుతోంది. గూగుల్, ఐబీఎం వాట్సన్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రైవేటు రంగ సంస్థలు ఏఐ విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.భారతదేశంలో ఏఐ విద్యా ప్రణాళికను దశల వారీగా అమలు చేయడం సమర్థవంతమైన మార్గంగా భావించాలి. ప్రాథమిక స్థాయిలో (1%-%3 తరగతులు) విద్యార్థులకు ఏఐ పరిచయం చేసే విధానం పునాది స్థాయిలో ఉండాలి. పిల్లలకు ఆకర్షణీయమైన అభ్యాస (ప్రాక్టికల్) విధానాల ద్వారా కంప్యూటేషనల్ థింకింగ్‌ను పరిచయం చేయాలి. విజువల్ ప్రోగ్రామింగ్ టూల్స్, రోబోట్%-% ఆధారిత విద్య ద్వారా ప్రాథమిక ప్రోగ్రామింగ్, లాజికల్ థింకింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. ఉన్నత ప్రాథమిక విద్య (4%-%6 తరగతులు)లో విద్యార్థులకు సరైన పాఠ్య ప్రణాళిక, ప్రాక్టికల్ ఉదాహరణలు, సరళమైన మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్టుల ద్వారా మౌలిక ఏఐ భావనలను బోధించాలి. చిన్న చిన్న మెషీన్ లెర్నింగ్ ప్రాజెక్టులు, ఇంటరాక్టివ్, సూపర్‌వైజ్డ్ లెర్నింగ్ ప్రయోగాల ద్వారా మరింత లోతుకు తీసుకువెళ్లాలి. ఏఐ నైతికత గురించి అవగాహన పెంచాలి. మాధ్యమిక స్థాయిలో తరగతులు) గణనీయమైన మార్పులు తీసుకురావాలి. విద్యార్థులు పైథాన్ వంటి భాషలను నేర్చుకోవాలి. డేటా విశ్లేషణ, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ప్రాక్టికల్ ప్రాజెక్టుల ద్వారా అధ్యయనం చేయాలి. ఈ దశలో ఏఐ సామాజిక ప్రభావంపై అవగాహన పెంచాలి. 10%-%12 తరగతులు ఏఐ విద్యకు మరింత ప్రాముఖ్యతను తెచ్చే దశ. అధునాతన ప్రోగ్రామింగ్, పరిశ్రమ సహకార ప్రాజెక్టులు ఇందులో భాగం కావాలి. విద్యార్థులు ఏఐ అభివృద్ధి వినియోగంపై నైతిక అవగాహన పెంచుకునేలా చర్యలు తీసుకోవాలి.ఏఐ విద్యా ప్రణాళిక విజయవంతంగా అమలవ్వాలంటే తగిన మౌలిక సదుపాయాలు ఉండాలి. దీనిలో అధిక వేగం గల ఇంటర్నెట్, కంప్యూటింగ్ పరికరాలు, ఏఐ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, స్మార్ట్ తరగతి గదులు ముఖ్యమైనవి. ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి. వారి శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలి. పరిశ్రమ మెంటర్ల సహకారం విద్యార్థులకు ఉపయుక్తం.సాంప్రదాయ పాఠ్య ప్రణాళికలో ఏఐను సమర్థంగా అనుసంధానించాలి. గణితంలో స్టాటిస్టికల్ కాన్సెప్ట్, సైన్స్‌లో డేటా అనాలిసిస్, భాషా పాఠాలలో సహజ పద్ధతిలో నేర్చుకునే (ఎన్ఎల్‌పీ) అంశాలు ఉండాలి. ఏఐ నైతికత, సంఘంపై ప్రభావాన్ని సామాజిక శాస్త్రాల బోధనలో భాగం చేయాలి. విద్యార్థుల పురోగతిని మూల్యాంకనం చేయడానికి ప్రాజెక్ట్%-%ఆధారిత, నిరంతర మూల్యాంకన విధానాలను అనుసరించాలి.భారతదేశం ఏఐ విద్యను విజయవంతంగా అమలు చేయాలంటే అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను గణనలోకి తీసుకొని, స్థానిక విద్యా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలి. మన జాతి భవిష్యత్తు మనం భావితరాలకు అందించే విద్యపై ఆధారపడి ఉంది.

## దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సముద్ర వాణిజ్యం



దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వాణిజ్యం కీలకపాత్ర పోషిస్తుంది. 1919 ఏప్రిల్ 5 న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ తయారుచేసిన ఎస్ఎస్ లాయల్టీ ఓడ సముద్ర జలాల ద్వారా బొంబాయి నుండి లండన్‌కు ప్రయాణించింది. భారతదేశ ఆధునిక సముద్ర చరిత్రకు నాంది పలికే తొలి సముద్రయానాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని 1964 నుండి జరుపుకుంటున్నాం.




**గ్లోబల్ ర్యాంకింగ్‌లో 22వ స్థానం:**
దేశ వాణిజ్య విలువలో 70 శాతం, పరిమాణంలో 90 శాతం సముద్రయానం ద్వారా జరుగుతుంది. ప్రపంచంలో పదహారవ అతిపెద్ద సముద్ర దేశంగా ఇండియా ప్రపంచ షిప్పింగ్ లేన్‌లలో కీలక స్థానాన్ని ఆక్రమించింది. సుమారు 7516.60 కి.మీ కంటే ఎక్కువ పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉండే మన దేశంలో పెద్ద ఓడరేవులు పన్నెండు, చిన్న ఓడరేవులు రెండు వందలు కంటే ఎక్కువ ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ 2023 ప్రకారం ఇండియా అంతర్జాతీయ షిప్‌మెంట్స్ విభాగంలో గ్లోబల్ ర్యాంకింగ్‌లో 139 దేశాలలో 22వ స్థానాన్ని, లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ స్కోర్‌లో 38 వ స్థానంలో ఉంది. 2030 నాటికి ఈ విభాగంలో టాప్ 25 దేశాలలో ఒకటిగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో సరుకుల ఎగుమతులు 447.46 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఓడరేవులు 819.22 మిలియన్ టన్నుల కార్గోను నిర్వహించాయి. ఇది ముందటేడాది కంటే 4.45 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఈ వృద్ధి వస్తువుల ఎగుమతుల పెరుగుదలతో సమానంగా ఉంది. ఓడరేవు, నౌకాశ్రయ ప్రాజెక్టులకు ఆటోమేటిక్ మార్గంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని అనుమతించడం, ఓడరేవు అభివృద్ధిలో నిమగ్నమైన సంస్థలకు పది సంవత్సరాల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం వంటి విధానాలు ఈ రంగాన్ని బలోపేతం చేశాయి. ఈ చర్యలు దేశంలో విస్తరిస్తున్న వాణిజ్య నెట్‌వర్క్‌లతో కలిపి దేశ సముద్ర పరిశ్రమను దాని ఆర్థిక ఆశయాలకు మూలస్తంభంగా ఉంచాయి. 2023-24లో ప్రధాన భారతీయ ఓడరేవులు కంటైనర్ టర్నరౌండ్ సమయాన్ని 22.57 గంటలకు తగ్గించి ప్రపంచ ప్రమాణాలను అధిగమించాయి. టర్నరౌండ్ సమయం అనేది ఒక నౌక ఒక ఓడరేవు వద్ద గడిపే వ్యవధిని సూచిస్తుంది. ఇది నౌక రాక నుండి తిరిగి బయలుదేరే వరకు ఉండే కాలాన్ని తెలుపుతుంది. ఇది ఓడరేవు సామర్థ్యానికి కీలక సూచిక.

**భవిష్యత్తు లక్ష్యాలు:**
ఒక దశాబ్దంలోపు1,000 నౌకలతో నౌకాశ్రయాలను విస్తరించడానికి, కొత్త షిప్పింగ్ కంపెనీని స్థాపించాలని మనదేశం యోచిస్తోంది. 2047 నాటికి విదేశీ సరుకు రవాణా ఖర్చులను మూడింట ఒక వంతు తగ్గించడం, వాణిజ్య ఆదాయాన్ని పెంచడం, 2030 నాటికి 23 జలమార్గాలను ప్రారంభించాలని, 2035 నాటికి పోర్టు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో 82 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని మనదేశం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా సామర్థ్యం ఉండే మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచాలని లక్ష్యించింది. ఇంకా బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మయన్మార్‌లతో కనెక్టివిటీని పెంపొందించడం ద్వారా వాటర్‌వేస్ కనెక్టివిటీ ట్రాన్స్‌పోర్ట్ గ్రిడ్‌ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది.

**అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు:**
దేశం అంతటా పోర్టు ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం, దేశంలోని 7,500 కి.మీ తీరప్రాంతాన్ని, 14,500 కి.మీ నౌకాయాన జలమార్గాలను ఉపయోగించుకోవడంపై దృష్టి సారించి వివిధ పోర్టు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, తీరప్రాంత అభివృద్ధి, కనెక్టివిటీ మెరుగుదలకు సాగరమాల కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది. కోస్టల్ బెర్త్‌లు, రోడ్డు, రైలు కనెక్టివిటీ, ఫిష్ హార్బర్‌లు, నైపుణ్య అభివృద్ధి, క్రూయిజ్ టెర్మినల్స్, రోపాక్స్ ఫెర్రీ సేవలు వంటి ప్రాజెక్టుల కోసం రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలకు సాగరామాల సహాయం అందిస్తుంది. అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ 26 కొత్త జాతీయ జలమార్గాలను గుర్తించింది. సాధ్యాసాధ్యాల అధ్యయనాలను అనుసరించి వాటిని నౌకాయానానికి అనుకూలంగా మార్చింది. దేశంలోని ప్రధాన ఓడరేవులలో సాంప్రదాయ, ఇంధన ఆధారిత హార్బర్ టగ్‌లను దశలవారీగా తొలగించాలని లక్ష్యంగా గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రామ్ నిర్దేశించింది. భారతదేశాన్ని ప్రపంచ సముద్ర వాణిజ్యంలో అగ్రస్థాయిలో నిలబెట్టడానికి, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ మారిటైమ్ ఇండియా విజన్ 2030 ను ప్రారంభించింది.


**కఠినమైన భద్రతా సవాళ్లు:**
సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించడం సముద్ర భద్రతలో కీలకమైన అంశం. చమురు చిందటం అక్రమంగా డంపింగ్ చేయడం ఇతర పర్యావరణ నేరాలు సముద్ర పర్యావరణ వ్యవస్థలకు ఇబ్బంది కలిగించే అంశాలు. వీటిని ఎదుర్కోవడానికి సమర్థవంతమైన నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాలు అవసరం. ఆయుధాలు పేలుడు పదార్థాల స్మగ్లింగ్‌తో సహా ఉగ్రవాద కార్యకలాపాలకు సముద్ర మార్గం అనుకూలం కావడంతో తిరుగుబాటు గ్రూపులు సముద్రతీర ప్రాంతాలను చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం ఉపయోగించుకోవచ్చు. భారతదేశానికి సముద్ర సరిహద్దు వివాదాలు ఉన్నాయి. సర్ క్రీక్ ప్రాంతంపై పాకిస్తాన్‌తోను, సముద్ర సరిహద్దుపై బంగ్లాదేశ్‌తో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ప్రాదేశిక జలాల భద్రతను నిర్ధారించేటప్పుడు ఈ వివాదాలను నిర్వహించడం పరిష్కరించడం ఒక క్లిష్టమైన సవాలు. నివేదించబడని, నియంత్రణ లేని ఫిషింగ్ దేశ సముద్ర భద్రత ఆర్థిక ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుంది. మన జలాల్లో అక్రమ చేపలు పట్టే కార్యకలాపాలలో నిమగ్నమైన విదేశీ నౌకలు సముద్ర వనరులను క్షీణింపజేస్తాయి. స్థానిక మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం చూపుతాయి. సముద్ర అమలు సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా నౌకాశ్రయాలు సముద్ర మౌలిక సదుపాయాలను భద్రపరచడం భారతదేశ మొత్తం భద్రతకు కీలకం. మాదకద్రవ్యాలు, ఆయుధాలు ఇతర నిషిద్ధ వస్తువులను స్మగ్లింగ్ చేయడానికి సముద్ర మార్గం అక్రమంగా ఉపయోగించబడుతోంది. మానవ అక్రమ రవాణా సముద్ర మార్గాల ద్వారా అక్రమ వలసదారుల తరలింపు అదనపు సవాళ్లను కలిగిస్తుంది. భారతదేశ కోస్ట్ గార్డ్, సముద్ర భద్రతా ఏజెన్సీలు ఈ సమస్యలు రాకుండా దేశాన్ని కాపాడుతున్నారు. నావికా రంగంలో డిజిటల్ టెక్నాలజీలపై పెరుగుతున్న ఆధారపడటం సైబర్ బెదిరింపులకు లోనయ్యేలా చేస్తుంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లలో కీలకమైనవి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు. ఇవి దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి.

జనక మోహన రావు దుంగ
ఫోన్:8247045230

## వక్ఫ్ అంటే ఏమిటి?..దేశంలో వక్ఫ్ చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చింది?



బీజేపీ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో ఏం సవరణలు తీసుకువచ్చింది?
ఈ సవరణలను ముస్లిం సంఘాలు, ప్రతిపక్ష విపక్ష పార్టీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి?




వక్ఫ్ అంటే ఇస్లాం మతచట్ట ప్రకారం అల్లాకు దానం చేసిన ఆస్తి అని అర్థం.వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు ప్రతి రాష్ట్రంలో వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేశారు. ఇట్లా ప్రస్తుతం దేశంలో 30 వక్ఫ్ బోర్డులు ఉన్నాయి. వీటి ఆధ్వర్యంలో మతపరమైన స్వచ్ఛంద ప్రయోజనాల కోసం వినియోగించబడే చర, స్థిరాస్తులపై వక్ఫ్ అధికారం తిరుగులేకుండా కొనసాగుతుంది. దేశంలో హిందూ, బౌద్ధ, సిక్, జైన్, మొదలగు మతాలు ఉన్నాయి. హిందూ ఈ దేశంలో అతి పెద్ద మతం. కాని వివిధ మతాలకు చెందిన దేవస్థాన మఠాలకు, సంప్రదాయ అఖారా మఠాలకు, సాదు మఠాలకు, ట్రస్ట్‌లకు సొసైటీలకు లేని అపరిమిత అధికారాలు స్వతంత్ర హెూదా వక్ఫ్ బోర్డుకు మాత్రమే ఉన్నాయి. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ, ఇండియన్ రైల్వేల తర్వాత దేశంలో అతి ఎక్కువగా భూములు వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్నాయి.

**వక్ఫ్ చట్టం** ..1954లో స్వతంత్ర భారత దేశంలో తొలిసారిగా వక్ఫ్ చట్టం ఆమోదించబడింది. తర్వాత దాదాపు నాలుగు దశాబ్దాల అనంతరం 1995లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వక్ఫ్ చట్టాన్ని సవరించారు. ఈ సవరణ ప్రకారం వక్ఫ్ బోర్డుకు మరి కొన్ని అధికారాలు కల్పించారు. తర్వాత మరో దశాబ్దంన్నర కాలానికి 2013లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వక్ఫ్ చట్టాన్ని మళ్ళీ సవరించారు. ఈ ప్రకారం ఎవరి ఆస్తులనైనా స్వాధీనం చేసుకునేందుకు వక్ఫ్ బోర్డులకు అపరిమిత హక్కులు కల్పించారు. ఏ కోర్టులో సవాలు చేసినా చెల్లని విధంగా సవరణలు బలోపేతం చేశారు.

**వక్ఫ్ అధికారాలు - హక్కులు**
వక్ఫ్ అనేది ఇస్లామిక్ మత చట్టప్రకారం కొనసాగుతున్న ధార్మిక ఏర్పాటు . ఈ వక్ఫ్ చట్టం ప్రకారం దాదాపు 400 - 500 సంవత్సరాల క్రితం నాటి ఆస్తిని కూడా తమదే అని అధికారికంగా పొందవచ్చు. ఒక వివాదాస్పద లేదా సందేహాస్పద ఆస్తి తాలుకు యాజమాన్యంతో సంబంధం లేకుండా , ఆ ఆస్తి ఆ యజమాని నుంచి నేరుగా అల్లాకు బదిలీ చేయవచ్చు.ఈ విధంగా ఒక ఆస్తి అల్లాకు సంబంధించినదిగా నిర్ధారించబడితే ఇక దానికి ఎదురు లేదు.ఎందుకంటే వక్ఫ్ కు సంబంధించిన వివాదాల్లో కోర్టులు ...., అది ఎంతో కీలకమైతే తప్ప జోక్యం చేసుకోలేవు.వక్ఫ్ కు ఈ అత్యున్నత అధికారం కోసం సెక్షన్ 40 అమలులో ఉంది.

**వక్ఫ్ ఆక్రమణలు**
1.తమిళనాడు తిరుచ్చి సమీపంలో కావేరి నది దక్షిణ ఒడ్డున ఉన్న తిరుచెంతురై గ్రామాన్ని వక్ఫ్ బోర్డు గ్రామం మొత్తం తమదేనంటూ ప్రకటించడం జరిగింది. ఈ గ్రామంలో మానేందియవల్లి సమేత చంద్రశేఖర స్వామి ఆలయం ఉంది. చారిత్రక ఆధారాల ప్రకారం, ఈ ఆలయం 1,500 సంవత్సరాల పురాతనమైనది. తిరుచెంతురై గ్రామం చుట్టుపక్కల ఈ ఆలయం 369 ఎకరాల ఆస్తిని కలిగి ఉంది.ఈ క్రమంలో
ఇస్లాం మతం పుట్టకముందే అక్కడ గుడి నిర్మించబడి ఉన్నదని, అది వక్ఫ్ బోర్డుకు ఏ విధంగా సంబంధం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.
ముఖ్యంగా గ్రామానికి చెందిన రాజగోపాల్ అనే వ్యక్తి తన 1 ఎకరం 2 సెంట్ల భూమిని ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నించినప్పుడు ఈ విషయం బయటపడింది. అంటే వక్ఫ్ చట్టం ప్రకారం యాజమాన్యానికి తెలియకుండా ఆస్తిని స్వచ్ఛందంగా తమ ఆస్తిగా ప్రకటించుకోవచ్చు.లేదా బదిలీ చేసుకోవచ్చు.
2. తమిళనాడు రాష్ట్రం ఈరోడ్ జిల్లా సత్యమంగళంలోని కొమరపాళయం పంచాయతీలో ఉన్న అనంగకౌందన్ పుత్తూర్ గ్రామాన్ని 2023లో తమిళనాడు వక్ఫ్ బోర్డు ఆక్రమించుకుంది. ఈ గ్రామం అరుంధతియార్ కమ్యూనిటీ (షెడ్యూల్డ్ కులం)కి సంబంధించినది.. తమ ఇళ్ళు ఉన్న భూభాగం వక్ఫ్ బోర్డుకు చెందుతుందనే వాదనను అరుంధతియార్ కమ్యూనిటీ ఒప్పుకోవడం లేదు. వివాదం నడుస్తున్నది.
3. హర్యానా రాష్ట్రం యమునానగర్ జిల్లా జత్లానా గ్రామంలో ఉన్న సిక్కు దేవాలయం గురుద్వారాకు సంబందించిన భూమిని వక్ఫ్ ఆక్రమించింది. ఇక్కడ కూడా ప్రాచీన కాలం నుండి కూడా ఏ ముస్లిం రాజ్యం గాని మసీదు గాని ఉన్నట్లు చరిత్ర లేదు.
4. ముగ్లిసర (మొఘల్ సరాయ్) లో సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఉన్న స్థలాన్ని మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన కుమార్తెకు కానుకగా ఇచ్చాడని , ఆ కార్యాలయం ఉన్న స్థలాన్ని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించారు. సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ న్యాయపోరాటం చేయడంతో వక్ఫ్ బోర్డు వివాదాస్పద నిర్ణయాన్ని ఏప్రిల్ 2024లో రద్దు చేశారు.
5. లక్నోలో శ్రీరాముడి సోదరుడు లక్ష్మణుడు నిర్మించిన లక్ష్మణ్ తీలా స్థలాన్ని , తీలే వలీ మసీదుగా వక్ఫ్ బోర్డు ప్రకటించింది. ఈ విషయమై కోర్టులో దావా నడుస్తున్నది.
6. మహారాష్ట్ర కొల్హాపూర్ జిల్లా వాడనాగే గ్రామంలో మహాదేవ్ ఆలయం ఉన్నది . ఆలయ పరిధిలో ఉన్న భూములను దుకాణాలను వక్ఫ్ బోర్డు ఆక్రమించింది. గ్రామస్తులు 2024 మే 24న ఈ భూ ఆక్రమణను నిరసిస్తూ బంద్ పాటించారు .
7. మధురలోని శ్రీ కృష్ణ జన్మభూమి ది షాహి ఈద్గా యాజమాన్య హక్కులపై హిందూ ముస్లిం వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. పురాణ విశిష్టత ఉన్న ప్రదేశాలను వక్ఫ్ బోర్డు ఆక్రమణల నుండి కాపాడాల్సిన అవసరం ఉందని హిందూ పక్షం న్యాయపోరాటం చేస్తున్నది.
8. గుజరాత్ రాష్ట్రం ఉన్న ద్వారక క్లస్టర్‌లో ఎనిమిది చిన్న దీవులు ఉన్నాయి.ఈ దీవులలోని భూమి వక్ఫ్ బోర్డుకు చెందినదని వక్ఫ్ బోర్డు గుజరాత్ హైకోర్టు ని ఆశ్రయించింది. కాని వక్ఫ్ బోర్డు నివేదికను కోర్టు తిరస్కరించింది.
9. కర్ణాటక హుబ్లిలోని ఈద్గా మైదానంపై కొన్ని ఏండ్ల వరకు వివాదం కొనసాగింది. . ఇక్కడ జరిగే గణేశ చతుర్థి వేడుకలు కూడా నిలిపివేయబడ్డాయి.
వక్ఫ్ బోర్డు ఆ భూమిపై అధికారం తమదిగా వాదించింది.. ఇది ముస్లింలకు లీజుకు మాత్రమే ఇచ్చిన భూమిగా ప్రభుత్వం వాదించింది.
ఈ వివాదం నేపథ్యంలో సుప్రీంకోర్టు కలగజేసుకుని ది " ఈద్గా మైదానం హుబ్లి-ధార్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక ఆస్తి " అని తీర్పు ఇవ్వడంతో దీర్ఘకాలంగా ఉన్న యాజమాన్య వివాదానికి తెరపడింది.
10. కొల్హాపూర్‌లో రాజర్షి షాహు మహారాజ్ 1906లో స్థాపించిన మొహమ్మదీయ విద్యాసంస్థను, రఅందుకు సంబందించిన 3,500 కోట్ల విలువైన ఆస్తులను వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకుంది. విద్యాసంస్థకు వక్ఫ్ బోర్డుకు వివాదం కొనసాగుతున్నది.
చట్ట సవరణలు ..ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో కొన్ని సవరణలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ సవరణలు ఏమిటి? టూకిగా ది
1. ముస్లిం మతాన్ని ఆచరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌కు విరాళం ఇవ్వగలరు.
2. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతర సభ్యులు ఉంటారు.
3. సెక్షన్ 40 రద్దు చేయబడుతుంది,.
4.యాజమాన్యాన్ని కోర్టులో సవాలు చేయడానికి వీలు కల్పిస్తుంది.
5. జిల్లా మేజిస్ట్రేట్ కు బదులుగా రాష్ట్రానికి ప్రత్యేక అధికారాన్ని నియమిస్తారు.
6. కేంద్ర రాష్ట్రాలు వక్ఫ్ బోర్డులో స్త్రీలకు ప్రాతినిధ్యం కల్పించాలి.
7. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని కోర్టులో ప్రశ్నించవచ్చు.

**బలమైన ఆధారాలు ఉండాలి**
వక్ఫ్ బోర్డు ఏదైనా ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా భావించి ఆక్రమణకు పాల్పడితే అది వక్ఫ్ ఆస్తి కాదని నిరూపించాల్సిన బలమైన ఆధారాలు ఆస్తిదారుల వద్ద ఉండాలి.అప్పుడు న్యాయ పోరాటం చేయవచ్చు.
వక్ఫ్ బోర్డు ఏదైనా ఆస్తిని అల్లా పేరు మీదకి ట్రాన్స్ఫర్ చేసుకునే ముందు...ఆ విషయాన్ని సంబంధిత యాజమాన్యానికి తెలియజేసే సవరణ , ఆ ఆస్తి గతంలో ముస్లింల / ఇస్లామిక్ పరిధిలోనిదే అని నిరూపించే పత్రాలు లేదా శాసనాలు లేదా కైఫియత్తులు కచ్చితంగా ప్రదర్శించే సవరణ, జరిగి తీరాలి. ఈ సవరణలు వ్యక్తులకు, గ్రామాలకు, స్థలాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయి.

వ్యాసకర్త : తంగెళ్ళశ్రీదేవిరెడ్డి

భక్తి

## యుగయుగానికి ఓ రాముడు



పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు. ఇది తెలిసిన రాముడు మరణిద్దామనుకున్నాడు. "యమ! నువ్వు వచ్చి నన్ను వైకుంఠానికి తీసుకువెళ్ళు" అని కోరాడు. కానీ యముడు అయోధ్యకు వచ్చి రాముడిని తీసుకువెళ్లటానికి...యుగయుగానికి ఓ రాముడు
పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు. ఇది తెలిసిన రాముడు మరణిద్దామనుకున్నాడు. "యమ! నువ్వు వచ్చి నన్ను వైకుంఠానికి తీసుకువెళ్ళు" అని కోరాడు. కానీ యముడు అయోధ్యకు వచ్చి రాముడిని తీసుకువెళ్లటానికి ఇష్టపడలేదు. కారణం హనుమంతుడు. ఆయన ఎప్పుడూ అయోధ్యను, రాముడిని కాపలా కాస్తూ ఉంటాడు. ఇది రాముడికి తెలిసింది. యముడు రావాలంటే హనుమంతుడు అయోధ్యలో ఉండకూడదు.దీనికి రాముడు ఉపాయం ఆలోచించాడు. తన ఉంగరాన్ని తీసి తన మందిరంలోని ఒక చీలికలో పడేశాడు. హనుమను పిలిచి "ఉంగరం పడిపోయింది. సూక్ష్మ రూపంలో వెళ్లి తీసుకురా" అని ఆజ్ఞాపించాడు. హనుమ చిన్న కందిరీగలా మారి చీలికలో దూరాడు. ఆ చీలిక ఒక సొరంగంలా మారింది. ఆ సొరంగం నాగలోకానికి నేరుగా చేరింది. హనుమంతుడు నాగలోక రాజైన వాసుకి దగ్గరకు వెళ్లి "నా రాముడి ఉంగరం పడిపోయి నీ లోకానికి చేరింది. దానిని తీసుకువెళ్లటానికి వచ్చా" అన్నాడు. వాసుకి చిరునవ్వు నవ్వి హనుమంతుడిని నాగలోకం మధ్యలోకి తీసుకువెళ్లాడు. అక్కడ కొన్ని వేల ఉంగరాలు గుట్టగా ఉన్నాయి. "ఈ గుట్టలో రాముడి ఉంగరం పడి ఉంటుంది. వెతుకు" అన్నాడు. 'ఈ గుట్టలో రాముడి ఉంగరం ఎలా వెతికాలి?' అనుకుంటూ హనుమ గుట్టపైకి వెళ్లాడు. అక్కడ రాముడి ఉంగరం కనిపించింది. హనుమంతుడికి విపరీతమైన ఆనందం కలిగింది. ఆ ఉంగరాన్ని తీసుకొని.. మరో ఉంగరం వైపు చూశాడు. అది కూడా రాముడి ఉంగరమే! ఒక్కొక్కటి చూస్తుంటే- అన్నీ రాముడి ఉంగరాలే! హనుమంతుడికి ఏం చేయాలో తెలియలేదు. అప్పుడు వాసుకి- "హనుమ! నువ్వు చూస్తున్నది నిజమే. కానీ ఇదంతా ఒక మాయ. ఈ ప్రపంచం చావు- పుట్టుకలనే చక్రంలో తిరుగుతూ ఉంటుంది. ఒక సారి చక్రం తిరిగితే దానిని కల్పం అంటారు.ఒకో కల్పంలోను నాలుగు యుగాలు ఉంటాయి. ఇది త్రేతా యుగం. దీనిలో రాముడు అయోధ్యలో పుట్టాడు. ఆయన చేతి ఉంగరం జారి సర్పలోకానికి వచ్చింది. దానిని వెతుక్కుంటూ ఒక వానరం వచ్చింది. ఈ లోపులో భూమిపై రాముడు మరణిస్తాడు. ఇలాంటి లక్షల కల్పాలు తిరుగుతూ ఉంటాయి. గుట్టలో ఉన్న ఉంగరాలే దీనికి నిదర్శనం. ఇది ఎంత కాలం జరుగుతుందో నాకు తెలియదు.." అన్నాడు. అప్పుడు హనుమంతుడికి రాముడు తనను ఉంగరం వెతకమని ఎందుకు పంపాడో అర్థమయింది. రాముడు మరణిస్తాడు. ప్రపంచం అంతమయిపోతుంది. మళ్లీ కొత్త ప్రపంచం పుడుతుంది. దానిలో మళ్లీ రాముడు పుడతాడు. ఈ సృష్టి రహస్యం హనుమంతుడికి అర్థమయిన తర్వాత మనసుకు ప్రశాంతత కలిగింది.(కాలచక్రం మన భారతీయ తాత్విక చింతనలో ఒక ముఖ్యమైన అధ్యాయం. రాముడు ఒక ప్రాంతానికో.. ఒక ప్రాంత చరిత్రకో సంబంధించినవాడు కాదు. రాముడి పుట్టుపూర్వోత్రాలు కనుగొనటం కన్నా ఆ అవతారం వెనుకున్న తాత్విక చింతనను తెలియజేయటానికి ఈ కథను చెబుతారు.)

## ఫ్రైడ్ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు**


ఇడ్లీలు: నాలుగు, పల్లీలు, శనగపప్పు, మినుపపప్పు, బియ్యం, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, మిరియాలు: ఒక టీస్పూన్, కరివేపాకు: రెండు రెబ్బలు, ఎండుమిర్చి: నాలుగు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా, చాట్ మసాలా: పావు టీస్పూన్.

**తయారీ విధానం**

ఇడ్లీలను పొడవాటి ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోయాలి. బాగా వేడయ్యాక ఇడ్లీ ముక్కలను రంగు మారే వరకు వేయించాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి పల్లీలు, శనగపప్పు, ఎండు మిర్చి, బియ్యం, ధనియాలు, మిరియాలు, కరివేపాకు వేయించాలి. చల్లారిన తర్వాత అన్నిటినీ మిక్సీలో వేసి తగినంత ఉప్పు కలిపి మెత్తగా పొడి చేసుకోవాలి. వేయించిన ఇడ్లీ ముక్కలను ఒక గిన్నెలో కుమ్మరించి పైనుంచి పప్పుల పొడి, చాట్ మసాలా వేసి కలిపితే ఫ్రైడ్ ఇడ్లీ సిద్ధం.

# వనాన్ని కాపాడుకుందాం





మా భూములు మాకేనని హెచ్‌సీయూ విద్యార్థులు మర్లబడ్డారు. పోలీసులు లాఠీలతో విరుచుకుపడుతున్నారు. బంతిని ఎంత బలంగా తన్నితే అంతెత్తుకు లేచినట్టేఎంతటి నిర్బంధం ప్రయోగిస్తే.. అంతకంతా ప్రతిఘటిస్తున్నది తెలంగాణ. ప్రకృతి వైవిధ్యం, జీవవైవిధ్యం ఉన్న కంచె గచ్చిబౌలి వనాన్ని కాపాడుకుందాం అంటున్నారు విశ్రాంత ప్రొఫెసర్, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత ప్రొఫెసర్ శాంతా సిన్హా. ఆ నేల, ఆ అడవి విశేషాలు, ఆ కానతో అక్కడి ప్రజలకు ఉన్న అనుబంధాన్ని ఇలా పంచుకున్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నేచర్ క్లబ్ ఉండేది. ఇంగ్లిష్ ప్రొఫెసర్ సుధాకర్ మరాఠే దానిని ప్రారంభించారు. ఈ క్లబ్ తరఫున నెలనెలా ఒక న్యూస్ లెటర్ వచ్చేది. చేతితో రాసిన ఆ న్యూస్ లెటర్‌లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఉన్న వృక్ష జాతులు, చేపలు, తాబేళ్లు, కీటకాలు, జంతువులు, పాములు, పక్షులు, వలస పక్షుల గురించి చాలా ఆసక్తిగా రాసేవారు. చీమల నుంచి దుప్పుల దాకా ఎన్నో రకాల జంతువుల గురించి అందులో ఆయన చక్కగా తెలియజేసేవారు. అవన్నీ చదువుతుంటే ఇవన్నీ చూడాల్సిందేననే ఆసక్తి కలిగేది. నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో నెలనెలా నేచర్ వాక్ ఉండేది. మా పిల్లల్ని వెంటబెట్టుకుని నేచర్ వాక్‌కి వెళ్లేది. చాలామంది ఉద్యోగులు, వాళ్ల పిల్లల్ని తీసుకుని వచ్చేవాళ్లు. స్టూడెంట్స్ కూడా జాయిన్ అయ్యేవాళ్లు. అందరం అక్కడ ఆహ్లాదంగా తిరుగుతూ రకరకాల చెట్ల గురించి తెలుసుకున్నాం. రకరకాల పక్షుల్ని గమనించాం. ఆ రోజుల్లో జరిగిన బర్డ్ వాచ్‌లో యాభై తొమ్మిది రకాల పక్షుల్ని గుర్తించాం. అందులో వలస పక్షులూ ఉన్నాయి. ఆ తర్వాత కాలంలో అక్కడ ఎనభై రకాల పక్షులు ఉంటున్నట్టుగా తేలింది. బర్డ్ వాచ్‌కి వెళ్లడం వల్ల పక్షుల్ని లెక్కగట్టడం అలవాటైంది.

**వెట్టి చాకిరికి విముక్తి**

హైదరాబాద్ విశ్వవిద్యాలయం చుట్టుపక్కల గ్రామాల్లో ఒకప్పుడు కట్టు బానిసత్వం ఉండేది. ముఖ్యంగా దళితులు, కొంతమంది ఇతర కులాల పేదలు జీతం చేసేవాళ్లు. వాళ్లకు రోజుకు అయిదు రూపాయల కూలీ వచ్చేది. ఇది చాలా తక్కువ మొత్తం. వాళ్లు ఆ పని కాదని వేరే పనికి పోలేరు. చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి, అది తీరేదాకా యజమాని పని చేయించుకునేవాడు. స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు. దానికి వ్యతిరేకంగా ఉన్న కట్టుబానిసత్వాన్ని ప్రభుత్వం నిషేధించింది. అలా పని చేయించుకోవడం నేరం. అయినా గ్రామాల్లో ఆ అమానుషం అమలవుతూనే ఉండేది. ఆ సందర్భంలోనే శ్రామికుల్లో చైతన్యం పెంపొందించేందుకు హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో శ్రామిక్ విద్యాపీఠం ఏర్పాటైంది. దానికి నన్ను డైరెక్టర్‌గా నియమించారు. అప్పుడు హెచ్‌సీయూ చుట్టుపక్కల ఉండే అయిదారు గ్రామాల్లో ఎంతమంది జీతగాళ్లు (కట్టు బానిసలు) ఉన్నారో సర్వే చేశాం. వాళ్లకు చట్టాల గురించి అవగాహన కల్పించాం. మేమింక జీతాలు చేయమని వాళ్లంతా ఒక్కటయ్యారు. జీతం (కట్టు బానిసత్వం) నుంచి విముక్తి కల్పించాలని వాళ్లందరితో కలెక్టర్‌కి దరఖాస్తు చేయించాం. ఈ చట్టం ద్వారా జీతం నుంచి విముక్తితోపాటు అప్పు కూడా రద్దయిపోయింది. అలా విముక్తి పొందిన దళితులకు ఊళ్లో ఉపాధి లేకుండా చేశారు. వాళ్లకే కాదు ఆ కుటుంబాల ఆడవాళ్లను పొలం పనుల్లో పెట్టుకోవట్లేదని తెలిసింది. ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆ మహిళల్ని కలిశాం. వాళ్లకు ఉపాధి కల్పించడం గురించి మాట్లాడుతుంటే.. 'అమ్మా.. యూనివర్సిటీలో గడ్డి ఉంది. ఆ గడ్డిని అమ్ముకుని బతుకుతాం' అని అడిగారు.

**అరుదైన గడ్డికి అడ్డా..**

ఊరి జనం చెప్పిన జాడల్లో గడ్డిని చూసి ఆశ్చర్యపోయాం. ఆరు అడుగుల పొడవైన గడ్డి ఉంది. దాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకుపోయి 'ఈ గడ్డి విలువేమిటి? ఇందులో ఏముంటాయి?' అని చెప్పమన్నాం. 'ఇది చాలా శ్రేష్ఠమైన గడ్డి. ఆసియాలోనే ఇలాంటి గడ్డి దొరకడం అరుదు. దక్కన్ పీఠభూమిలో తప్ప మరెక్కడా లేని ఈ గడ్డిలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. గుర్రాలు దీనిని ఇష్టంగా తింటాయి' అని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిపోర్ట్ ఇచ్చింది. ఈ గడ్డిని ఎక్కడ అమ్మాలి? ఎవరు కొంటారనే సందేహాలొచ్చాయి. గుర్రాలను పెంచేవాళ్లు ఎక్కడెక్కడున్నారో ఆరా తీశాం. వాళ్లకు గడ్డిని అమ్మేందుకు మహిళలు లేబర్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాం. దీని ద్వారా గడ్డి అమ్ముకున్నారు. చుట్టుపక్కల దళిత మహిళలతోపాటు మరికొంతమందికి ఉపాధి లభించింది. మూడేండ్ల తర్వాత నా పదవీ కాలం ముగిసింది. ఆ తర్వాత కూడా యూనివర్సిటీ పేదలకు అన్నం పెట్టింది.

**పాలకులు మారాలి**

ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజలదే. అది ప్రజలకే ఉపయోగపడాలి. వందల ఏండ్ల నుంచి ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ సంస్థలే ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ఇది మనదేశంలో కొనసాగుతున్న సంప్రదాయం. భూమి సరుకు కాదు, వనరు. భూమిని ఎవరూ తయారు చేయలేరు, పెంచలేరు. పరిమితమైన వనరును బాధ్యతగా ఉపయోగించాలి. ప్రభుత్వ స్థలాల్లో చేపట్టే అభివృద్ధి అందరికీ అందుబాటులో ఉండేదై ఉండాలి. ప్రభుత్వాలకు ఆదాయం లేకుంటే ప్రజల భూమిని అమ్ముతామనడం తప్పు. ఆదాయం కావాలంటే ఉత్పత్తిని పెంచాలి. చట్ట సభల్లో నిధుల ఖర్చు కోసం చర్చించినంత సమయం కూడా భూముల వినియోగం కోసం చర్చ జరగట్లేదు. ఇది మన వ్యవస్థలోని లోపం. ఇప్పటికే హైదరాబాద్ ఎన్నో సహజ వనరుల్ని కోల్పోయింది. అడవులు, చెరువులు పోయాయి. రేపటి తరాల కోసం ఉన్నవాటినైనా కాపాడుకోవాలి. వీటిని కాపాడేలా నగర ప్రణాళిక ఉండాలి. అంతేకానీ సహజ వనరుల్ని నాశనం చేసేలా ఉండకూడదు.

యూనివర్సిటీ విద్యాబోధనకు, జ్ఞాన వికాసానికి దోహదపడే ప్రజల సంస్థ. ఇది మేధావులను తయారుచేసే కేంద్రం. ఇక్కడున్న భూమి ప్రజలకే ఉపయోగపడాలి. ఇక్కడ అసంఖ్యాకమైన జీవజాతులు ఉన్నాయి. ముఖ్యంగా వాటి గురించి సర్వే చేయాలి. వాటిని కాపాడుకోవాలి. ప్రభుత్వాలు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాల ప్రయోజనాల కోసం పనిచేసేలా చట్టాల్లో మార్పులు చేయాలి. అభివృద్ధి పేరుతో సహజ వనరుల్ని బలిపెట్టవద్దు. ఈ తప్పు చేస్తున్నవాళ్లకు అది తప్పని కూడా తెలియట్లేదు. దూరదృష్టి లోపించింది. సేవ్ హెచ్‌సీయూ.

**సాంస్కృతిక బంధానికి అడ్డుగోడ**

హైదరాబాద్ యూనివర్సిటీ ఏర్పాటు కాకముందు ఆ భూమి స్థానిక ప్రజలకు జీవనోపాధి కల్పించేది. అడవిలో కట్టెలు ఏరుకునేవాళ్లు. బర్లను, మేకలను, గొర్రెల మందలను మేపేవాళ్లు. అందులో చాలా చెరువులు ఉన్నాయి. గ్రామదేవత దగ్గర ఏడాదికోసారి జాతర జరుపుకొనేవాళ్లు. ఆ జాతరకు ఊరిజనంతోపాటు ఆడబిడ్డలు, బంధువులు ఎక్కడెక్కడి నుంచో వచ్చేవాళ్లు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఏర్పాటు వల్ల రెండు వేల మూడు వందల ఎకరాల విస్తీర్ణంలోని అడవికి, నల్లగండ్ల, వట్టినాగులపల్లి, గోపనపల్లి మరికొన్ని ఊళ్లకు మధ్య అడ్డుగోడ ఏర్పాటైంది. దానివల్ల వాళ్లు ఉపాధి కోల్పోయారు. అంతటితో ఆ అడవితో ఉన్న సాంస్కృతిక అనుబంధం తెగిపోయింది.

## ముందే పసిగడదాం..



మహిళల్లో హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. ప్రారంభంలోనే లక్షణాలు బయటపడుతున్నా.. వాటిని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. అయితే.. మహిళల్లో గుండె జబ్బుల ముప్పును ముందుగానే పసిగట్టొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో స్పందిస్తే.. ఆకస్మిక మరణాల నుంచి బయటపడొచ్చనీ అంటున్నారు.

కడుపులో అసౌకర్యం: చాలామంది మహిళలు గుండెజబ్బు లక్షణాలను జీర్ణ సమస్యలుగా పొరబడుతుంటారు. వికారంగా ఉండటం, వాంతులు, ఛాతీలో మంటను గ్యాస్, అల్సర్‌గా భావిస్తారు. అయితే, ఇలా కడుపులో అసౌకర్యంగా ఉండటం కూడా గుండె సమస్యకు సంకేతమే!

చల్లని చెమటలు: ఎలాంటి శారీరక శ్రమ లేకపోయినా.. కొందరిలో అకస్మాత్తుగా చల్లని చెమటలు పడుతుంటాయి. కానీ, చాలామంది దీనిని వేడి ఆవిర్లు, ఆందోళనతో వచ్చే చెమటగా భావిస్తుంటారు. గుండెపోటు వచ్చేముందు చల్లని చెమటలు పడుతుంటాయి.

శరీర భాగాల్లో నొప్పి: గుండెనొప్పి ఎప్పుడూ ఛాతీలోనే రాదు. మహిళల్లో ఎక్కువగా మెడ, దవడ, వీపు పైభాగంలో, భుజాలలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కానీ, చాలామంది కండరాల ఒత్తిడిగా భావిస్తుంటారు. చికిత్సలో నిర్లక్ష్యం చేస్తుంటారు.

శ్వాస ఆడకపోవడం: తేలికపాటి శ్రమ చేసినా.. కొందరిలో శ్వాస ఆడదు. ఈ సమస్యను ఆందోళన, శ్వాసకోశ సమస్యగా పొరపాటు పడుతుంటారు. వైద్య సేవలకు నిరాకరిస్తారు. ఇదికూడా గుండె సమస్యకు సంకేతమే!

తలతిరగడం: బలహీనంగా ఉండటం, తల తిరగడం, స్పృహ కోల్పోతున్నట్లు అనిపించడం కూడా గుండె సమస్యను సూచిస్తుంది. సరిగ్గా తినకపోయినా ఇలాంటి సమస్యలే కనిపిస్తాయని అనుకుంటారు.

కాళ్లలో వాపులు: కాళ్లు, చీలమండలు, పాదాలలో వాపు వస్తే.. మధుమేహం, గాయాలుగా భావిస్తారు. కానీ, గుండె రక్తాన్ని సమర్థంగా పంప్ చేయకపోయినా.. ఇలా కాళ్లలో వాపు వస్తుంది.

అలసట: కొందరు చీటికీమాటికీ అలసిపోతుంటారు. దాన్ని నిస్సత్తువగా పొరబడుతుంటారు. కానీ, తగినంత విశ్రాంతి దొరికినా శరీరం అలసిపోతున్నదంటే.. అంతర్లీనంగా మీ గుండె సమస్యల్లో ఉన్నట్లే! అలాంటివారు గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిందే!

# లైంగిక శక్తిని పెంచే దొండకాయ కూర!



పాక శాస్త్రవేత్త క్షేమశర్మ కూరగాయల్లో రెండో స్థానాన్ని బింబీఫలం... అంటే దొండకాయకు ఇచ్చాడు. మనం కూడా వంకాయ తరువాత అంతటి ప్రాముఖ్యతని దొండకాయకే ఇస్తాం. ఆరోగ్యం విషయంలో వంకాయంటే కొందరికి భయం ఉండవచ్చు... పడుతుందో పడదో అని! కానీ, దొండకాయతో **అలాంటి భయం ఎవరికీ ఉండదు.**

**బింబీ ఫలం స్వాదు శీతం రక్తపిత్తప్రణాశనం!**
**స్తంభనం లేఖనం చాతివిబంధాధ్మానకారకమ్!!**

అంటే దొండకాయ వల్ల ఎటువంటి హాని ఉండదని ఈ శ్లోకార్థం. లేత దొండకాయల్నే కూరకి ఎంచుకోండి. ఉప్పు కలిపిన నీళ్లలో కొద్దిసేపు నానబెట్టి, బాగా కడగండి. పొడి వస్త్రంతో తుడిచాకే ముక్కలు తరగండి. చక్రాల్లా, నిలువుగా, చిన్నచిన్న ముక్కల్లా... కూర వండే తీరునుబట్టి దొండను ఎలాగైనా తరగొచ్చు. అలా తరిగిన ముక్కల్ని ఉప్పు వేసి పిండితే అందులో నీరు పోయి, కూర పొడిపొడిగా ఉంటుంది. నీటిని తీసేయటం అనేది తప్పనిసరేమీ కాదు. నేతిలోనో, నూనెలోనో వేయించేటప్పుడు నీటిని పిండిన ముక్కలైతే నూనెని పీల్చకుండా, మెత్తగా తినడానికి అనుకూలంగా ఉంటాయి. పిండకుండా వేయిస్తే నూనె పీలుస్తాయి. గట్టి చెక్కల్లా ఉంటాయి. ఇలాంటి ఇంకొన్ని కూరలు ఎలా చేయాలో చూద్దాం...

**ఇంగువ- మిరియాలతో కూర...**

బాండీలో కాగుతున్న నూనెలో కొద్దిగా ఇంగువనీ, లేత దొండ ముక్కల్ని వేసి దోరగా పైపైన వేగనివ్వండి. నల్లగా మాడేలా వేగితే అది అనారోగ్యకరం. బ్లాటింగ్ పేపర్ లేదా టిష్యూ పేపర్ మీద ఈ ముక్కలుంచి నూనెని తుడిచేస్తే మరీ మంచిది. ఈ ముక్కల్ని మళ్లీ బాండీలోకి తీసుకుని కొద్దిగా నెయ్యి వేసి, మిరియాల పొడి, ఉప్పు ఈ ముక్కల మీద చల్లి, తేలికగా వేయించి దించేయండి. ఇలా వండిన దొండకాయ వేపుడు కూర జీర్ణ శక్తిని పెంచుతుంది. ఏ కూరగాయనైనా దానికి మించిన ఉష్ణోగ్రత ఇచ్చి వేయించినా, ఉడికించినా అది హానికరం అవుతుందని, సన్న సెగన తేలికగా వండాలని గుర్తుంచుకోవాలి.

**మజ్జిగతో ముద్ద కూర...**

ఒక చిన్న కప్పులోకి వేడివేడి నెయ్యి తీసుకుని, అందులో ఒక్కొక్క దొండకాయని రెండుమూడుసార్లు ముంచి తీయండి. బాండీలోకి ఈ నేతి దొండకాయల్ని తీసుకుని, సన్న సెగన కలియబెడుతూ పైపైన వేగనివ్వండి. మూడు వంతులు వేగిన తరువాత మీకు కావలసిన సుగంధ ద్రవ్యాలు, సైంధవ లవణం తగు మోతాదులో కలిపి మరికొద్దిసేపు వేయించండి. ఇప్పుడు చక్కగా చిలికిన చిక్కటి మజ్జిగని ఈ ముక్కలు మునిగేవరకూ పోసి, తడి ఆరేదాకా ఉడకనివ్వండి. ముద్ద కూరలాగా దగ్గరకు వచ్చాక కొత్తిమీర వగైరా కలిపి పొయ్యి మీద నుంచి దించేయండి. ఇలా చేసిన దొండ కాయకూర జాఠరాగ్నిని పెంచుతుందన్నాడు క్షేమశర్మ.

**దొండకాయ పెరుగుపచ్చడి...**

వంకాయతో బజ్జీ పెరుగు పచ్చడి చేసుకున్నట్టే లేత దొండకాయతోనూ చేసుకోవచ్చు. దొండకాయల తల, తోక భాగాలు తరిగి, నూనె లేదా నెయ్యి పట్టించి 'అంగారభర్జితం బింబీఫలం'... అంటే ఈ దొండకాయల్ని నిప్పుల మీద లేదా గ్రిల్ సాయంతో గ్యాసు పొయ్యి మంట మీద ఉంచి, మరీ నల్లగా మాడకుండా లోపలి భాగం సమంగా ఉడికేలా తిప్పుతూ కాల్చండి. ఉడికిన తరువాత మెత్తగా నూరి, పెరుగులో ఉంచి తగినంత ఉప్పు, కొత్తిమీర, ఆవపిండి వగైరా కలిపి, ఇంగువ తాలింపు పెట్టిన కమ్మని పెరుగు పచ్చడి జీర్ణశక్తిని పెంచుతుంది. అమీబియాసిస్ లాంటి వ్యాధులు, అల్సర్లతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది.

నిప్పుల మీద కాల్చే అవసరం లేకుండా దొండకాయ ముక్కల్ని ఉప్పు కలిపిన నీళ్లలో ఉడికించి, పెరుగులో కలిపి కొద్దిగా ఆవపిండి, కొత్తిమీర వగైరా చేర్చి, ఇంగువ తాలింపు పెట్టిన పెరుగు పచ్చడి కూడా కమ్మగా ఉంటుంది. పై గుణాలనే కలిగి ఉంటుంది. దొండకాయ కూరకు నెయ్యి, ఇంగువ, పెరుగు... ఈ మూడూ ఆరోగ్యదాయక సహచరులు.

దొండకాయ చాలా రుచిగా ఉంటుంది. చలవనిస్తుంది. రక్తస్రావం అయ్యే జబ్బుల్లో తప్పనిసరిగా తినదగిన ఔషధం. పురుషుల్లో లైంగిక శక్తిని పెంచుతుంది. దీనికి లేఖనం (జిడ్డుని తొలగించే) గుణం ఉంది. అంటే, రక్తనాళాల్లో కొవ్వు పేరకుండా చేస్తుంది. గుండె జబ్బులున్నవారు, బీపీ, మధుమేహం వ్యాధులున్నవారికి మేలు చేస్తుంది. అతిగా తింటే విరేచనాన్ని బంధిస్తుంది... ఉబ్బరాన్ని కలిగిస్తుందని క్షేమశర్మ హెచ్చరించాడు. చింతపండు, అల్లంవెల్లుల్లి మసాలాలు లేకుండా క్షేమశర్మ చెప్పిన పద్ధతిలో దొండకాయల్ని వండుకుంటే ఉబ్బరంలాంటి చెడు కలగకుండా ఉంటుంది.

# నేను సగం.. నువ్వు సగం!



ఆభరణాలు ధరించడంలో అందం ఉంది, ఆనందమూ ఉంది. స్నేహితులు, ప్రేమికులు, భార్యాభర్తలు, తల్లీకొడుకులు, తండ్రీకూతుళ్లు.. ఒక్కో బంధానిది ఓ ప్రత్యేకత. ఆ అనుబంధంతో ముడిపడిన జ్ఞాపకాలను ఆభరణాలుగా మలుచుకుంటున్నారు చాలామంది. ఈ నగలు ఫ్రెండ్స్ జువెలరీ, కపుల్ జువెలరీ, బెస్టీ జువెలరీ పేరున అలరిస్తున్నాయి.

పెండ్లి, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా రకరకాల కారణాలతో స్నేహితులు, తోబుట్టువులు, ప్రేమికులు, కొన్నిసార్లు దంపతులు కూడా దూరంగా బతకాల్సి వస్తున్నది. 'భౌతికంగా మనమధ్య ఎడబాటు అనివార్యమైనా, మానసికంగా మాత్రం అతిదగ్గరగా ఉంటున్నాం' అని చాటుకోవడానికి 'సగం..సగం' తరహా నగలను ఎంచుకుంటున్నారు చాలామంది. నువ్వు సగం, నేను సగం.. అన్న విషయాన్ని ప్రతీకాత్మకంగా చాటుకోవడానికి ఒకే నగను రెండు ముక్కలుగా చేసుకుని.. చెరొకటి ధరిస్తున్నారు. పేర్లు, పదాల లాకెట్స్ కూడా వస్తున్నాయి.

సీతాకోక చిలుక, తాళంచెవి, పూలు, ఆకులు.. ఇలా రకరకాల డిజైన్లతో పెండెంట్లు వస్తున్నాయి. ఎన్ని ఉన్నా ఈ జువెలరీలో హృదయాకారానిదే హవా. స్నేహితులంటే ఇద్దరే కాకపోవచ్చు. ముగ్గురు, నలుగురు కూడా ఉండవచ్చు. ఆ మిత్రబృందం కోసం కూడా అందమైన పెండెంట్లు లభిస్తున్నాయి. ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, గాజుల్లోనూ ఈ చిహ్నాలు ఒదిగిపోతున్నాయి. బంగారం, వెండి, ప్లాటినం వంటి ఖరీదైన లోహాల్లోనే కాదు, ఈతరానికి నప్పేలా.. త్రెడ్, ఫ్యాబ్రిక్, లైట్‌వెయిట్, వన్‌గ్రామ్ గోల్డ్ వంటి వాటిలోనూ అందుబాటులో ఉన్నాయి.. ఫిఫ్టీ ఫిఫ్టీ ఆభరణాలు.



## ముడతలు పోవడానికి మార్గమిదే!



35 ఏళ్ల వయసు నుంచి ముఖం మీద గీతలు ఏర్పడడం సహజం. చర్మాన్ని బిగుతుగా ఉంచే చర్మం అడుగున కొల్లాజెన్ ఈ వయసు నుంచి తరిగిపోతూ ఉంటుంది. దీన్ని శరీరం స్వతఃసిద్ధంగా తయారు చేసుకునే సామర్థ్యాన్ని కోల్పోతుంది. కాబట్టి చర్మం మీద సన్నని గీతలు, ముడతలు లాంటి వయసు పైబడే ఛాయలు కనిపించడం మొదలవుతుంది. ఇలాంటి సందర్భాల్లో కొల్లాజెన్ సప్లిమెంట్స్‌ను వాడుకోవచ్చు. ఇవి పౌడర్, ద్రవ రూపంలో ఉంటాయి. అయితే నిజానికి ఇవి కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయే తప్ప స్వచ్ఛమైన కొల్లాజెన్స్ కావు. వీటిని ఆహారంతో లేదా పానీయాలతో కలుపుకుని తీసుకోవచ్చు. ఇలా రోజుకు ఐదు గ్రాముల కొల్లాజెన్ తీసుకుంటే సరిపోతుంది. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న కొల్లాజెన్ సప్లిమెంట్స్ అన్నీ జంతు ఆధారితమైనవే! వృక్షసంబంధ కొల్లాజెన్లు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయి. ఈ కొల్లాజెన్ సప్లిమెంట్లలో అదనంగా జింక్, విటమిన్ సి కూడా ఉంటాయి కాబట్టి చర్మ పోషణకు కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే కొల్లాజెన్ సప్లిమెంట్లు కేవలం చర్మానికే కాదు వెంట్రుకలకూ, కీళ్లకూ కూడా ఎంతో మేలు చేస్తాయి.

**ఆహారం ద్వారా...**

కొల్లాజెన్ సప్లిమెంట్లతో పాటు, చికెన్, చేపలు, గుడ్లు, బోన్ బ్రాత్, నట్స్, బెర్రీలు, వెల్లుల్లి, బీన్స్, బెల్ పెప్పర్స్ కూడా కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడతాయి. కాబట్టి వాటిని కూడా ఆహారంలో చేర్చుకుంటూ ఉండాలి. వీటితో పాటు కొల్లాజెన్ పౌడర్‌ను 35 ఏళ్ల వయసు నుంచే తీసుకోవడం మొదలుపెట్టాలి. అలాగే ఈ పౌడర్లను కొన్ని నెలల పాటు వాడుకుని తర్వాత కొంత కాలం పాటు యాంటీఆక్సిడెంట్లు వాడుకోవచ్చు. లేదంటే ప్రతి రోజూ క్రమం తప్పకుండా 6 నెలల పాటు కొల్లాజెన్ పౌడర్లను వాడుకుని, ఆ తర్వాత వారానికి రెండు సార్లు చొప్పున వాడుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా ఓవర్‌డోస్ సమస్యను అరికట్టవచ్చు. ఈ కొల్లాజెన్ పౌడర్లను 35 ఏళ్లు పైబడిన వాళ్లు కూడా వాడుకోవచ్చు.

# ఇలా చేస్తే ఇంట్లోకి బల్లులు రావు..!



సాధారణంగా కిటికీలు, వెంటిలేటర్ల నుంచి బల్లులు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. వీటిని సులువుగా బయటికి పంపేందుకు నిపుణులు ఈ చిట్కాలు చెబుతున్నారు.

బల్లి ఉన్న గదిలో కొన్ని వెల్లుల్లి రెబ్బలు లేదా సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలను ఓ గిన్నెలో వేసి ఉంచితే వాటి ఘాటుకి బల్లులు బయటికి వెళ్లిపోతాయి.

గిన్నెలో పది నుంచి పన్నెండు మిరియాలు వేసి అవి మునిగేదాకా నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో పోసి బల్లులు ఉన్నచోట పిచికారీ చేస్తే బల్లులు వెళ్లిపోతాయి.

ఒక గిన్నెలో రెండు చెంచాల కాఫీ పొడి, కొద్దిగా పొగాకు వేసి కొన్ని నీళ్ల చుక్కలు చల్లి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేసి గది మూలల్లో ఉంచితే బల్లులు వెళ్లిపోతాయి. మళ్లీ రావు

కలరా వుండలను ఇంట్లో అక్కడక్కడ ఉంచితే వాటి వాసనకు బల్లులు వెళ్లిపోతాయి.

ఇంట్లో బూజులు లేకుండా తరచూ శుభ్రం చేసుకుంటూ ఉంటే బల్లులు రావు.




## భద్రతా వలయంలో రామేశ్వరం..

**చెన్నై- నవభూమి:** రామనాథపురం జిల్లాలోని రామేశ్వరం కేంద్ర బలగాల భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. క్షేత్రస్థాయి ప్రాంతాలను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధీనంలోకి తీసుకుంది. ఈ నెల 6వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరం రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. రామేశ్వరం-మండపం ప్రాంతాలను కలుపుతూ సముద్రంలో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు.ఆ తర్వాత రామేశ్వరంలోని రామనాథ స్వామివారిని దర్శించుకుంటారు. ఆ తరువాత బస్టాండు సమీపంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. సుమారు 3 గంటల పాటు ఆయన రామేశ్వరంలోనే గడపన్నారు. ఇందుకోసం స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి భద్రతా విభాగం అధికారులు ముందుగా రామేశ్వరానికి చేరుకుని, ప్రధాని పాల్గొనే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే, ప్రధాని ప్రయాణించే మార్గాల్లో చేపట్టాల్సిన అదనపు భద్రతపై పోలీస్ ఉన్నతాధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఎస్పీ సతీష్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్ మనోహరన్, ప్రజాపనులశాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రధాని ప్రత్యేక భద్రతా విభాగం అధికారులు గురువారం అన్ని విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మరోవైపు గురువారం నుంచే రామేశ్వరం ప్రాంతం ప్రధాని భద్రతా విభాగం అధికారుల కనుసన్నుల్లోకి వెళ్లిపోయింది. రామేశ్వరంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ బస్టాండు వద్ద నిర్మించిన వేదికను బాంబు స్క్వాడ్ తనిఖీ చేసింది. ప్రధాని వచ్చి వెళ్ళే రహదారి మార్గంలో సుమారు 20 కిలోమీటర్ల మేర రోడ్డుకిరువైపులా బారికేడ్లను అమర్చారు.

## ట్రంప్ సుంకాలు.. అమెరికా కుబేరుల సంపద ఆవిరి!



**అమెరికా-నవభూమి:**అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సుంకాల సెగ మొదటగా అగ్రరాజ్య కుబేరులకే తగిలింది. అక్కడి టాప్ 500 మంది బిలియనీర్ల సంపదలో ఏకంగా 208 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయాయి. ట్రంప్ సుంకాల ఎఫెక్ట్ అత్యధికంగా మెటా, ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జకర్‌బర్గ్ మీద పడింది. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ సంపద కూడా భారీ స్థాయిలో కరిగిపోయింది.అమెరికా అపరకుబేరుల సంపద సూచీ బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్.. గత 13 ఏళ్లల్లో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో భారీగా పతనమైంది. సుంకాల దెబ్బకు అపరకుబేరులు తమ సంపద కోల్పోవడంతో సూచీలోనూ ఈ తిరోగమనం ప్రతిఫలించింది.

అమెరికా మీడియా కథనాల ప్రకారం మార్క్ జకర్‌బర్గ్ ఏకంగా 17.9 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపద కోల్పోయి ఈ జాబితాలో తొలి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ సంపద విలువ 9 శాతం మేర పతనమైంది. ఆయన ఏకంగా 15.9 బిలియన్ డాలర్ల సంపద కోల్పోయారు. ట్రంప్‌కు సలహాదారు, స్నేహితుడు అయిన మస్క్ కూడా 11 బిలియన్ డాలర్ల సంపద కోల్పోయారు. టెస్లా షేర్లు ఏకంగా 5.5 శాతం మేర పతనమయ్యాయి.మైఖేల్ డెల్ (9.53 బిలియన్ డాలర్లు), లారీ ఎల్లిసన్ (8.1 బిలియన్ డాలర్లు), జెన్సెన్ హువాంగ్ (7.36 మిలియన్లు), లారీ పేజ్ ( 4.79 బిలియన్లు), సెర్గీ బ్రిన్ (4.46 బిలియన్లు), థామస్ పీటర్ఫీ (4.06 బిలియన్లు) భారీ నష్టాలను మూటగట్టుకున్నారు. అమెరికా కుబేరుల తరువాత ఆ స్థాయిలో నష్టపోయిన విదేశీ బిలియనీర్‌గా ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్ట్ ఆర్నాల్ట్ నిలిచారు. బెర్నార్డ్‌కు చెందిన ఎల్‌వీఎమ్‌హెచ్ సంస్థకు చెందిన పలు లగ్జరీ బ్రాండ్స్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే. యూరోపియన్ యూనియన్‌పై కూడా ట్రంప్ 20 శాతం సుంకాలు విధించడం అక్కడి వ్యాపార వర్గాలకు భారీ కుదుపునిచ్చింది.అయితే, వాణిజ్య వ్యవహారాల్లో అమెరికాతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కొన్ని దేశాలపై అత్యధిక పన్నులు విధిస్తున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు. ఈ జాబితాలో నెం.1 స్థానంలో ఉన్న చైనాపై తాజాగా 34 శాతం అదనపు టారిఫ్ విధించారు. దీంతో, చైనాపై మొత్తం సుంకాల భారం 54 శాతానికి చేరింది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్‌దార్లకు బ్యాడ్ న్యూస్




ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీని ఇప్పుడు బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకులు సదరు వడ్డీ రేట్లను సవరించాయి. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చేశాయి కూడా. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి తీసుకురాగా, ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసి చేతులు దులుపుకుంది. 2023 ఏప్రిల్ నుంచి 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను ఎస్బీఐ అందించేది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ సమావేశం 2025 ఏప్రిల్ 7-9 తేదీల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెపో రేటు మరికొంత తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో, మూడు ప్రముఖ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ, యెస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించాయి. ఏప్రిల్ 3, 2025 నాటికి, ఈ బ్యాంకులు కొన్ని నిర్దిష్ట గడువులపై వడ్డీ రేట్లను 25 నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు (1 బేసిస్ పాయింట్ = 0.01 శాతం) తగ్గించినట్లు ప్రకటించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండు ఎంపిక చేసిన కాలవ్యవధుల డపాజిట్లపై ఎఫ్‌డీ రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డీపై 40 బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7 శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది.

## ఐటీ కుదేల్.. ఫార్మా జిగేల్




**ముంబై- నవభూమి:** ట్రంప్ పరస్పర సుంకాలు భారత స్టాక్ మార్కెట్‌పై మిశ్రమ ప్రభావం చూపాయి. ఔషధాలకు ఈ సుంకాల నుంచి మినహాయింపునివ్వడంతో ఫార్మా రంగ షేర్లు భారీగా పుంజుకోగా.. సుంకాల కారణంగా అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చని, వాణిజ్య యుద్ధాలకు దారితీయవచ్చని, అది దేశీయ ఐటీ కంపెనీల ఆదాయాలకు ప్రతికూలంగా పరిణమించవచ్చన్న ఆందోళనతో ఇన్వెస్టర్లు ఆ రంగానికి చెందిన షేర్లలో పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడ్డారు. దాంతో బీఎస్ఈలోని ఫోకస్డ్ ఐటీ సూచీ 4.13 శాతం క్షీణించగా.. ఐటీ 3.78 శాతం, టెక్ ఇండెక్స్ 2.85 శాతం తగ్గాయి. ఫార్మా కంపెనీల ప్రాతినిధ్య సూచీ హెల్త్‌కేర్ 1.82 శాతం పెరిగింది.

సెన్సెక్స్ 322 పాయింట్లు డౌన్ : ట్రంప్ సుంకాల ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఆరంభంలో సెన్సెక్స్ 809.89 పాయింట్లు క్షీణించి 75,807.55 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 322.08 పాయింట్ల నష్టంతో 76,295.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ప్రారంభ ట్రేడింగ్‌లో 186.55 పాయింట్ల వరకు పతనమైనప్పటికీ, చివర్లో 82.25 పాయింట్ల నష్టంతో 23,250.10 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని నాలుగు ఐటీ కంపెనీలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా 3.98 శాతం వరకు నష్టపోయి సూచీ టాప్ లూజర్లుగా మిగిలాయి. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.35,170 కోట్ల మేర పెరిగి రూ.413.33 లక్షల కోట్లకు చేరింది.

## క్రెడిట్ కార్డు లేకున్నా క్రెడిట్ స్కోర్ పెంచుకునే చిట్కాలు..ఇలా మరింత ఈజీ..




**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలో లోన్స్, క్రెడిట్ కార్డులు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కీలక పాత్ర పోషిస్తాయి. అంతేకాదు వీటి వినియోగం ఆధారంగా ఆయా వ్యక్తులకు సంబంధించిన క్రెడిట్ స్కోర్ ఆధారపడి ఉంటుంది. సమయానికి లోన్స్ ఈఎంఐలు చెల్లింపు చేయడం లేదా క్రెడిట్ కార్డ్ బిల్స్ చెల్లింపు వంటి అనేక అంశాలపై మీ సిబిల్ స్కోర్ ఆధారపడుతుంది. కొంత మంది ఆయా చెల్లింపులు సమయానికి చేయకపోవడం వల్ల వారి సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇలాంటి క్రమంలో క్రెడిట్ కార్డు లేకుండా కూడా మీ క్రెడిట్ స్కోర్ పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా సాధ్యం అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

చిన్న రుణాలు..మీకు క్రెడిట్ కార్డు లేకపోతే, మీరు బ్యాంకులు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల నుంచి చిన్న రుణాలు తీసుకోవచ్చు. బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థలు వివిధ రుణాలపై 10% నుంచి 31% వడ్డీ రేట్ల వరకు లోన్స్ అందిస్తాయి. ఈ రుణాలను మీరు సకాలంలో చెల్లించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్ పెంచుకోవచ్చు. చిన్న రుణాలు తీసుకున్నప్పుడు, మీ క్రెడిట్ చరిత్రలో మార్పు కనిపిస్తుంది. తద్వారా మీ క్రెడిట్ రేటింగ్ మెరుగుపడుతుంది.

**యుటిలిటీ బిల్లుల చెల్లింపు**

దీంతోపాటు మీరు మీ అద్దె, విద్యుత్, నీటి బిల్లులను ప్రతి నెలలో సకాలంలో చెల్లించినా కూడా ఈ సమాచారం క్రెడిట్ బ్యూరోలకు చేరుతుంది. అప్పుడు ఈ చెల్లింపుల ఆధారంగా మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చుకోవచ్చు. సకాలంలో చెల్లింపుల ద్వారా మీపై రుణదాతలకు నమ్మకం పెరుగుతుంది. అప్పుడు, మీకు మంచి రుణ అర్హతలు లభిస్తాయి.

**సెక్యూర్డ్ లోన్ ఉపయోగించడం**

మీకు క్రెడిట్ కార్డు ఇవ్వడం కష్టం అయితే, సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ లేదా సెక్యూర్డ్ లోన్ తీసుకోవడం ఒక మంచి మార్గం. సెక్యూర్డ్ లోన్ లేదా క్రెడిట్ కార్డులు సాధారణంగా డిపాజిట్ లేదా పొదుపు ఖాతా మీద ఆధారపడి ఉంటాయి. దీని ద్వారా మీరు రుణాన్ని లేదా క్రెడిట్ లిమిట్‌ను పెంచుకోవచ్చు.

**పీర్ టూ పీర్ లెండింగ్ రుణాలు**

ఇంకో మంచి మార్గం పీర్ టూ పీర్ లెండింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం. ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మీరు ఇతర వ్యక్తుల నుంచి రుణం తీసుకోవచ్చు. ఈ రుణాన్ని చెల్లించడం ద్వారా మీరు క్రెడిట్ హిస్టరీని ఏర్పరుచుకోవచ్చు. %ూ2ూ% సైట్‌లలో క్రెడిట్ చరిత్రను బట్టి రుణం లభిస్తుంది. అదే సమయంలో ఈ రుణాలను తిరిగి చెల్లించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుకునే అవకాశం లభిస్తుంది.

**స్థిరమైన ఉద్యోగ చరిత్ర**

క్రెడిట్ హిస్టరీని నిర్మించుకోవడంలో స్థిరమైన ఉద్యోగం కూడా చాలా ముఖ్యం. మీరు పదేళ్లుగా ఒకే సంస్థలో పనిచేస్తున్నట్లయితే, ఇది మీ క్రెడిట్ స్కోర్‌కు సహాయపడుతుంది. స్థిరమైన ఉద్యోగ చరిత్ర ఉన్న వ్యక్తులను రుణదాతలు నమ్మకంగా చూస్తారు. ఎందుకంటే ఇది ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది. అంతేకాక, మీరు ఎంతో కాలం ఒకే కంపెనీలో పని చేయడం, మీ ఆదాయ స్థిరత్వాన్ని కూడా దృఢీకరిస్తుంది.

**తక్కువ వడ్డీ రేట్లతో రుణాలను పొందడం**

అదే విధంగా, మీకు మంచి క్రెడిట్ స్కోర్ ఉన్నట్లయితే, మీరు తక్కువ వడ్డీ రేట్లతో పెద్ద రుణాలు పొందగలుగుతారు. ఈ రుణాలు మీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, రుణ సమయాన్ని సులభతరం చేస్తాయి. మీరు చిన్న రుణాలు తీసుకుంటే, వాటిని చెల్లించడం ద్వారా మీకు మంచి చెల్లింపు చరిత్ర లభిస్తుంది.

## ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్.. మరింత పెరగనున్న ఐఫోన్ ధరలు..?



**అమెరికా-నవభూమి:**రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. మిత్రులు, శత్రువులు అనే తేడా లేకుండా భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలతో దాడికి దిగారు. అమెరికాకు దిగుమతయ్యే అన్ని దేశాల ఉత్పత్తులపై కనీసం 10 శాతం టారీఫ్‌లు విధించిన అధ్యక్షుడు ట్రంప్.. గరిష్ఠంగా 49 (అత్యధికంగా కంబోడియా) శాతం వరకు పన్నులు విధించారు. భారత్‌పై 26 శాతం, చైనాపై 34 శాతం, ఐరోపా దేశాలపై 20 శాతం వరకు సుంకాలు విధించారు.

ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు ఐఫోన్‌లు మరింత ప్రియం కానున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ అయిన యాపిల్ ఐఫోన్ ధరలు భారీగా పెరగనున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐఫోన్‌ల ప్రొడక్షన్ ప్రధానంగా చైనా కేంద్రంగా జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆ దేశ ఉత్పత్తులపై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. ఆ ప్రభావం ఐఫోన్ ధరలపై పడనుంది. ఐఫోన్ మోడల్‌ను బట్టి 30 నుంచి 40 శాతం వరకూ పెరగనున్నట్లు సమాచారం. అయితే, ధరల పెరుగుదల యాపిల్ సంస్థపై ఆధారపడి ఉంటుంది. టారిఫ్ భారాన్ని సంస్థే భరించడమా..? లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది.ప్రస్తుతం అందరికీ సులభంగా అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 అమెరికన్ డాలర్లుగా ఉంది. అంటే భారత కరెన్సీలో సుమారు రూ.68,000 అన్నమాట. అయితే, పన్నుల భారాన్ని సంస్థ వినియోగదారులపై మోపితే ఇదే మోడల్ ధర 1,142 డాలర్లకు చేరే అవకాశం ఉంది. అంటే ఇండియన్ కరెన్సీలో సుమారు రూ.97 వేలకుపైమాటే. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ (1టెరాబైట్ మోడల్) 2,300 డాలర్లకు.. అంటే రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. గతంలో యాపిల్ సంస్థకు కొన్ని ప్రత్యేక మినహాయింపులు లభించి పన్నుల భారాన్ని తగ్గించుకోగలిగింది.కానీ ఈసారి అటువంటి రాయితీలు లభించకపో వచ్చని సమాచారం. ఇప్పటికే ప్రధాన మార్కెట్లలో ఐఫోన్ విక్రయాలు ఆశించిన స్థాయిలో లేవు. తాజా పరిస్థితుల్లో ధరలు మరింతగా పెరిగితే అమ్మకాలు మరింత పతనం కానున్నాయని మార్కెట్ వర్గాల అంచనా. ఫలితంగా చైనా వెలుపల తయారయ్యే యాపిల్ ప్రధాన పోటీదారు అయిన శామ్‌సంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.

## మోదీ దౌత్యం ఫెయిల్.. ట్రంప్‌ను స్వయంగా వెళ్లి కలిసినా ఫలితం శూన్యం



***ఒక్క ఫోన్ కాల్‌తో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్నే ఆపేసినట్టు ప్రచారం చేసుకొన్న వారికి.. అమెరికా సుంకాల నుంచి భారత్‌ను రక్షించడం సాధ్యంకాలేదా? విశ్వగురువు దౌత్యం ఈ విషయంలో ఫెయిల్ అయ్యిందా??'.. భారత్‌పై అమెరికా టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించడం ఆలస్యం.. సోషల్‌మీడియాలో సర్వత్రా జరుగుతున్న చర్చ ఇది. మూలాల్లోకి వెళ్తే.. ఈ ప్రశ్న నిజమేననిపిస్తున్నది కూడా..!***

**హైదరాబాద్-నవభూమి:**టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ప్రధాని నరేంద్ర మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని, అందుకనే భారత్‌పై సుంకాల మోత మోగించిందని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఇటీవలి పరిణామాలను విశ్లేషిస్తే ఇది నిజమేనని అర్థమవుతున్నది. సుంకాల వల్ల భారత్‌కు ఏటా 7 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లవచ్చని బ్లూంబర్గ్ అంచనా.

**అక్కడే మొదలైందా?**

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారిగా పగ్గాలు చేపట్టినప్పుడు మోదీకి ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈ క్రమంలోనే 'హౌదీ మోదీ', 'నమస్తే ట్రంప్' పేరిట అటు అమెరికాలో ఇటు భారత్‌లో పెద్దయెత్తున కార్యక్రమాలు జరిగాయి. ఇరు దేశాధినేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు కూడా. అయితే, అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయి బైడెన్ అధ్యక్షుడిగా గెలిచారు. ఉపాధ్యక్షురాలైన కమలా హారిస్‌పై మోదీ పలుమార్లు ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే, ట్రంప్‌ను కలువబోనంటూ ఓ ఇంటర్వ్యూలోనూ వ్యాఖ్యానించారు. ఇదే చెడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**మోదీ ప్రయత్నించినా..**

గత నెలలో అమెరికాలో పర్యటించిన మోదీ.. భారత్‌పై అమెరికా టారిఫ్‌ల అంశాన్ని ట్రంప్‌తో ప్రస్తావించడానికి ప్రయత్నించారు. అయితే, మోదీని వారించిన ట్రంప్.. టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని తెగేసి చెప్పారు. అమెరికా దిగుమతులపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తున్నదని, తాము కూడా అలాగే వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ హడావిడిగా అమెరికాకు బయల్దేరినా ఫలితం లేకపోయింది.

**సుంకాలు తగ్గించినప్పటికీ..**

అమెరికా నుంచి దిగుమతి అయ్యే లగ్జరీ మోటర్ వాహనాలపై 20 శాతం మేర, బోర్బన్ విస్కీపై విధిస్తున్న టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించింది. అమెరికాకు చెందిన గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చే యాడ్స్‌పై విధించే 6 శాతం పన్నును రద్దు చేసింది కూడా. అయినప్పటికీ పని జరగలేదు.

## మీ యూపీఐ చెల్లింపులు ఫెయిల్ అవుతున్నాయా..ఓసారి ఇవి చెక్ చేయండి




**ముంబై- నవభూమి:**భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరిగింది. ఈ క్రమంలో యూపీఐ చెల్లింపులు చేసే క్రమంలో అప్పుడప్పుడు పలు రకాల సమస్యలు ఏర్పడతాయి. కొన్నిసార్లు, యూపీఐ ద్వారా చెల్లింపులు ఫెయిల్ అవ్వడం లేదా పలు రకాల ఇబ్బందులు వస్తాయి. అలాంటప్పుడు ముందుగా ఆందోళన చెందకుండా వాటికి గల కారణాలను తెలుసుకోవాలని టెక్ నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం.

**ఇంటర్నెట్ కనెక్షన్**

ముందుగా మీరు యూపీఐ లావాదేవీలను చేసే క్రమంలో అవ్వకపోతే ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా లేదా అనేది చెక్ చేయాలి. చెల్లింపు చేసే సమయంలో కనెక్టివిటీ సమస్యలు ఉంటే, అవి విఫలమవడానికి కారణం కావచ్చు. పలు మార్లు, నెట్‌ఫ్లిక్స్ లేదా ఇతర heavy appsను ఉపయోగించినప్పుడు, యూపీఐలా వాదేవీకి సరైన బాండ్‌విడ్త్ నెట్ అందదు. అలాంటి సందర్భాలలో మీరు ఫోన్‌కి ఆన్ చేయగలిగే ఎయిర్‌ప్లేన్ మోడ్ ఒక మంచి పరిష్కారం అవుతుంది. ఇది కనెక్టివిటీని రిఫ్రెష్ చేస్తుంది.

**రిసీవర్ వివరాల నిర్ధారణ**

యూపీఐ ద్వారా చెల్లింపు చేసే క్రమంలో ముందుగా, రిసీవర్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో తెలుసుకోవాలి. అంటే స్కానర్ కనిపించింది కదా అని స్కాన్ చేసి చెల్లింపులు చేయొద్దు. అవి పనిచేస్తున్నాయా లేదా, దేనికి స్కాన్ చేయాలనే వివరాలను తప్పక నిర్ధారించుకోవాలి. అంతేకాదు మీరు ఏదైనా నంబర్లకు చెల్లింపులు చేసే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఒక్క నంబర్ తప్పుగా నమోదైనా కూడా ఆ చెల్లింపు జరగదు. అలాంటి సందర్భాలలో నంబర్లను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలి.

**రోజువారీ పరిమితి**

అంతేకాదు యూపీఐ ద్వారా రోజువారీ ట్రాన్సాక్షన్ల పరిమితి కూడా చాలా కీలకం. భారతదేశంలో యూపీఐలావాదేవీలపై %చీూజ×% (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) విధించిన నిబంధనల ప్రకారం, యూజర్లు ఒక రోజులో లక్ష వరకు మాత్రమే లావాదేవీలు చేయగలరు. కానీ కొంత మంది ప్రత్యేక యూజర్లకు 5 లక్షలు వరకూ అనుమతించబడతాయి. మీరు మీ బ్యాంకు ఖాతా ద్వారా రోజువారీ పరిమితిని తెలుసుకొని చేయడం ఉత్తమం. మీ పరిమితి దాటితే మీ చెల్లింపులు సక్సెస్ కాకపోవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు ఒక కొత్త పరికరాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తే, మొదటి 24 గంటల్లో మీరు రోజు రూ. 5000 మాత్రమే లావాదేవీ చేయగలరు.

**సర్వర్ సమస్యలు**

యూపీఐ యాప్ లేదా బ్యాంకు సర్వర్లో అప్పుడప్పుడు సమస్యలు వస్తాయి. ఈ సర్వర్ సమస్యల వల్ల చెల్లింపులు విఫలమవుతాయి. ఇలా జరిగితే, మీరు ఒకే సమయంలో రెండు లేదా మూడు వేర్వేరు యాప్‌లు లేదా బ్యాంకుల ఖాతాలను ఉపయోగించి లావాదేవీలను ప్రయత్నించవచ్చు. అది కూడా సాధ్యపడకపోతే, కొంత సమయం వేచి ఉండి తరువాత మళ్లీ ప్రయత్నించడం ఉత్తమం.

**మీ యూపీఐ పిన్**

యూపీఐ లావాదేవీ సమయంలో, మీరు మీ యూపీఐ పిన్‌ను సరిగ్గా నమోదు చేయడం కూడా చాలా ప్రధానం. అప్పుడప్పుడు పిన్ తప్పుగా నమోదు చేయడం ద్వారా చెల్లింపు విఫలమవుతుంది. మీరు మీ యూపీఐ పిన్‌ను మరచిపోయినట్లయితే, మీ బ్యాంకు ఖాతా వివరాలు లేదా యూపీఐ కార్డ్ ఉపయోగించి దాన్ని రీసెట్ చేసుకోవచ్చు.

## ప్లాట్‌ఫామ్ టికెట్ ఎందుకు పెట్టారంటే




**న్యూఢిల్లీ-నవభూమి:**ఇండియాలో రైళ్లలో వెళ్లే సంఖ్య ఎక్కువే. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైళ్లను ఎంచుకుంటారు. ప్రతీ రోజు కోట్లాది మంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. సాధారణంగా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా.. మరికొందరు వారిని సాగనంపేందుకు స్టేషన్లకు వెళ్తుంటారు. అయితే రైల్లో ప్రయాణం చేయని వ్యక్తులు తప్పనిసరిగా ఫ్లాట్ ఫామ్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది దశాబ్దాల నుంచి ఉంటున్న నిబంధన. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో ఫ్లాట్ ఫాం టికెట్ ధర రూ.10. ఈ టికెట్‌ను తీసుకుంటే దాదాపు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్‌లలో ఉండొచ్చు. ఇంతకీ ఫ్లాట్ ఫాం టికెట్ కచ్చితం ఎందుకు.. ఒకవేళ ఈ టికెట్‌ను తీసుకోకపోతే ఏం జరుగుతుంది. ఫ్లాట్ ఫామ్ టికెట్ వెనక అసలు ఉద్దేశం ఏంటో ఇప్పుడు చూద్దాం.

**ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం**

ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడమే. రైళ్లల్లో ప్రయాణం చేయని వ్యక్తులు వారి బంధువులను సాగనంపేందుకు స్టేషన్లకు వస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్లలో రద్దీ అధికంగా ఉంటుంది. రద్దీని నివారించడానికే ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 1950 నుంచి ఈ విధానం అమలులో ఉంది. రద్దీని నియంత్రించడానికి, భద్రతను పెంపొందించడానికే ఈ విధానాన్ని రూపొందించారు. న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ వంటి పెద్ద స్టేషన్‌లలో రోజుకు లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరిని సాగనంపేందుకు చాలా మంది వస్తుంటారు. ఈ క్రమంలో ఫ్లామ్‌ఫామ్‌ను టికెట్‌ను కచ్చితం చేశారు. ఈ టికెట్ లేకుండా ప్రవేశిస్తే రద్దీ అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ టికెట్ తీసుకున్న వారి వివరాలు రికార్డు అవుతాయని.. అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

**టికెట్ తీసుకోకపోతే జరిగే పరిణామాలు**

ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేకుండా రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశిస్తే జరిమానా తప్పదు. భారత రైల్వే చట్టం 1989, సెక్షన్ 55 ప్రకారం ఫ్లాట్ ఫామ్ టికెట్ లేకుండా ప్రవేశం నిషేధం. ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేని వారు టికెట్ చెకింగ్ సిబ్బందికి చిక్కితే..రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను చెల్లంచని పక్షంలో చట్టమైన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. లేదా స్టేషన్ నుంచి బయటకు పంపించేస్తారు. అంతే కాకుండా టికెట్ లేని వ్యక్తులను అనుమానాస్పదంగా భావించి వారిని విచారించే అవకాశమూ ఉంటుంది. అయితే కొన్ని రైల్వేస్టేషన్‌లలో టికెట్ కౌంటర్లు లేక, ఆన్‌లైన్ టికెట్ సౌలభ్యం సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.

**ఈ టికెట్ నుంచి మినహాయింపు ఎవరికంటే**


ఫ్లాట్‌ఫామ్ టికెట్ విషయంలో పలువురికి మినహాయింపులు కూడా ఉన్నాయి. వికలాంగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారు ఆర్‌పీఎఫ్ అనుమతితో ఫ్లాట్‌ఫామ్ పైకి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. కరోనా సమయంలో (2020-2022) రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్ విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా అనంతరం ఫ్లాట్ ఫామ్ టికెట్ యథావిధిగా ప్రారంభమయ్యాయి. యూటీఎస్ యాప్ ద్వారా కూడా ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను కొనుక్కునే వెసులుబాటును కల్పించింది రైల్వే శాఖ.

**ప్రజలు ఏమంటున్నారు**

కాగా.. ఫ్లాట్‌ఫామ్ టికెట్‌కు సంబంధించి ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్‌లు ఉపయోగపడతాయని.. కానీ చిన్న స్టేషన్‌లలో ఈ టికెట్ అవసరం లేదని కొందరు చెబుతుండగా... టికెట్ కౌంటర్ల వద్ద క్యూలు, ఆన్‌లైన్ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మరికొందరు చెబుతున్నారు. ఫ్లాట్‌ఫామ్ టికెట్ అనేది రైల్వేస్టేషన్‌లో రద్దీని, భద్రతా పరమైన సమస్యలను నియంత్రించేందుకు రూపొందిన విధానం. ఈ టికెట్‌ను తీసుకోకపోతే జరిమానా తప్పదు. అలాగే ఈ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుపరిస్తే ప్రజలకు ఇబ్బందులు అవకాశం ఉంటుంది. ఈ టికెట్ విధానం ద్వారా రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, భద్రతను కాపాడుతూనే ప్రయాణికుల సౌలభ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి అవసరం ఉంది.

## స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు..

**ముంబై-నవభూమి:**అంతర్జాతీయంగా బంగారం ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల కొన్ని నెలలుగా రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధర ఇన్వెస్టర్లకు వరంగా ఉన్నా, కొనుగోలు దారులకు మాత్రం భారంగా మారింది. ఇప్పుడు శుభకార్యాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గోల్డ్ గ్రాముకు ఒక రూపాయి పెరిగింది. అలాగే వెండి కేజీకి రూ. 200 తగ్గింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి.



## చైనాను చూచి నేర్చుకోండి.. కేంద్రమంత్రి పియూష్ గోయల్



స్టార్టప్ మహా కుంబ్‌లో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ మాటలు యువతరాన్ని ఆలోచింపచేస్తున్నాయి. భారత్-చైనా స్టార్టప్‌ల మధ్య పోలిక తెచ్చి గోయల్ చేసిన వ్యాఖ్యలు యువ పారిశ్రామిక వేత్తల్లో కొత్త చర్చకు దారితీసేలా ఉన్నాయి. మన దేశంలోని చాలా అంకుర సంస్థలు(స్టార్టప్స్) ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా దృష్టి పెట్టాయని, కానీ చైనాలోని స్టార్టప్‌లు మాత్రం ఇందుకు భిన్నంగా ముందుకెళ్తున్నాయని తెలిపారు.దేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్టప్‌లు ఫుడ్ డెలివరీ యాప్స్‌పై దృష్టి పెట్టాయి. ఫలితంగా దేశంలో దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారు.అంతకుమించి ఏంలేదు. ఇదే సమయంలో చైనా అంకుర సంస్థలు ఏఐ, ఈవీలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయని తెలిపారు. భారత్‌లో డీప్-టెక్ స్టార్టప్‌లు పరిమిత సంఖ్యలోనే వస్తున్నాయని, ఆ రంగంలో కేవలం 1,000 స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకరమని అన్నారు.ఇక్కడి యువతరం గొప్ప ఆలోచనలు కేవలం రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు విదేశీ కంపెనీలకు అమ్ముడుపోతున్నాయని వాటిని మనం ఉపయోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త అంకుర సంస్థలు భవిష్యత్ తరాల కోసం దేశాన్ని సిద్ధం చేయాల్సిన అవసం ఎంతో ఉందన్నారు. మనం ఐస్‌క్రీం, చిప్స్ అమ్మడం దగ్గరే ఆగిపోకూడదన్నారు. స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

## ఇంట్లో మహిళ మృతి.. పరువు హత్యగా నిర్ధారించిన పోలీసులు




**చెన్నై- నవభూమి:** తక్కువ కులం వ్యక్తిని ప్రేమించిన మహిళ తన ఇంట్లో అనుమానాస్పదంగా మరణిం చింది. కుటుంబ సభ్యులు గుట్టుగా అంత్యక్రియలు నిర్వహించారు. మహిళ మరణంపై ప్రియుడు అనుమానం వ్యక్తం చేశాడు. కుటుంబ సభ్యులే ఆమెను చంపి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేయగా పరువు హత్యగా తేలింది. తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పారువై గ్రామానికి చెందిన 22 ఏళ్ల విద్య, కోయంబత్తూరులోని ప్రభుత్వ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్నది. క్లాస్‌మేట్ వేణ్మణితో ఆమెకు ప్రేమ సంబంధం ఉన్నది.కాగా, మార్చి 30న పారువైలోని తన ఇంటిలో విద్య అనుమానాస్పదంగా మరణించింది. తల్లిదండ్రులు బయటకు వెళ్లగా ఆమె తలపై బీరువా పడటంతో ప్రమాదవశాత్తు చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గుట్టుగా అంత్యక్రియలు నిర్వహించారు.అయితే విద్య మరణంపై ఆమె ప్రియుడు వేణ్మణి అనుమానం వ్యక్తం చేశాడు. కుటుంబ సభ్యులే ఆమెను చంపి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ సిబ్బందితో కలిసి ఖననం చేసిన విద్య మృతదేహాన్ని వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిర్వహించగా తలపై కొట్టిన గాయంతో ఆమె చనిపోయినట్లు తేలింది.మరోవైపు విద్య కుటుంబ సభ్యులను పోలీసులు ప్రశ్నించారు. అట్టడుగు వర్గానికి చెందిన వేణ్మణితో ఆమెకు సంబంధం ఉండటంతో హత్య చేసినట్లు సోదరుడు శరవణన్ ఒప్పుకున్నాడు. ఇనుప రాడ్‌తో విద్య తలపై కొట్టి చంపినట్లు చెప్పాడు. దీంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. విద్య తల్లిదండ్రులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన ఇన్ స్టా క్వీన్..



**ఛండీగఢ్-నవభూమి:** ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో ఫేమస్ అయిన పంజాబ్ కానిస్టేబుల్ అమన్ దీప్ కౌర్ హెరాయిన్‌తో పట్టుబడడంతో.. ఆమెను పోలీస్ ఉన్నతాధికారులు విధుల నుంచి తొలగించారు. ఇటీవల బాటిండాలోని బాదల్ ఫ్లై ఓవర్ వద్ద యాంటీ నార్కోటిక్స్ టాక్స్ ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్)తో కలిసి పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయాణిస్తున్న కారులో వీరు సోదాలు చేపట్టారు. ఆ క్రమంలో 17.71 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక డీఎస్పీ హర్బన్ సింగ్ శుక్రవారం వెల్లడించారు. అనంతరం ఆమెను మనస్ పోలీసులకు అప్పగించామని చెప్పారు. దీంతో ఆమెను అరెస్ట్ చేశారన్నారు. ఆమెపై నార్కోటిక్ డ్రగ్స్‌తోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఇన్ స్టా క్వీన్..మరోవైపు పోలీస్ శాఖలో సీనియర్ కానిస్టేబుల్‌గా అమన్‌దీప్ కౌర్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆమె రీల్స్ చేసి.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అవి వైరల్ అయినాయి. దీంతో ఆమెను.. పోలీస్ కౌర్‌దీప్ అంటూ నెటిజన్లు పిలుచుకొంటున్నారు. ఆమె పోస్ట్ చేసిన రీల్స్ అన్ని దాదాపుగా ఖాకీ దుస్తులు ధరించి చేసినవే కావడం గమనార్హం.

డీజీపీ ఇప్పటికే ఆదేశం..ఇక యూనిఫాంలో మోడలింగ్ చేస్తున్నట్లు చూపించే కంటెంట్‌ను ఆమె పోస్ట్ చేయకుండా చూడాలంటూ ఇప్పటికే డీజీపీ నుంచి ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి.

ఫాలోవర్లు వేలల్లో..ఒక్క ఇన్‌స్టాగ్రామ్‌లోనే ఆమెకు 37 వేల మంది ఫాలోవర్స్ ఉన్నారు. పంజాబ్‌లో ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాల ఇటీవల హత్య గావింపబడ్డారు. అతడికి న్యాయం చేయాలంటూ సిద్ధూ ఆలపించిన పాటలున్న వీడియోను అమన్‌దీప్ కౌర్ పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

పలు ఆరోపణలు.. వివాదాలు..అమన్‌దీప్ కౌర్‌ను పలు ఆరోపణలు చట్టుముట్టాయి. పోలీస్ శాఖలో సాధారణ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అమన్‌దీప్ కౌర్ ఆడంబర జీవన శైలిని గుర్మీత్ కౌర్ అనే మహిళ బహిరంగంగా ప్రశ్నించింది.ఆమెకు రూ. 2 కోట్లు విలువైన ఇల్లు, రెండు కార్లు, లక్షల రూపాయిలు విలువ చేసే గడియారం ఉన్నాయని ఆమె ఆరోపించింది. అలాగే పలు వివాదాల్లో సైతం అమన్‌దీప్ కౌర్ చిక్కుకున్నట్లు ఓ చర్చ అయితే సాగుతోంది. అంబులెన్స్ డ్రైవర్‌తో అమన్ దీప్ కౌర్ సహజీవనం చేస్తుందంటూ స్వయంగా ఆమె భర్త ఆరోపించిన సంగతి తెలిసిందే.ఇక అమన్‌దీప్ కౌర్, అంబులెన్స్ డ్రైవర్‌తో కలసి హెరాయిన్ విక్రయిస్తున్నారని సదరు మహిళ గుర్మీత్ కౌర్ ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన .. వారు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పెదవి విరిచారు. ఇంకోవైపు.. కౌర్‌కు డ్రగ్స్ ఎక్కడి నుండి వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## స్టాలిన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. నీట్ వ్యతిరేక బిల్లును నిరాకరించిన రాష్ట్రపతి

**చెన్నై- నవభూమి:**వైద్య విద్యకు అవసరమైన ప్రవేశపరీక్ష "నీట్" విషయంలో తమిళనాడులోని ఎంకే స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 'నీట్' నుంచి తమిళనాడును మినహాయించాలని, 12వ తరగతి మార్కులు ఆధారంగా తమిళనాడు విద్యార్థులకు వైద్యవిద్య కోర్సులో ప్రవేశాలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. ఆ బిల్లును రాష్ట్రపతి తిరస్కరించినట్టు స్టాలిన్ తమళనాడు అసెంబ్లీలో శుక్రవారంనాడు తెలిపారు.తమిళనాడు అసెంబ్లీలో 2021, 2022లో రెండుసార్లు బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం ఎదురుచూస్తున్నామని, తాజాగా ఆ బిల్లును రాష్ట్రపతి తిరస్కరించారని స్టాలిన్ చెప్పారు. స్కూల్ పెర్‌ఫార్‌మెన్స్ ఆధారంగా అడ్మిషన్లకు అనుమతి ఇవ్వాలని గత ఏడాది జూన్‌లో సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. తమళనాడు ప్రభుత్వం చాలా స్పష్టంగా వివరణలు ఇచ్చినప్పటికీ నీట్ నంచి తమిళనాడును మినహాయించేందుకు కేంద్రం నిరాకరించిందన్నారు. నీట్‌పై రాష్ట్ర ప్రభుత్వం చిరకాలంగా సాగిస్తున్న పోరాటం కొనసాగుతుందని చెప్పారు. తదుపరి కార్యాచరణపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి ఆయన పిలుపునిచ్చారు. ఇదేసమయంలో కేంద్రం నిర్ణయాన్ని సవాలు చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తున్నామని, న్యాయనిపుణలతో సంప్రదిస్తున్నామని సీఎం తెలిపారు.కాగా, ప్రస్తుతం త్రిభాషా వివాదం, డీలిమిటేషన్ అంశంపై తమిళనాడు, కేంద్ర మధ్య వివాదం కొనసాగుతోంది.


తాజాగా 'నీట్' అశం మరోసారి తెరపైకి వచ్చింది. వచ్చే ఏడాది

## అమెజాన్ అడవుల కబ్జాకు నిత్యానంద ప్రయత్నం.. నువ్వు మామూలోడివి కాదు సామీ!



**న్యూఢిల్లీ-నవభూమి:**మానవ అక్రమ రవాణా, చిన్నారుల నిర్బంధం, లైంగిక వేధింపులు సహ పలు కేసుల్లో ఇరుక్కుని.. 2019 నుంచి పరారీలో ఉన్న వివాదాస్పద స్వామి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. ఆయన చనిపోయినట్టు నిత్యానంద అందర్నీ ఏప్రిల్ ఫూల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా, దక్షిణ అమెరికాలోని బొలీవీయాలో అమెజాన్ అటవీ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించినట్టు వెలుగులోకి వచ్చింది. అతడి అనుచరులు భూ ఆక్రమణకు ప్రయత్నించి... స్థానిక తెగలతో లీజుకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడయ్యింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో మొత్తం 21 మందిని అరెస్ట్ చేసిన బొలీవియా అధికారులు.. వీరందర్నీ వారి వారి దేశాలకు పంపించారు.భారత్ నుంచి పారిపోయిన నిత్యానంద.. ఈక్వెడార్ సమీపంలోని ఓ దీవికి కైలాస అనే పేరు పెట్టినట్టు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ కైలాస దేశంతో సంబంధమున్న కొందరు ఇటీవల బొలీవియాలో పర్యటించి.. కార్చిచ్చును ఎదుర్కోవడంలో స్థానికులకు సాయపడ్డారు. ఈ క్రమంలో ఆ భూములపై కన్నేసిన వీరు.. లీజు కోసం స్థానిక తెగలతో ఒప్పందాలు సైతం చేసుకున్నారు. బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆర్స్‌తోనూ ఫొటోలు దిగారు. చివరకు 2 లక్షల డాలర్లకు ఢిల్లీకి మూడు రెట్లు ఎక్కువ విస్తీర్ణం ఉండే ప్రాంతాన్ని 25 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వడానికి స్థానిక తెగ ప్రతినిధి ఒప్పుకున్నాడు.కానీ, నిత్యానంద ప్రతినిధులు మాత్రం వెయ్యేళ్ల లీజుతో పాటు గగనతల వినియోగం, సహజవనరులు, గనుల తవ్వకాలు వంటి ప్రతిపాదనలు తెరపైకి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై బొలీవియా వార్త పత్రిక ఒకటి ఇన్వెస్టిగేషన్ కథనం ప్రచురించడంతో నిత్యానంద కుట్ర బయటపడింది. దీంతో అప్రమత్తమైన లూయిస్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. కైలాసతో సంబంధమున్న 21 మందిని అదుపులోకి తీసుకుంది. వారు చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి.. సంబంధిత వ్యక్తులను వారివారి దేశాలకు (భారత్, చైనా, అమెరికా) పంపించింది.పర్యటకులుగా పలుసార్లు బొలీవియాకు వచ్చిన వీరు.. స్థానికులతో ఒప్పందాలు చేసుకున్నారని ఇమిగ్రేషన్ అధికారులు తెలిపారు. గతేడాది నవంబరు నుంచి కొందరు అక్కడే ఉండిపోయినట్టు గుర్తించామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై బొలివియా విదేశాంగ మంత్రి న్యూయార్క్ టైమ్స్‌తో మాట్లాడుతూ.. వివాదాస్పద యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో తమకు ఎలాంటి దౌత్య సంబంధాలు లేవని స్పష్టం చేశారు.నిత్యానంద కైలాస ప్రతినిధులతో ఒప్పందం చేసుకున్న తెగ నాయకుడు పెడ్రో గ్వాసికో మాట్లాడుతూ... 2024 చివరిలోనే భూముల లీజు గురించి తమను సంప్రదించారని తెలిపారు. కార్చిచ్చు ఆర్పేందుకు సాయం చేసినట్టే చేసి.. లీజు గురించి ప్రస్తావన తీసుకొచ్చారన్నారు. "మేము వాళ్ల మాటలు విని మోసపోయాం.. మా భూమిని తీసుకుని ఏడాదికి కొంత మొత్తం ఇస్తామని ఆశపెట్టారు. కానీ అది పూర్తిగా తప్పు" అని తెలిపారు..ఇదిలా ఉండగా, కైలాస ఎక్కడ ఉందన్న దానిపై పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఇటీవల ఓ కేసుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం కూడా నిత్యానంద ఈక్వెడార్‌లో ఉన్నట్లు మద్రాసు హైకోర్టుకు తెలిపింది.

## అమెరికన్ రహస్యంగా వెళ్లిన ఆ దీవిపై ఎందుకు నిషేధం?



**అండమాన్ అండ్ నికోబర్-నవభూమి:** అండమాన్ అండ్ నికోబర్ దీవుల్లోని నిషేధ ప్రదేశంలోకి అమెరికా జాతీయుడు ప్రవేశించి, అక్కడ నమూనాలు సేకరించి, వీడియోలు తీయడం సంచలనంగా మారింది. ఉత్తర సెంటినల్ దీవిలోని గిరిజన నిషేధ ప్రాంతంలోకి ప్రవేశించిన అతడ్ని అరెస్ట్ చేసినట్టు అండమాన్ నికోబార్ దీవుల పోలీసులు వెల్లడించారు. అయితే, ఆ దీవిలోకి ప్రవేశాన్ని ఎందుకు నిషేధించారు? అక్కడ మనుషులు ఎవరూ లేరా? అనే సందేహాలు వస్తున్నాయి. కానీ, ఆ దీవిలో మనుషులు ఉన్నారు కానీ.. బయట ప్రపంచంతో వారికి సంబంధం లేదు.

**హిందూ మహా సముద్రంలో అండమాన్ నికోబర్ దీవులు**

ఉత్తర సెంటినల్ దీవిలోకి ప్రవేశంపై నిషేధం అండమాన్ నికోబార్ దీవుల్లోని నిషేధిత ప్రాంతంగా ప్రకటించిన దీవిలోకి అనుమతి లేకుండా ప్రవేశించిన అమెరికా పర్యాటకుడ్ని పోలీసులు మార్చి 31న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అమెరికన్ జాతీయుడు రహస్యంగా అక్కడకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. మిఖైలో విక్టోరోవిచ్ పోలియాకోవ్ అనే అమెరికన్.. నార్త్ సెంటెనల్ దీవిలోకి మార్చి 29న ఒంటరిగా వెళ్లడానికి కారణాలు ఏంటి? ఆ దీవిని ఎందుకు నిషేధిత ప్రాంతంగా ప్రకటించారు? అక్కడకు వెళ్తే ఏమవుతుంది? అందులో ఎవరున్నారు? అనే ఇలాంటి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.

**సెంటినల్ ఎక్కడుంది?**

సెంటినల్ దీవి అండమాన్ అండ్ నికోబార్ దీవుల సమూహంలోని ఒకటి. దాదాపు 60 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండే ఈ దీవి భారత ప్రధాన భూభాగం నుంచి 1,200 కి.మీ దూరంలో ఉంది. దీన్ని నార్త్ సెంటినల్ దీవి అని కూడా పిలుస్తారు. ఇది ప్రపంచానికి దూరంగా ఉన్న సముదాయాల్లో ఒకటైన సెంటినలీస్ తెగ నివసించే ప్రాంతం. సెంటినలీస్ తెగ వేల ఏళ్లుగా బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా జీవిస్తుంది. వారు తమ భూభాగాన్ని రక్షించుకుంటూ.. ఇతరులను రాకుండా అడ్డుకుంటారు. ఎవరైనా సాహసం చేసిన వెళ్లే ప్రయత్నం చేస్తే ప్రాణాలతో తిరిగి రాలేదు. గతంలో పలు సందర్భాల్లో ఇలాగే ప్రయత్నిం చి.. ప్రాణాలు కోల్పోయినవారు ఉన్నారు.

**ఎవరీ సెంటినలీస్?**

అండమాన్ దీవుల్లోని అత్యంత అరుదైన గిరిజన తెగల్లో ఒకటి సెంటినలీస్. అంతేకాదు, ఇది ప్రపంచంలోని పురాతన తెగ కూడా. ప్రీ-నియోలిథిక్ యుగానికి చెందినదిగా చరిత్రకారులు నమ్ముతారు. బయటి ప్రపంచంతో వీరికి సంబంధాలు చాలా తక్కువ. అయితే సెంటెనెలీస్ ప్రజల గురించి ప్రపంచానికి తెలిసింది కూడా చాలా తక్కువే. ప్రపంచంలోనే అత్యంత ఒంటరిగా ఉన్న ఆదిమవాసులు వీళ్లు. ఖచ్చితంగా తెలియకున్నా సెంటెనెలీస్ పూర్వీకులు 50,000 సంవత్సరాలకు పూర్వమే ఈ ద్వీపంలో నివాసం ఉన్నట్టు భావిస్తున్నారు. అయితే, వారిని ఇప్పటి వరకూ ఎవరూ కలుసుకున్నది లేదు. ఈ దీవికి కొద్ది దూరంలో పడవ నుంచి వారిని చూడటం తప్పా నేరుగా కలవడు. అరణ్యంలో జంతువులు, తీరంలో చేపల వేటతో జీవిస్తుంటారు. వారి భాష, ఆచారాలు రహస్యంగానే ఉన్నాయి. దగ్గరవ్వడానికి ప్రయత్నించే వారిని తమకు శత్రువులుగా భావిస్తారు.

**ఎందుకు నిషేధం?**

ఈ ద్వీపానికి బయట వ్యక్తులు ఎవరూ వెళ్లకుండా భారత ప్రభుత్వం ప్రత్యేక నిషేధం విధించింది. సెంటినలీస్ ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంది. బయట నుంచి వచ్చే వ్యక్తుల ద్వారా ఇన్‌ఫెక్షన్లు సోకకుండా అంతేకాదు, సెంటినలీస్ తెగ.. బయటి వ్యక్తులు ద్వీపానికి వచ్చే ప్రయత్నం చేసినప్పుడు బాణాలు, రాళ్ల వంటి ఆయుధాలతో దాడిచేసి తిప్పి పంపుతారు. అందుకే ప్రభుత్వం అటువైపు ఎవరినీ వెళ్లకుండా ఆదేశాలు జారీచేసింది. 1956లో నార్త్ సెంటెనల్ ద్వీపాన్ని గిరిజన రిజర్వ్‌గా ప్రకటించింది దాని నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ప్రయాణాన్ని నిషేధించింది. అక్కడకు బయటవారు అడుగుపెట్టకుండా ఆపడానికి చుట్టుపక్కల జలాల్లో నిరంతరాయంగా సాయుధ పెట్రోలింగ్‌ను నిర్వహిస్తుంది. బయటి వ్యాధుల నుంచి ఆదిమవాసులను రక్షించడానికి, వారి జీవన విధానాన్ని పరిరక్షించడానికి తోడ్పడుతుంది. అలాగే, 2017లో అండమాన్ తెగల ఫోటోలు లేదా వీడియోలు తీయడాన్ని నిషేధిస్తూ భారత ప్రభుత్వం మరిన్ని చట్టాలను ప్రవేశపెట్టింది. భారత ప్రభుత్వం వారిని పూర్తిగా విస్మరించలేదు. హిందూ మహాసముద్రంలో డిసెంబరు 26, 2004న సంభవించిన సునామీ నుంచి సెంటెనెలీస్ బయటపడ్డారు. ఈ సంఘటన తర్వాత వారు ఎలా ఉన్నారో తెలుసుకోడానికి భారత నావికాదళం హెలికాప్టర్‌ను పంపింది. పైనుంచి ఎగురుతున్న హెలికాప్టర్‌పై బాణాలతో దాడికి ప్రయత్నించారు.

**విషాదంగా ముగిసిన ప్రయత్నాలు**

చరిత్ర అంతటా సెంటినలీస్ తెగతో సంబంధాలు పెట్టుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. ఇందులో కొన్ని మాత్రమే సఫలమయ్యాయి. చాలా వరకు విషాదంగా ముగిశాయి. 2006లో ఇద్దరు మత్స్యకారులు ఈ ద్వీపానికి అనుకోకుండా వెళ్లి సెంటినలీస్ చేతిలో ప్రాణాలు కోల్పోయారు. అలాగే, 2018లో అమెరికాకు చెందిన మిషనరీ జాన్ చౌ అక్కడ క్రైస్తవ మతాన్ని ప్రచారం చేయాలని ప్రయత్నించి, వారి చేతుల్లో హతమయ్యారు.ఈ తెగతో మొదటిసారి 1800ల సంవత్సరం చివరలో సంబంధం ఏర్పడింది. నాటి బ్రిటిష్ ప్రభుత్వం అండమాన్ 'ఆఫీసర్ ఇంచార్జ్' అయిన ఎంవీ పోర్ట్‌మాన్ భారీ బృందంతో ద్వీపంలోకి వెళ్లారు. అక్కడ వృద్ధ దంపతులు, నలుగురు పిల్లలను కిడ్నాప్ చేసి పోర్ట్ బ్లెయిర్‌కు తీసుకొచ్చారు. అక్కడ ఆ దంపతులు మరణించారని నమ్ముతారు. తర్వాత బ్రిటిష్ అధికారుల బృందం ఆ నలుగురు పిల్లలకు బహుమతులు అందజేసి నార్త్ సెంటెనల్ ద్వీపంలో తిరిగి వదిలిపెట్టింది. ఇక, 1970, 80 దశకంలోనూ భారత ప్రభుత్వం స్థానికులతో స్నేహం చేసే ప్రయత్నాల్లో భాగంగా ద్వీపానికి చేపట్టిన యాత్రలు విఫలమయ్యాయి. అయితే 1991లో సెంటెనెలీస్.. భారత ప్రభుత్వ ప్రతినిధి నుంచి బహుమతులను స్వాగతించినట్లు తెలిసింది.

**అమెరికన్ పర్యటకుడు ఎందుకు వెళ్లాడు?**

తాజగా, ఈ తెగ దృష్టిని ఆకర్షించడానికి నార్త్ సెంటెనల్ ద్వీపానికి వెళ్లిన అమెరికన్ పర్యటకుడు.. ఆ తీరంలో ఒక గంట పాటు ఈల వేసినట్టు గుర్తించారు. కానీ, అతడు పడవలో నుంచి దిగి తీరంలో కేవలం ఐదు నిమిషాలు మాత్రమే ఉన్నాడు. అనంతరం తన వెంట తీసుకెళ్లినవాటిని అక్కడ వదిలి.. తీరంలో ఇసుక నమూనాలు సేకరించి, వీడియో తీసుకుని వెనక్కి వచ్చేశాడు. అతడు మత ప్రచారానికి వెళ్లాడా? లేదా పరిశోధనల కోసమా? అనేది ఖచ్చితంగా తెలియరాలేదు.సర్వైవల్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రతినిధి జాన్థన్ మజోవర్ మాట్లాడుతూ.. ఈ తెగ ప్రత్యేక జీవన విధానాన్ని సృష్టించుకుందని అన్నారు. 'వారు వేల సంవత్సరాల నుంచి బయటివారితో పరస్పర చర్యలను కోరుకోలేదని స్పష్టంగా తెలుసు.. కానీ, చాలా అధునాతన జీవన విధానాన్ని అభివృద్ధి చేసుకున్నట్టు తెలుస్తోంది.. ఈ ద్వీపంలో స్వయం సమృద్ధితో వృద్ధి చెందారని

## కారు యాక్సిడెంట్.. గుడిసెలో ఉన్న గర్భిణికి సుఖ ప్రసవం




**ఘజియాబాద్-నవభూమి:** త్రివిక్రమ్ సిని మాలో ఓ డైలాగ్ ఉంటుంది. 'దేవుడు టాప్ మని మన చెంపమీద కొట్టి.. ఏడ్చే లోపు మన చేతుల్లో చాక్లెట్ పెడతాడు' అని. వాస్తవానికి దేవుడి లీలలు మనుషులకు ఎప్పటికీ అర్థం కావు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే స్టోరీలో కూడా దేవుడు మనుషులకు అర్థం కాని వింత పనే చేశాడు. పాపం ఓ పూరి గుడిసెలో పేదరికంతో అల్లాడుతున్న ఓ మహిళ.. కారు యాక్సిడెంట్‌కు గురైంది. తీవ్రంగా గాయపడింది.. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కారు యాక్సిడెంట్ కారణంగా మహిళ ప్రసవించింది. ఓ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కుటుంబం మొత్తం ఆస్పత్రిలో ఉన్న క్షణాన.. తల్లి ప్రాణాలతో పోరాడుతున్న సమయాన.. పాప కొత్త లోకంలోకి అడుగుపెట్టింది.ఈ విషాద సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన ఓ గర్భిణి స్లమ్‌లోని ఓ పూరి గుడిసెలో నివసిస్తోంది. ఆమె పూరి గుడిసె బ్రిడ్జికిందే ఉంది. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో ఓ కారు వేగంగా ఆ బ్రిడ్జి మీద వెళుతూ ఉంది. ఈ నేపథ్యంలోనే అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడింది. నేరుగా గర్భిణి నివసిస్తున్న గుడిసెపై పడింది. 50 అడుగుల పైనుంచి గుడిసెపై పడింది. ఆ సమయంలో గర్భిణితో పాటు మరో ముగ్గురు కూడా అందులో ఉన్నారు. వారందరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. గర్భిణి కూడా గాయపడింది. ఆమె అక్కడే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.గాయపడ్డ వీరిని హుటాహుటిన దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు తేలింది. అయితే.. గర్భిణి పరిస్థితి మాత్రం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ కారు జువేద్ ఖాన్ అనే వ్యక్తి పై రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది.

## ప్లీజ్.. అన్నామలైని మార్చొద్దు..



**చెన్నై-నవభూమి:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైను మార్చొద్దంటూ నగరంలో పలుచోట్ల వాల్‌పోస్టర్లు వెలిశాయి. ఇటీవల పరమకుడిలో కనిపించిన ఈ పోస్టర్లు ఇపుడు అంబత్తూరు, పాడి, కొరట్టూరు తదితర ప్రాం తాల్లో వెలిశాయి. ఈ పోస్టర్లలో 'అన్నామలైను మార్చొద్దు.. అన్నాడీఎంకే కూటమిలో కొనసాగాలి' అంటూ ముద్రించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవం తర్వాత ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే బయటకు వచ్చేసింది.ఆ సమయంలో అన్నామలైపై అన్నాడీఎం కే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. అప్పటి నుంచి ఆ రెండు పార్టీల మధ్య స్నేహం చెడింది. ఈ క్రమంలో ఇటీవల ఢిల్లీ వెళ్ళి కమలనాథులను కలిసిన ఎడప్పాడి. పార్టీ అధ్యక్షపదవి నుంచి అన్నామలైను తొలగించాలని డిమాండ్ చేసినట్టు సమాచారం.దీనికి బీజేపీ పెద్దలు కూడా సానుకూలంగా స్పందించి అన్నామలైను తప్పించాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఇది బీజేపీ రాష్ట్ర శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రచారంపై ఆ పార్టీ సీనియర్ నేతలు గుంభనంగా ఉండగా ద్వితీయ శ్రేణి యువ నేతలు మాత్రం అన్నామలైకు జై కొడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్నామలైకు అనుకూలంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు వెలుస్తున్నాయి.

## అసలేంటీ చికెన్స్ నెక్.. భారత్‌కు ఎందుకు అంత కీలకం, ఆ పేరు ఎలా వచ్చింది?




**పశ్చిమ బెంగాల్-నవభూమి:**పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి కారిడార్‌ను చికెన్స్ నెక్ అని పిలుస్తారు. ఈశాన్య రాష్ట్రాలను దేశంతో అనుసంధానించే ఒక సన్నని భూభాగమే ఈ చికెన్స్ నెక్. సిలిగురి నగరం చుట్టూ ఉన్న 22 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ ప్రాంతం పక్కనే ఉన్న పలు రాష్ట్రాలతో సరిహద్దులను కలిగి ఉంది. అయితే ఈ చికెన్స్ నెక్ ప్రాంతం.. భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకంగా ఉంటుంది. ఇంతకీ ఈ చికెన్స్ నెక్ వ్యవహారం ఏంటి. ఇది ఎందుకు అంత కీలకం. దానికి ఆ పేరు ఎలా వచ్చింది. అసలు దాని సంగతేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

చికెన్స్ నెక్ అనేది భారత్‌లోని ఒక ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతాన్ని సూచిస్తుంది. ఈ చికెన్స్ నెక్‌ను సిలిగురి కారిడార్ అని కూడా పిలుస్తారు. పశ్చిమ బెంగాల్‌లో ఉన్న ఒక సన్నని భూభాగమే ఈ చికెన్స్ నెక్. దాదాపు 22 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల పొడవుతో ఇది ఉంటుంది. ఈ చికెన్స్ నెక్ ప్రాంతం భారతదేశ ఈశాన్య రాష్ట్రాలను (సెవెన్ సిస్టర్స్-అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, మేఘాలయ) మిగిలిన దేశంతో కలిపే ఏకైక భూభాగం. ఈ భూభాగం ఆకారం కోడి మెడ లాగా ఉండటంతో దీనికి చికెన్స్ నెక్ అనే పేరు వచ్చింది. ఈ చికెన్స్ నెక్ ప్రాంతానికి ఉత్తరాన భూటాన్.. తూర్పున బంగ్లాదేశ్.. పశ్చిమాన నేపాల్ దేశాలతో సరిహద్దులను పంచుకుంటుంది. అందుకే ఈ చికెన్స్ నెక్ అనేది భారత్‌కు వ్యూహాత్మకంగా, రాజకీయంగా చాలా కీలకంగా ఉంటుంది.

**భారత్‌కు చికెన్స్ నెక్ ఎందుకు కీలకం?**

**ఈశాన్య రాష్ట్రాలతో సంబంధం**

చికెన్స్ నెక్ లేకుంటే ఈశాన్య రాష్ట్రాలు భారత్‌తో భౌతికంగా సంబంధాలు కోల్పోతాయి. ఈ చికెన్స్ నెక్ కారిడార్ రవాణా, వాణిజ్యం, సైనికుల తరలింపులకు ప్రధాన మార్గంగా ఉంది. రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు కూడా ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తాయి. ఈ మౌలిక సౌకర్యాలు ఈశాన్య ప్రాంత అభివృద్ధికి జీవనాడిగా ఉన్నాయి.

వ్యూహాత్మక ప్రాముఖ్యత

ఈ చికెన్స్ నెక్ ప్రాంతం భారత్-చైనా సరిహద్దుకు సమీపంలో ఉంది. మరీ ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సున్నితంగా ఉన్న తవాంగ్ ప్రాంతానికి అతి దగ్గరగా ఉంటుంది. 1962లో భారత్-చైనా యుద్ధంలో డ్రాగన్ సైన్యం.. ఈ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు ఈ చికెన్స్ నెక్ ప్రాముఖ్యత స్పష్టంగా తెలిసి వచ్చింది. ఈ చికెన్స్ నెక్ కారిడార్‌ను కోల్పోతే.. ఈశాన్య రాష్ట్రాలను రక్షించడం భారత్‌కు కష్టంగా మారుతుంది.

**సరిహద్దు భద్రత**

చికెన్స్ నెక్ చుట్టూ బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ దేశాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అక్రమ వలసలు, ఆయుధాల స్మగ్లింగ్, తీవ్రవాద కార్యకలాపాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయి. వీటన్నింటినీ గట్టిగా నియంత్రించడం ద్వారా భారత్ తన సార్వభౌమత్వాన్ని, జాతీయ భద్రతను కాపాడుకుంటోంది.

**ఆర్థిక ప్రాముఖ్యత**

ఈ చికెన్స్ నెక్ కారిడార్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలకు వస్తువులు, ఇతర సేవలు సరఫరా అవుతున్నాయి. టీ, చమురు, కలప వంటి వనరులు ఈ ఈశాన్య రాష్ట్రాల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు చేరుతాయి. ఒకవేళ ఈ చికెన్స్ నెక్ మార్గం లేకపోతే ఆర్థిక సంబంధాలు దెబ్బతింటాయి.

ఈ చికెన్స్ నెక్ ప్రాంతం చాలా సన్నగా, ఇరుకైంది కావడంతో పొరుగున ఉన్న శత్రు దేశాలు సులభంగా లక్ష్యంగా చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఈ ప్రాతంలో ఒకే ఒక్క దాడితో ఈశాన్య రాష్ట్రాలను భారత్‌ను వేరు చేయవచ్చు. అందుకే భారత సైన్యం ఇక్కడ బలమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. మొత్తంగా చికెన్స్ నెక్ భారతదేశ ఐక్యత, భద్రత, ఆర్థిక స్థిరత్వానికి ఒక కీలక ఆధారంగా ఉంది. దీన్ని రక్షించడం ద్వారా భారత్ తన సరిహద్దులను, ఈశాన్య ప్రాంత సమగ్రతను కాపాడుకుంటోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ శనివారం 05 ఏప్రిల్ 2025



# ఇక మహేష్ బాబు స్పెషల్ క్యారెక్టర్స్ మాత్రమే చేయనున్నారా.. !

సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. కృష్ణ తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చిన మహేష్ బాబు ఆనతి కాలంలోనే స్టార్ హీరోగా ఎదిగాడు.ఇప్పుడు రాజమౌళితో చేస్తున్న మూవీతో గ్లోబల్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకోవడం ఖాయం. సూపర్ స్టార్ మహేశ్ బాబుతో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం ఎస్ఎస్ఎంబీ29 ఇటీవల ఒడిశాలో చిత్రీకరణ జరుపుకుంది. ఈ మూవీ బడ్జెట్ దాదాపు రూ. 1000 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే కథ అని, ఇందులో మహేష్ బాబు ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం జరుగుతుంది.చిత్రంలో మహేష్ బాబు పాత్ర రామాయణంలోని హనుమంతుడి నుండి స్పూర్తి పొందినట్లుగా ఉంటుందని అంటున్నారు. ఏదేమైన మహేష్ బాబు సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఇండస్ట్రీలో చాలా కాంపిటీషన్ ఉంది కాబట్టి రానున్న రోజులలో మహేష్ బాబు తన పాత్రలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారని అర్థం అవుతుంది. ఇక మీదట చేయబోయే సినిమాలతో మంచి విజయాలను సాధించి ఇండియాలో నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకునే విధంగా మహేష్ బాబు ప్లాన్ చేసుకుంటున్నాడట. ఈ క్రమంలో ఇప్పటి వరకు ఆయన చేయనటువంటి కొన్ని స్పెషల్ క్యారెక్టర్స్ ను చేయాలని కోరుకుంటున్నారుమహేష్ బాబుతో సినిమా చేయాలని చాలా మంది దర్శకులు కోరుకుంటున్నారు. వారందరు కూడా మహేష్ బాబు పాత్ర విషయంలో కొంత దృష్టి పెట్టి సూపర్ స్టార్‌ని మెప్పిస్తే ఇక తిరుగుండదు.



# ఆ బ్యాడ్ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసేనా?



యూట్యూబ్ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయిన వైష్ణవి చైతన్య 2018లో మొదటి సారి రవితేజ హీరోగా నటించిన టచ్ చేసి చూడు సినిమాలో చిన్న పాత్రలో నటించి వెండి తెరపై కనిపించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించింది. అయితే సోలో హీరోయిన్‌గా 2023లో అవకాశం దక్కించుకుంది. 'బేబీ' సినిమాతో హీరోయిన్‌గా వైష్ణవి చైతన్యకు మంచి గుర్తింపు దక్కింది. అందంతో పాటు నటనతోనూ మంచి మార్కులు దక్కించుకుంది. దాంతో బేబీ సినిమా తర్వాత ఇబ్బడి ముబ్బడిగా ఆఫర్లు వచ్చాయి. కానీ వైష్ణవి ఆచితూచి ఎంపిక చేసుకుంది. బేబీ తర్వాత దిల్ రాజు బ్యానర్‌లో 'లవ్ మీ' సినిమాలో నటించింది. ఆమె కథ తెలిస్తే షాకవ్వక మానరు గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'లవ్ మీ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. పైగా ఆ సినిమాలోని వైష్ణవి చైతన్య పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. దాంతో వైష్ణవి చైతన్యను ఇంకా 'బేబీ' హీరోయిన్‌గానే ప్రేక్షకులు, ఇండస్ట్రీ వర్గాల వారు గుర్తిస్తున్నారు. ఆమె గురించి మాట్లాడుకోవాలి అన్నా బేబీ సినిమా గురించి ప్రస్తావించి మాట్లాడుకునే పరిస్థితి. లవ్ మీ సినిమా తర్వాత సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందుతున్న 'జాక్' సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. జాక్ విడుదలకు సిద్ధం అయింది.ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న 'జాక్' సినిమా ఫలితంపై వైష్ణవి చైతన్య చాలా నమ్మకంగా ఉంది. అందుకే కొత్త సినిమాలకు సైన్ చేయడానికి జాక్ సినిమా ఫలితం తర్వాత అంటూ వాయిదా వేస్తుందట. జాక్ ఫలితంతో టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తాయని వైష్ణవి చైతన్య ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు అమ్మాయిలు అతి తక్కువ మంది టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌గా ఉన్నారు. కొందరు తెలుగు మూలాలు ఉన్న వారు, బయట పుట్టి పెరిగిన వారికి టాలీవుడ్‌లో స్టార్స్ సరసన నటించే అవకాశాలు దక్కాయి. కానీ తెలుగు అమ్మాయి అని పక్కాగా ముద్ర ఉన్న వారికి అవకాశాలు దక్కినట్లు ఈ మధ్య కాలంలో భూతద్దం పెట్టి వెతికినా లభించే పరిస్థితి లేదు. జాక్ సినిమా హిట్ అయితే ఇతర తెలుగు అమ్మాయిల మాదిరిగా కాకుండా తనకు కచ్చితంగా ఇండస్ట్రీలో మంచి ఆఫర్లు వస్తాయని వైష్ణవి చైతన్య ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు అమ్మాయిలకు తెలుగు స్టార్ హీరోలతో తెలుగు సినిమాల్లో నటించే అవకాశాలు రావు అని ఉన్న సెంటిమెంట్‌ను ఈ తెలుగు అమ్మాయి బ్రేక్ చేస్తుందా అనేది చూడాలి. వైష్ణవి చైతన్యకు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వచ్చినా రాకున్నా సిద్దు తరహా యంగ్ హీరోలు, టైర్ 2 హీరోలకు జోడీగా నటించే అవకాశాలు చాలానే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల కూడా ఒక యంగ్ హీరో సినిమాలో ఈమెను ఎంపిక చేసేందుకు గాను చర్చలు జరిగాయనే వార్తలు వచ్చాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# బావ సలహాను ఫాలో అవుతున్న నితిన్

నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్ సినిమా మార్చి 28న రిలీజై మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటూ థియేటర్ల దగ్గర కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్ సినిమా మార్చి 28న రిలీజై మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటూ థియేటర్ల దగ్గర కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. రిలీజైన నాలుగు రోజులకే మ్యాడ్ స్క్వేర్ బ్రేక్ ఈవెన్ అయిపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికే రూ.75 కోట్లు పైగా గ్రాస్ వసూలు చేసిన మ్యాడ్ స్క్వేర్ ఈ వీకెండ్ లోపే రూ.100 కోట్ల మార్క్ ను టచ్ చేస్తుందని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఆమె కథ తెలిస్తే షాకవ్వక మానరు మ్యాడ్ స్క్వేర్ ఘన విజయం అయిన కారణంగా చిత్ర యూనిట్ ఇవాళ సక్సెస్ మీట్ ను ఘనంగా ఏర్పాటు చేసింది. ఈ సక్సెస్ మీట్ కు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ చీఫ్ గెస్టుగా రానున్నాడు. ఎన్టీఆర్ ఈ ఈవెంట్ కు రావడానికి రెండు రీజన్స్ ఉన్నాయి. అందులో మొదటిది నార్నే నితిన్, ఎన్టీఆర్ కు స్వయానా బావ మరిది అవడం అయితే రెండోది నాగ వంశీకి ఎన్టీఆర్ కు ఉన్న బాండింగ్. ఎన్టీఆర్ తన ఫేవరెట్ హీరో అని నాగవంశీ సందర్భం వచ్చినప్పుడల్లా చెప్తుంటాడు. అంతేకాదు త్వరలోనే తన బ్యానర్ లో ఎన్టీఆర్ తో ఓ ప్రాజెక్ట్ చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నాడు. దీంతో పాటూ ఎన్టీఆర్ ఓ సినీ ఈవెంట్ లో కనిపించి చాలా రోజులైంది.



దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్ క్యాన్సిల్ అవడంతో ఫ్యాన్స్ ను కలుసుకోలేకపోయాడు ఎన్టీఆర్. అందుకే ఈ ఛాన్స్ ను వదులుకోవాలనుకోవడం లేదు ఎన్టీఆర్. ఫ్యాన్స్ కూడా ఈ ఈవెంట్‌కు తారక్ వస్తున్నాడని తెలిసి తెగ ఆనందిస్తున్నారు. ఇక అసలు విషయానికొస్తే నార్నే నితిన్ కెరీర్ స్టార్ట్ చేశాక ఇప్పటివరకు చేసిన సినిమాలు మ్యాడ్, ఆయ్, మ్యాడ్ స్క్వేర్. ఈ మూడు సినిమాలతో మంచి హిట్లు అందుకుని హ్యాట్రిక్ కొట్టాడు నితిన్. హ్యాట్రిక్ తర్వాత చేయబోయే సినిమాలు కూడా ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని ట్రై చేస్తున్న నితిన్ కు ఎన్టీఆర్ సలహాలు కూడా కచ్చితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ తన బావమరిదికి ఒక సలహా ఇచ్చాడట. ఇక ముందు కూడా నితిన్ ను రొమాంటిక్ ఎంటర్టైనర్లే చేయమని ఎన్టీఆర్ చెప్పాడట. వరుస హిట్లు వచ్చాయి కదా అని మాస్, యాక్షన్ జోలికి వెళ్లకుండా లవ్ స్టోరీలపైనే ఫోకస్ చేయమని బావమరిదికి ఎన్టీఆర్ సలహా ఇచ్చాడని, నితిన్ కూడా అదే ఫాలో అవుతున్నాడని టాక్ వినిపిస్తుంది. రీసెంట్ గానే నితిన్ ఒక ప్రేమకథకు ఓకే చెప్పాడని తెలుస్తోంది. ఎన్టీఆర్ ఇచ్చిన సలహా మంచిదే. ఎందుకంటే బాగా సూటయ్యే జానర్ ను వదిలేసి అనవసరంగా యాక్షన్, మాస్ జోలికి వెళ్లి ఎంతోమంది చేతులు కాల్చుకున్న వైనం చూశాం. అందుకే ఎన్టీఆర్, నితిన్ కు ఈ సలహా ఇచ్చినట్టు అర్థం చేసుకోవచ్చు.

# సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ



స్టార్ హీరో ఆర్. మాధవన్ ప్రధాన పాత్రలో ఫేమస్ సైంటిస్ట్, ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివానీ రాజశేఖర్ ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.
జూన్ నుంచి శివానీ రాజశేఖర్ జీడీ నాయుడు మూవీ షూటింగ్ లో పాల్గొననున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మాధవన్ తో కలిసి శివానీ స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. శివానీ గత సినిమాలను చూసిన దర్శకనిర్మాతలు ఈ పాత్రకు శివానీ అయితేనే న్యాయం చేస్తుందని భావించి ఆమెను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జీడీ నాయుడు బయోపిక్ లో శివానీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఆమె కెరీర్లోనే ఈ సినిమా ఓ మైల్ స్టోన్ గా నిలుస్తుందని చెప్తున్నారు.ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో మంచి ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాకు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్నారు.ఇక గోపాలస్వామి దొరస్వామి నాయుడు కోయంబత్తూర్ లోని రైతు కుటుంబంలో పుట్టారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రయోగాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో పలు రంగాల్లో తన సత్తా చాటి ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేశారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటర్ ను కనిపెట్టింది ఈయనే. హెూటల్ సర్వర్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎలక్ట్రిక్ ఫీల్డ్ లో విప్లవాన్ని సృష్టించారు. సొంతంగా ప్రయోగాలు చేస్తూ ఎన్నో ఆవిష్కరణలు చేసిన ఆయన్ను మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియా, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూర్ అని పిలుచుకుంటూ ఉంటారు.ఇప్పుడు ఆయన బయోపిక్ ను తెరకెక్కిస్తుండగా అందులో మాధవన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఆల్రెడీ గతంలో రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ సినిమా ద్వారా నంబి నారాయణన్ జీవితాన్ని తెరకెక్కించి అందులో నటించి ఆ సినిమాకు నేషనల్ అవార్డు అందుకున్న మాధవన్, ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో నటిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రియమణి, యోగిబాబు, జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అందాల దివి.. లెగ్స్ అందాలతో స్టన్నింగ్



సోషల్‌మీడియాలో నిత్యం అప్‌డేట్స్ ఇస్తూ యూత్‌ను ఆకట్టుకుంటున్న దివి వాధ్యా మళ్లీ ఓ అందాల పోస్ట్‌తో నెటిజన్లని ఆకర్షిస్తోంది. బిగ్‌బాస్ షోతో గుర్తింపు అందుకున్న దివి తరువాత టాలీవుడ్‌లో కాస్త బిజీగా కనిపించింది. మోడల్, యాక్ట్రెస్, యాంకర్‌గా బిజీగా మారిన దివి ఆమధ్య 'లంబసింగి' అనే సినిమాతో హీరోయిన్‌గా కూడా తెరమీదకు వచ్చింది. ఇక లేటెస్ట్ గా దివి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. ఎలిఫెంట్ ముద్రలతో డిజైన్ చేసిన బ్లూ షార్ట్ కాఫ్టాన్ డ్రెస్‌లో ఆమె బ్యూటిఫుల్ లుక్‌తో మెరిసిపోయింది. ఓ కొండ ప్రాంతం నేపథ్యంలో షూట్ చేసిన ఈ ఫోటోలకు దివి ఇచ్చిన క్యాప్షన్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. "వెధర్ ఇంత బాగుంది, కానీ నువ్వు నా పక్కన లేవు.. నీకైనా ఇది న్యాయమా?" అంటూ రొమాంటిక్‌గా ఓ లైన్ రాసింది ఆమె కథ తెలిస్తే షాకవ్వక మానరు దివి పెట్టిన ఈ లైన్‌కు సంబంధించి నెటిజన్లు కామెంట్స్‌లో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రకృతిలో నీ అందం మరింత హైలెట్ అవుతోంది అంటూ ఫ్యాన్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఫ్యాషన్‌లో టాప్ ట్రెండ్స్‌తో పోటీగా పోజులు ఇస్తుంటే.. దివి స్టైల్‌లో మాత్రం ఓ క్లాస్ టచ్ ఉంటుంది. ఆమె డ్రెస్ ఎప్పుడూ ట్రెండీగానే ఉంటుందే గానీ.. తన హావభావాలతో ఓ సాఫ్ట్ నెస్‌ని చూపిస్తుంటుంది. ఈ ఫోటోలలోనూ అదే కనిపిస్తుంది. నేచురల్ సెట్టింగ్‌లో చేసిన ఈ ఫోటోషూట్ దివి ప్రత్యేకంగా ఆకర్షణనిచ్చింది. ప్రస్తుతం దివి సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో పాటు సోషల్ మీడియాలోను హాట్ టాపిక్ అవుతోంది. తన గ్లామర్ పోస్ట్‌లు, ఫిట్‌నెస్ వీడియోలతో తరుచూ ట్రెండ్ అవుతుంటుంది. ఇక ఈ ఫోటోల తరువాత మళ్లీ ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతుందో అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# మరో 10 ఏళ్ల కెరీర్ ప్లాన్ చేసిన బ్యూటీ!



హెబ్బా పటేల్ అలియాస్ కుమారి టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతో యూత్ ఫుల్ బ్యూటీగా ఫేమస్ అయింది. తొలి చిత్రం సక్సెస్ తో చాలా అవకాశాలు అందుకుంది. వాటిలో విజయాల సంగతి పక్కన బెడితే నటిగా మాత్రం తాను ఏ పాత్రకి అన్యాయం చేయలేదు. నటిగా పూర్తిగా న్యాయం చేసింది. ఎలాంటి పాత్ర వచ్చినా? కాదనకుండా చేసింది. నిర్మాతలకు పారితోషికం పరంగానూ మరీ బెట్టు చేసింది కూడా లేదు. అలా కుమారిపై ఓ పాజిటివ్ ఇంప్రెషన్ ఉంది. ఒకానొక దశలో అవకాశం కష్టం అనుకున్నా మళ్లీ అమ్మడు పుంజుకుంది. హీరోయిన్ గా కొనసాగుతూనే ఐటం పాటల్లోనూ నటిస్తూ సత్తా చాటడం అదనంగా కలిసొచ్చింది. పదేళ్ల కెరీర్ లో చాలా సినిమాలు చేసింది. గత ఏడాది నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం విలన్, ఆద్య, 'ఓదెల 2' లో నటిస్తోంది. ఆమె కథ తెలిస్తే షాకవ్వక మానరు తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఓదెల2పై మాత్రం మంచి అంచనాలున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూ లో అమ్మడు మరో పదేళ్ల పాటు నటిగా కొనసాగుతానని ధీమా వ్యక్తం చేసింది. విజయాలు, పరాజయాలు ఏవీ శాశ్వతం కాదంటుంది. పని చేస్తూ వెళ్లడం పైనే దృష్టి పెడతానని...ఇంత వరకూ తన కెరీర్ ముందుకు సాగిందంటే? కారణం అలా నిర్విరామంగా పనిచేయడం వల్లనే అంది. పదేళ్ల కెరీర్ లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కున్నట్లు గుర్తు చేసుకుంది. అయినా ఏ నాడు వెరవ లేదని.. .ఎలాంటి సవాళ్లు ఎదురైనా స్వీకరించి ముందుకు సాగినట్లు తెలిపింది. ఏ రంగంలోనైనా ప్రతికూల పరిస్థితులు తప్పవని వాటికి భయపడి వెనక్కి తగ్గితే జీవితంలో ముందడుగు పడదని తెలిపింది.

# చాహల్‌తో డేటింగ్ రూమర్స్.. రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి చెప్పిన ఆర్‌జే మహ్‌వశ్




**న్యూదిల్లీ-నవభూమి:** టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ , సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చాహల్‌తో డేటింగ్ రూమర్స్‌పై మహ్‌వశ్ మౌనం వీడారు. తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ప్రస్తుతం తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని.. సింగిల్‌గానే ఉన్నట్లు వెల్లడించారు.అంతేకాదు తాను క్యాజువల్ డేటింగ్‌ను నమ్మనని మహ్‌వశ్ పేర్కొన్నారు. గతంలో ఓ వ్యక్తితో తనకు నిశ్చితార్థం జరిగిందని.. ఆ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. 'నేను ప్రస్తుతం ఒంటరిగా.. చాలా సంతోషంగా ఉన్నాను. నేటి కాలంలో నాకు పెళ్లి అనే భావన పూర్తిగా అర్థం కాలేదు. నేను పెళ్లి చేసుకోవాల్సి వచ్చినప్పుడు మాత్రమే డేటింగ్‌కి వెళ్తా. అదికూడా క్యాజువల్ డేటింగ్‌కు కాదు. పెళ్లి చేసుకోవాలనుకునే వ్యక్తితో మాత్రమే డేటింగ్ చేస్తా' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహ్‌వశ్ కామెంట్ వైరల్ అవుతోంది.కాగా, రెండు రోజుల క్రితం మహ్‌వశ్ ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 'హస్బెండ్' వీడియో పోస్టు (%ఎబంంఖిఅఎ ాశీర్%) చేశారు. ఆ వీడియోలో మహ్‌వశ్ హిందీలో మాట్లాడుతూ.. 'నా జీవితంలోకి ఏ అబ్బాయి వస్తాడో.. అతనే నా జీవితంలో ఏకైక వ్యక్తి అవుతాడు. అతనే నాకు స్నేహితుడు. అతనే నా ప్రియుడు. అతనే నా భర్త. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నాకు అవసరం లేని వ్యక్తులు వద్దు. ఆ సమయంలో నేను ఇతర అబ్బాయిలతో కూడా మాట్లాడలేను' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ ఆకర్షిస్తోంది. మహ్‌వశ్ షేర్ చేసిన ఈ రీల్ వీడియోని చాహల్ లైక్ చేయడం ఆసక్తికరంగా మారింది.

# ఒకే ఓవర్‌లో రెండు చేతులతో బౌలింగ్ చేసిన కమిందు మెండిస్..



**కోల్‌కతా-నవభూమి:** శ్రీలంక ఆల్‌రౌండర్ కమిందు మెండిస్ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరా బాద్ జట్టు తరపున ఆడుతున్నాడు. అయితే గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ ఆల్‌రౌండర్ ఓ ఓవర్ వేశాడు. ఆ ఒక్క ఓవర్‌లోనే అతను రెండు చేతులతో బౌలింగ్ చేశాడు. తొలి మూడు బంతులు కుడి చేయితో వేయగా, తర్వాత మూడు బంతుల్ని ఎడమ చేతితో వేశాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో మెండిస్ ఆ స్టంట్ క్రియేట్ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఓ బౌలర్ రెండు చేతులతో ఒకే ఓవర్‌లో బౌలింగ్ చేయడం ఇదే మొదటిసారి.ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో మెండిస్ ఆ విధంగా బౌలింగ్ చేశాడు. ఆ ఒక్క ఓవర్‌లో నాలుగు రన్స్ ఇచ్చి.. కీలకమైన కోల్‌కతా బ్యాటర్ రఘువంశీ వికెట్‌ను తీశాడు. 2016లో జరిగిన అండర్ 19 వరల్డ్ కప్‌లో తొలి సారి మెండిస్ రెండు చేతులతోనూ బౌలింగ్ చేశాడు. ఇక అంతర్జాతీయ స్థాయిలో అతను గత ఏడాది భారత్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ , రిషబ్‌లకు అతను రెండు చేతులతో బౌలింగ్ చేశాడు.మెండిస్ బౌలింగ్‌లో.. అతను వేసే లెఫ్ట్ ఆర్మ్ స్పిన్.. ఆఫ్ స్పిన్‌తో పోలిస్తే కొంత బెటర్‌గా ఉంటుంది. క్రికెట్‌లో బౌలర్ ఎవరైనా చేతులు మార్చి బౌలింగ్ చేయడం చట్టబద్ధమే. కానీ బౌలర్ అలా చేయి మార్చిన ప్రతిసారి అంపైర్‌కు చెప్పాల్సి ఉంటుంది. ఒకవేళ రైట్ హ్యాండ్ బ్యాటర్ క్రీజ్‌లో ఉంటే అప్పుడు మెండిస్ తన ఎడమ చేతితో స్పిన్ బౌలింగ్ చేస్తాడు.

# గంజాయి కేసులో ఇరుక్కున్న క్రికెటర్.. విమానాశ్రయంలో అదుపులోకి



**న్యూదిల్లీ-నవభూమి:** మాదక ద్రవ్యాల కేసులో కెనడా క్రికెటర్ అరెస్ట్ అయ్యాడు. ఆ జట్టు కెప్టెన్ నికోలస్ కిర్టన్ ను బార్బడోస్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన కేసులో నికోలస్‌ను విచారిస్తున్నారు. మార్చి 30(ఆది వారం)వ తేదీన నికోలస్ గ్రాంట్లే ఆడమ్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగగానే అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు.ప్రస్తుతం నికోలస్ పోలీసుల కస్టడీలో ఉన్నాడు. 20 పౌండ్స్ అంటే.. 9 కిలోల గంజాయితో పట్టుబడడంపై అతడిని పోలీసులు విచారిస్తున్నారు.డ్రగ్స్ వ్యవహారం.. విచారణలో నికోలస్ పోలీసులకు సహకరించనున్నాడు' అని జమైకా గ్లీనర్ అనే వార్త పత్రిక ఓ కథనంలో వెల్లడిం చింది.కరీబియన్ దీవుల్లోని బార్బడోస్‌లో డ్రగ్స్ అమ్మకాలపై నిషేధం ఉండేది. అయితే.. 2015లో ఆ చట్టాలను సవరించారు. డ్రగ్స్ అమ్ముకునేందుకు అనుమతులు ఇవ్వడం మొదలు పెట్టారు. అంతేకాదు గంజాయి, మరిజునా వంటి మొక్కల్ని పెంచుకునేందుఉ లైసెన్స్‌లు తప్పనిసరి చేశారు. అయితే.. ఇందులో కొన్ని పరిమితులు ఉన్నాయి. ఎవరైనా రెండు ఔన్స్‌లు అంటే.. 57 గ్రాముల గంజాయితో పట్టుబడితే నేరంగా పరిగణించరు. కానీ, గంజాయిని ప్రజా రవాణా సాధనాలైన బస్సులు, రైళ్లు, విమానాల్లో తీసుకెళ్లడం మాత్రం చట్టరీత్యా నేరం. అయితే.. వైద్యంలో ఉపయోగించే మరిజునాకు ఈ నిబంధన వర్తించదు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**